సంపుటము - I
నెం. 2

18 మార్చి, 1998,
బుధవారము,
(శక సం. 1919,
ఫాల్గుణం-27)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | .. | 147 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. | 148 |
| 3. | ప్రకటనలు : (1) శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్, ఎమ్.ఐ.ఎమ్. పార్టీలో చేరుట గురించి. | .. | 174 |
| | (2) భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నాయకుడి నియామకం గురించి. | .. | 175 |
| 4. | జీరో అవర్. | .. | 175 |
| 5. | 57వ నియమం క్రింద ప్రతిపాదన : గవర్నరుగారి ప్రసంగ సమయంలో ఆచారాలను ఉల్లంఘించిన సభ్యులను మందలించుట గురించి. (ప్రతిపాదించబడినది). | .. | 198 |
| 6. | సంతాప తీర్మానము : రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యల గురించి. | .. | 199 |
| 7. | ప్రభుత్వ తీర్మానము : ప్రత్తి, మిరప మొదలైన పంటలను కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకంలో చేర్చుట గురించి. | .. | 200 |

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి.వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి.కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.వి.శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్.కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె.తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి.అంజనిబాయి |
| | | శ్రీ టి.వి.సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ షైకూర్ రేహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి.రామిరెడ్డి |
| | | శ్రీమతి వి.జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె.హరినారాయణ రావు |
| | | శ్రీ వి.వెంకటరామారావు |
| [illegible] | | శ్రీ [illegible] |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : రెండవ రోజు)

---

బుధవారము, మార్చి 18, 1998.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభాకార్యక్రమము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- సర్ నిన్న పత్తి రైతుల గురించి వాయిదా తీర్మానం అలా చేయమని కోరడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ఆ విషయం తర్వాత టేకప్ చేయడం జరుగుతుంది. The discussion on Cotton farmere will be takenup after question-hour. Now, let me read out the adjournment motion. I have received adjournment motion given notice of by Sri Ch.Rajeswara Rao, Sri P. Nageswar Rao, Sri Vanka Satyanarayana, Sri Ch.Vittal Reddy, Sri V. Abbaiah, Sri K.Ramakrishna and Sri K.Subba Raju with regard to the proposal of closing Government Social Welfare Hostels causing agitation for lakhs of students and it has been disallowed. You come under different head and I will admit it. Now, Q.No.4186.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, నిన్న కూడా మమ్ములను హౌస్ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. తీవ్రమయిన రైతుల సమస్య గురించి చర్చించ కుంటే ఎలా సర్? రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఆ విషయం టేకప్ చేద్దాం.

ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

వరంగల్లు మార్కెట్ యార్డ్ నిర్మాణం

11–

*4186– సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్), గాదె వెంకటరెడ్డి (పర్చూరు) జె.సి.దివాకరరెడ్డి (తాడిపత్రి), డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్లు, నగరపాలక సంస్థలో ప్రసూతి ఆసుపత్రి వెనుక ఒక ఎకరం భూమిలో మార్కెట్ యార్డ్ నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో వున్నది;

(ఆ) దానిని ఎప్పటిలోగా నిర్మించె అవకాశం వున్నది?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ బి.సత్యనారాయణ మూర్తి):– (అ) హనుమకొండలోని ప్రసూతి ఆసుపత్రి వెనుకగల స్థలంలో మార్కెటు యార్డు దేనిని నిర్మించటం లేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:– అధ్యక్షా,. ఈ ప్రసూతి వైద్యశాల స్థలం గురించి యిపుడు సమాధానం చదివారు. ఇది ఏ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది, దేనికొరకు ప్రత్యేకించారు, యిపుడు ఈ స్థలంలో కడుతున్న నిర్మాణం దేనికి సంబంధించినదీ, స్థలం ఆసుపత్రికి యివ్వడానికి ఏమయినా అవకాశం వుందా? దయచేసి మంత్రిగారు వివరణ యివ్వవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా,. ఇది వాస్తవంగా 1966కు ముందు, ఈ స్థలం అంతా కూడా మున్సిపల్ వాళ్లదే. 1966లో వరంగల్‌లో ప్రసూతి వైద్యశాల నిర్మించాలని ఆ రోజుల్లో ప్రభుత్వం చెప్పడం జరిగింది. అయితే ఆ స్థలాన్ని 1986లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు (జి.ఓ.నెం.258) హాండోవర్ చేయడం జరిగింది. అయితే ఇవాటివరకు అది ఆర్.అండ్ బి.వారి ఆధీనంలోనే వుంది. అయితే మధ్యకాలంలో, వరంగల్‌లో మార్కెట్ యార్డ్‌కు ఎక్కువ డిమాండు వుంది, ఆ ల్యాండ్‌ను తిరిగి యివ్వేయమని మున్సిపల్ అధికారులు కలెక్టర్‌ను కోరడం జరిగింది. వరంగల్‌లో షాపింగ్ కాంప్లెక్స్ ఒకచోట కట్టాలని చెబుతూ, అందుకొరకు ఆక్షన్ చేయాలనే ఉద్దేశంతో

ఒక జి.ఓ.ను యిప్పూ చేసి కలెక్టర్‌గారు ఒక కమిటీని వేయడం జరిగింది. ఈలోపున ఆస్థలం మాకు అవసరం వుంది కాబట్టి యివ్వేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, ఇప్పుడు అక్కడ ఒక పురాతనమయిన ప్రసూతి వైద్యశాల వుంది. దాన్ని ఎక్స్‌టెన్షన్ చేయడం లేదు. హనుమకొండ వరంగల్‌లో జనాభా రోజురోజుకు పెరిగిపోతోంది. కాబట్టి అక్కడ వున్నటువంటి స్థలాన్ని ఆసుపత్రికి యిస్తే బాగుంటుందని, హాస్పిటల్ నిర్మాణం కొరకు ప్రత్యేకిస్తే బాగుంటుందని మంత్రిగారికి మీద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఆర్.అండ్.బి. అధీనంలో వుందని చెబుతున్నారు. వారు అక్కడ ఏటువంటి కార్యక్రమం చేపట్టడం లేదు. యిది మున్సిపాలిటీ స్థలం కాబట్టి దయచేసి దాన్ని ఆసుపత్రికి యివ్వాని ఫర్‌దర్ ఎక్స్‌టెన్షన్ చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ఈ స్థలం గురించి 1966లో జీ.ఓ. జారీ చేయడం జరిగిందని చెప్పారు. చాలా పురాతనమయినటువంటి ఈ ఆసుపత్రిని ఎక్స్‌టెన్షన్ చేస్తారా అని అడుగుతున్నాను. హాస్పిటల్ మున్సిపాలిటీదా లేక గవర్నమెంటుదా? దాని అభివృద్ధి కోసం ఏమయినా చర్యలు చేపడుతారా, దయచేసి చెప్పండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, 1966లోనె మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌వారికి హ్యాండోవర్ చేయడం జరిగింది. ప్రస్తుతం వాళ్ల అధీనంలో ఈ ల్యాండ్ వుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక అడవుల పెంపక పథకం అమలు

12–

*6343– సర్వశ్రీ జి.వీరశివారెడ్డి (కమలాపురం), పి.బ్రహ్మయ్య (రాజంపేట).:– అటవీ, పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ సామాజిక అడవుల పెంపక పథకం మందకొడిగా సాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తన నివేదికలో పేర్కొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) తగినంత పరిమాణంలో నిధులను కేటాయించక పోవటం, అధికారులను తరచుగా బదిలీ చేయటం ఆ పథకం అమలులో అడ్డంకులుగా తయారైన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అటవీ శాఖలో కొత్త వాహనాల కొనుగోలుపై విధించిన నిషేధం కారణంగా ఆ పథకం సవ్యంగా అమలు జరగటంలేదా;

(ఈ) పర్యావరణ పరిరక్షణకోసం సామాజిక అడవుల పెంపక పథకాన్ని సక్రమంగా అమలు జరపటానికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి?

అడవులు, పర్యావరణ శాఖామంత్రి (శ్రీ ఎన్.రామకిషన్‌రావు):– అధ్యక్షా, (అ) లేదండీ.

(ఆ) లేదండి.

(ఇ) వాహనాల కొనుగోలుపై నిషేధం వున్నప్పటికీ అటవీశాఖను ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకొని ఎ.పి.ఎఫ్.పి ప్రాజెక్టు క్రింద 36 జీపులు 95–96లో కొనడం జరిగింది. 96–97లో 11 జీపులు కొన్నాం, అంతేగాకుండా విజిలెన్స్ స్కీము క్రింద 97–98లో 12జీపులు కొనుగోలు చేయడం జరిగింది.

(ఈ) పర్యావరణాన్ని పరిరక్షించడానికి వేలుగా సామాజిక అడవుల పెంపకం క్రింద 5–6 స్కీములు చేపట్టడం జరిగింది. ఫ్యూయల్ వుడ్ అండ్ ఫాడర్ ప్రాజెక్టు 2098 హెక్టార్లలో రూ. 147 లక్షల ఖర్చుతో చేపట్టడం జరిగింది. ఇందులో 50శాతం సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్, మరొక 50శాతం స్టేట్ గవర్నమెంట్‌ఫండ్స్ వుంటాయి. అదేవిధంగా యింటిగ్రేటెడ్ ఎఫారెస్ట్రేషన్ స్కీము క్రింద వందశాతం అంటే 14 లక్షల రూపాయలు కేంద్రం నుంచి వచ్చాయి. దానిక్రింద 125 హెక్టార్లు అభివృద్ధి చేయడం జరిగింది.

అదేవిధంగా స్మైక్లోన్ ప్రాజెక్టు క్రింద (షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్) క్రింద 947 హెక్టార్లలో రూ.139 లక్షలతో అడవుల పెంపకం చేపట్టడం జరిగింది. అదేవిధంగా గ్రామీణ ఉపాధి పథకం క్రింద, డి.ఆర్.డి.ఏ క్రిందగాని డి.పి.ఎ.పి క్రిందగాని దాదాపు గత సంవత్సరం 15 కోట్ల 65 లక్షల మొక్కలను పంచడం జరిగింది. దీనిక్రింద గవర్నమెంట్‌పరంగా కొన్ని మొక్కలు నాటడం జరిగింది. ప్రైవేట్ పరంగా కూడా మొక్కలు నాటడం జరిగింది. ఈవిధంగా ప్రభుత్వం సామాజిక అడవుల పెంపకం చేపడుతోంది.

శ్రీ ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):— అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెబుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం షెల్టర్ బెల్ట్ చేశామని చెప్పారు. కాని దురదృష్టవశాత్తు పూర్వం కొన్ని సంఘాలవారు నాటుకున్నటువంటి సర్వీ తోటలను అటవీశాఖవారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆవిధంగా జరిగిన తర్వాత కొంతమంది వాటిని దొంగతనంగా కొట్టుకుపోతున్నపుడు పర్యావరణ పరిరక్షణ అన్నది ఎక్కడ వస్తుందని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. నా ఏరియాలో సొసైటీలవారు గ్రీన్ బెల్ట్‌లో పెంచుకున్నటువంటి సర్వీ తోటలను వారికి యిప్పించమని ఎప్పటినుంచో ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. వారికి స్వాధీనం చేస్తే పర్యావరణం బాగుపడుతుందని నా అభిప్రాయం. అటువంటి చర్యలు ఏమయినా తీసుకుంటారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

9.10 ఉ. శ్రీ ఎన్.రామకిషన్‌రావు:— అధ్యక్షా, స్మైక్లోన్ ప్రభావం నుంచి తట్టుకోవాలనే ఉద్దేశ్యంతో వాటిని నాటడం జరిగింది. అయితే కొంతమంది వాటిని దొంగతనంగా నరుకుతున్నారు. ఆ తోటలను సొసైటీలకు ఇవ్వమని కోరడం జరిగింది. దొంగతనంగా నరకడం సబబుకాదు. 120 ఎకరాలల్లో చెట్లను అవిధంగా పెంచడం జరిగింది.

శ్రీ డి.వీరశివారెడ్డి:— అధ్యక్షా, సామాజిక అడవుల పెంపకం కోసం ప్రతి సంవత్సరం లక్షలాది మొక్కలను సప్లై చేస్తున్నామని, పెంచుతున్నామని చెబుతున్నారు. మొక్కలనయితే పెద్ద మొత్తంలో సప్లై చేస్తున్నారు. గాని ఆచరణలో మాత్రం వేలు కాదుగదా వందల మొక్కలు కూడా పెంపకం జరగడం లేదు. సామాజిక అడవుల పెంపకం కోసం గ్రామీణప్రాంతాలలో 12 వందల మంది ఫారెస్ట్ వర్కర్స్‌ను వేశారు. అయితే వాళ్ళను ఉద్యోగాలనుంచి తీసేశారు. మొక్కల సంరక్షణకు ఉపయోగపడే వాళ్ళను ఉద్యోగాల నుంచి తీసేయడం వల్ల మొక్కల పెంపకం సరిగా జరగడం లేదు. పోయిన సంవత్సరం ఈ అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ 12 వందల మంది వర్కర్స్‌ను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకొంటామని హామీ యిచ్చారు. కాని అది నెరవేరలేదు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను దృష్టిలో వుంచుకొని వెంటనే వారిని ఉద్యోగాల్లోకి తీసుకునేవిధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎన్.రామకిషన్‌రావు:– వాస్తవంగా ఈ సంవత్సరం 15 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. అయితే సరైన వర్షాలు లేక కొంతమేరకు నష్టపోయిన మాట వాస్తవమే. అందులో 30 నుంచి 40 శాతం వరకు బ్రతికే వున్నాయి.

ఇకపోతే విలేజ్ ఫారెస్టు వర్కర్స్ విషయంపై ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. వారిని వనసంరక్షణ సమితులలో కన్సాలిడేటెడ్ పే క్రింద తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు మొన్ననే దానికి ఆమోదం తెలిపారు. కాబట్టి ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి.నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఏటా కొన్ని కోట్ల రూపాయలు వనసంరక్షణ సమితులకోసం అదేవిధంగా సామాజిక అడవుల పెంపకం కోసం ఖర్చుపెడుతున్నారు. దాంట్లో ఎదురయ్యే యిబ్బందులను తొలగించడానికి ప్రయత్నించాలి. గ్రామసీమలలో సామాజిక అడవులను ప్రొటెక్టు చేయడానికి విలేజ్ ఫారెస్టు వర్కర్స్ వున్నారు. వాళ్ళను తీసేశారు. మన సభలో ఎ.ఎల్.క్యు.నెం.6950 (అన్‌స్టార్డ్)కు ఆన్సర్ చేస్తూ చెప్పిన దానిలో ఒక వాక్యాన్ని మాత్రమే యిప్పుడు వినిపిస్తాను, ఎందుకంటే యిది ప్రాపర్టీ ఆఫ్ ది హౌస్, దీన్ని ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. విలేజ్ వర్కర్స్ గురించి ఈవిధంగా చెప్పారు. "In that question it has been asked like this. If so, the steps taken by the Government to fulfil their demands. For which the reply given is that the Government have examined the representation made by the A.P.Village Forest Workers Union dated so and so. The Government directed the Principal Chief conservator of Forests vide their Memo No.2940/11 dt.19-9-97 that the Village Forest workers might be provided employment under A.P.Afforestation Projects and Joint Forest Management Programme instead of regular employment. Now, there are 900 vacancies". దాంట్లో వివరణ యిస్తూ ఆవిధంగా సాధ్యం కాకపోతే ఖాళీలుంటే భర్తీ చేయమని ఆన్సర్ చేశారు. యిపుడు 900 ఖాళీలున్నాయి. వాళ్ళు అక్కడ హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో మేమందరము మీ సమక్షంలో అడిగితే అందుకు హామీ యిచ్చారు. ఈ ఖాళీలను భర్తీ చేయకపోతే సోషల్ ఫారెస్ట్రీకోసం ఖర్చు పెడుతున్న డబ్బు వృథా అవుతుంది. మొక్కలను గొడ్లు తినేస్తున్నాయి, చూసే దిక్కు లేదు, నీళ్ళు పోసేవారు లేక చచ్చిపోతున్నాయి అందుకని హామీ యిచ్చిన మేరకు రెట్రెంచ్ చేసిన వారికి ఉద్యోగాలు యిచ్చేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటారా? తీసుకోకపోతే సామాజిక అడవుల పెంపకం అన్నది పేపర్ మీదే వుంటుంది. ఇచ్చిన హామీకి కట్టుబడివున్నారా లేదా దయచేసి తెలుపండి.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్) :– వనసంరక్షణ సమితులక్కోసం యిప్పటివరకు స్వాధీనపరచిన భూమి ఎంత? ఆ స్వాధీనపరచిన భూమిలో మొక్కలను పెంచడానికి ప్రపంచబ్యాంకుయిచ్చిన అమౌంట్ ఎంత? ఎన్ని వనసంరక్షణసమితులున్నాయి?యింతవరకు రాష్ట్రంలో స్వాధీనపరచిన మొత్తం భూమి ఎంత? దయచేసి ఈ వివరాలు యివ్వవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రపంచబ్యాంకు లోను క్రింద ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన అడవుల పెంపకం ప్రాజెక్టు మొదటి రెండు సంవత్సరాలలో మందకొడిగా వున్నప్పటికీ తర్వాత బాగా పుంజుకొని సంతృప్తికరమయిన ప్రగతిని సాధించిందని ప్రపంచబ్యాంకు తన యింటెరిమ్ రిపోర్టులో అభిప్రాయపడిందని చెప్పడం జరిగింది.

అడవుల పెంపకం కోసం ప్రపంచబ్యాంకు ఎంత లోను మంజూరు చేసింది? ఏ ఏ సంవత్సరంలో ఎంతెంత అమౌంట్ యిచ్చింది? ఎన్ని కోట్ల చెట్లు నాటడం జరిగింది? వివరాలు చెప్పాలని కోరుతున్నాను. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ చెట్లను చూసుకోవడానికి 900 మంది ఉద్యోగస్తులుంటే వారిని కూడా తీసేశారు. కేవలం చెట్లను నాటడమే ప్రభుత్వం బాధ్యతా? ప్రపంచబ్యాంకు ఈ అడవుల పెంపకం కోసం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆ డబ్బుతో ఎయిర్–కండిషన్ మిషన్స్ కొన్నారని, భవన నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలపై ఎ.జి. ఎంక్వైరీ చేయడం జరిగింది. ఎంక్వైరీ కూడా పూర్తి అయింది. ఆ ఎంక్వైరీ రిపోర్టును టేబుల్‌పై పెడుతారా?

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు) :– సర్, 1987లో సోషల్ ఫారెస్ట్రీ క్రింద దాదాపు 1100 మంది విలేజ్ ఫారెస్టు వర్కర్స్‌ను అపాయింట్ చేశారు. నాగేశ్వరరావు గారు కూడా ఆ విషయం చెప్పారు. అయితే ఆ తర్వాత కొంతమందిని తీసేశారు. వాళ్ళను ఉద్యోగాల్లో కంటిన్యూ చేయమని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆర్డర్స్ కూడా యిచ్చింది. వాళ్ళను ఏప్రిల్‌లో తీసేశారు. 17.7.97 నుంచి వాళ్ళను ఉద్యోగాల్లో కంటిన్యూ చేయమని 5.11.97 నాడు ట్రిబ్యునల్ చెప్పినప్పటికీ వాళ్ళను ఉద్యోగాల్లోకి చేర్చుకోలేదు. జీ.ఓ.నెం.212 ప్రకారం వాళ్ళు 10 ఏళ్ళ పాటు పనిచేశారు. వాళ్ళను ఎందుకు కంటిన్యూ చేయలేదో, ఎందుకు వాళ్ళను అబ్జార్బ్ చేయలేదో మంత్రిగారు వివరించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రామకిషన్‌రావు:– దాదాపు 1100 నుంచి 1200 మంది విలేజ్ ఫారెస్టు వర్కర్స్‌ను తీసేసిన మాట వాస్తవమే. వాళ్ళను ఫారెస్టు మేనేజ్‌మెంట్ స్కీము క్రింద, వనసంరక్షణ సమితుల్లో కన్సాలిడేటెడ్ పే క్రింద తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎ.పి.ఫారెస్టు ప్రాజెక్టు క్రింద వెచ్చించినటువంటి రూ.353కోట్లు సంవత్సరాలవారీగా ఖర్చు చేయడం జరిగింది. ఈ స్కీము 1994–95లో ప్రారంభమయినది. 94–95 రూ. 5.5 కోట్లు వెచ్చించడం జరిగింది. 95–96లో రూ.20.65కోట్లు

96-97లో 50కోట్లు, 97-98లో 74కోట్లు, 98-99లో రూ.89 కోట్లతో స్కీములు చేపట్టడం జరిగింది. ఆరున్నర సంవత్సరాలలో ఈ స్కీమును పూర్తి చేయాలి. జాయింట్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద దాదాపు 1655 వనసంరక్షణ సమితులను తీసుకున్నాము. ఎపి.ఎఫ్.పి క్రింద 8.70 లక్షల ఎకరాలలో ప్లాంటేషన్ చేపట్టడం జరిగింది. అవుట్సైడ్ ఫారెస్ట్ ప్రాజెక్టు క్రింద 1881 వనసంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిక్రింద 1250 లక్షల ఎకరాలను తీసుకున్నాము. దాదాపు 21 లక్షల 20 వేల ఎకరాలలో వనసంరక్షణ సమితులను చేపట్టాము.

శ్రీ జి.దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, పర్యావరణం కోసం అడవులను పెంచడం ఎంత ముఖ్యమో వాటిని రక్షించడం కూడా అంతే ముఖ్యం. అందువల్ల ప్రస్తుతం వున్న అడవులను రక్షించడానికి, స్మగ్లింగును అరికట్టడానికి లోకల్గా వున్నటువంటి గిరిజనులను వాటిని అప్పజెప్పే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద వుందా? అటువంటిదేమయినా వుంటే దయచేసి తెలుపవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

9.20 ఉ. | శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):- మంత్రిగారు లెక్కలు సరిగా చెప్పడం లేదు. గవర్నర్ స్పీచ్లో It is stated that nearly 7 lakh hectares of forest land is already under such Samithies. అయితే మంత్రిగారు ఎనిమిదిన్నర లక్షల హెక్టార్లు వచ్చేటట్లు చెప్పారు. ఇది ఎట్లా? దీంట్లో 17, 18 లక్షల ఎకరాలంటారు? ఇట్లా సభను లెక్కల్లో తప్పు ద్రోవ పట్టిస్తే ఎట్లా?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మంత్రిగారు ఒకటి చెబుతున్నారు, గవర్నర్ స్పీచ్లో ఒకటి చెపుతున్నారు. గవర్నర్ ప్రసంగం తప్పా? లేక మంత్రిగారు చెప్పేది తప్పా? ఏది తీసుకోవాలి? చెప్పండి.

శ్రీ ఎన్.రామకిషన్‌రావు:- ఎ.పి.ఫారెస్టు ప్రాజెక్టు క్రింద ప్రపంచ బ్యాంక్ నిధుల ద్వారా 8 లక్షల 70 వేల ఎకరాలు రెండవది నాన్-ఎ.పి.ఫారెస్టు మేనేజ్మెంట్ క్రింద కొన్ని వన సంరక్షణ సమితులు తీసుకొన్నాం. అది, ఇది రెండూ కలిపి మొత్తం దాదాపు 20 లక్షల ఎకరాలు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. ఇంతవరకు వన సంరక్షణ సమితుల క్రింద ఎంత వరకు భూమిని దఖలు పరిచారు? ఎంత భూమిని స్వాధీనం చేసుకొన్నారు. అది అడిగితే దానికి సమాధానం చెప్పకుండా ఏదో 21 లక్షల ఎకరాలు అని చెపుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో 23 లక్షల ఎకరాలు అని ఉంది. ఏది కరెక్టు, ఏది కాదు.

శ్రీ ఎన్.రామకిషన్‌రావు:– ఎ.పి. ఫారెస్టు మేనేజ్‌మెంట్, నాన్–ఎ.పి. ఫారెస్టు మేనేజ్‌మెంట్ రెండూ కలిపి నేను చెపుతున్నాను. ఈ రెండూ కలిపి దాదాపు 20 లక్షల ఎకరాలు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– సార్, ఎంత స్వాధీనపరిచారు వన సంరక్షణ సమితుల క్రింద అంటే, అది చెప్పకుండా పోతే ఎట్లా?

శ్రీ ఎన్.రామకిషన్‌రావు:– మొత్తం 3546 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేశాం. దాని క్రింద మొత్తం 20 లక్షల ఎకరాలు అటవీ భూమి ఉంది.

శ్రీ.ఎన్.రాఘవరెడ్డి:– మరి గవర్నర్ గారి లెక్క తప్పు కదా. మేము అడిగిన దానికి ఆన్సర్ రావడం లేదు. ఏది నమ్మాలి?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ క్రింద 20 లక్షల ఎకరాలు అని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. గవర్నర్‌గారి అడ్రస్‌లోని ఫిగర్స్ ఒకటి, రెండు పొరపాటుగా ఉండవచ్చు. టోటల్‌గా 7500 వన సంరక్షణ సమితుల క్రింద 40 లక్షల ఎకరాలను తేవాలని ఏర్పాట్లు చేస్తున్నాం. It is under process. అవన్నీ ఈ సంవత్సరంలోనే కమెన్స్ అవుతాయి. డబ్బులన్నీ కూడా ప్రొవైడ్ చేస్తున్నాం. వర్క్ స్టార్ట్ అవుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:– సార్, ఇప్పుడు రాష్ట్రంలో ఏవరేజ్ అటవీ శాతాన్ని జాతీయ ఏవరేజ్‌తో కంపేర్ చేస్తే చాల తక్కువ అన్న మాట వాస్తవమేనా? ఎ.పి. ఫారెస్టు మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత జాతీయ ఏవరేజ్ స్థాయికి రాష్ట్ర ఏవరేజ్ (ఫారెస్టు ఏరియాలో) వచ్చే అవకాశం ఏమైనా ఉందా?

రెండవది, The world Bank, in its report, clearly stated... ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేయడంలో చాల డిలే చెసారని చెప్పారు. దానితోబాటు వరల్డ్ బ్యాంక్ కేటాయించిన నిధుల్ని మీరు మొన్న ప్రారంభించిన జన్మభూమి కార్యక్రమం క్రింద వాడారా? వాడినట్లయితే వరల్డ్ బ్యాంక్ ఏమైన కామెంట్స్ చేసిందా?

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అధ్యక్షా, ఈ మూడు స్కీమ్స్ క్రింద ఫారెస్టును డెవలప్ చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా వరల్డ్ బ్యాంక్ సహాయం, అట్లాగే సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్ సహాయంతో కూడ వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వీటిలో మేనేజ్‌మెంట్ సక్రమంగా లేదు. ఇది నిజానికి గొప్ప స్కీమ్. ఇందులో చాల కోట్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ స్కీమ్‌ను ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి ఎక్కడయితే మొక్కలు నశించిపోయాయో

అక్కడ తిర్గి మొక్కలు నాటడం వంటివి చేయడం లేదు. చింతపపూడి ప్రాంతంలో మీరే శంఖుస్థాపన చేశారు. అక్కడ నొస్కిటీ ఫంక్షన్ చేయడం లేదు. కాబట్టి ఈ స్కీమ్‌ను సక్రమంగా అమలు జరపడం కోసం మన హౌస్ నుండి ఒక కమిటీని వేసి, దానిని అభివృద్ధి చేయడానికి, కృషి చేయడానికి పర్మిషన్ ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు కావాలంటే 7500 వన సంరక్షణ సమితుల క్రింద తీసుకొని రాబడిన 40 లక్షల ఎకరాలు గురించి ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్మేషన్ అందచేస్తాను. ఇప్పుడు రాఘవరెడ్డిగారు చెప్పిన తరువాత గవర్నర్‌గారి అడ్రస్ చదివాను. 7 లక్షల హెక్టార్లు అని గవర్నర్‌గారి అడ్రస్‌లో ఉంది. అయితే మంత్రిగారు 7 లక్షల హెక్టార్లును ఎకరాల క్రింద మార్చి 20 లక్షలు అని చెప్పారు. డిపార్టుమెంట్ వారు ఫిగర్స్ సుమారుగా ఇచ్చారు గవర్నర్‌గారి అడ్రస్‌లో. రాష్ట్రం మొత్తం మీద డీ-గ్రేడ్ ఫారెస్టు ఏరియాను ఐడెంటిఫై చేశాం. 40 లక్షల ఎకరాలు ఉంది. దీనికి గాను 7500 వన సంరక్షణ సమితులు అవసరం అవుతాయి. ఈరోజు వరల్డ్ బ్యాంక్ ఇచ్చే డబ్బులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కూడ ఉన్నాయి. ఇ.ఎ.ఎస్. గ్రాంట్స్ కూడ మ్యాచ్ చేశాం. అడిషనల్‌గా ప్రతి సంవత్సరం 95 కోట్ల రూ.లు కూడ ఇస్తున్నాం. ఆ విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సంవత్సరం నుండి 7500 వన సంరక్షణ సమితులు స్టార్ట్ అవుతాయి. వాటన్నింటిని కమ్యూనిటీస్‌కి ఇవ్వడం జరుగుతుంది. అధికారుల పెత్తనం ఉండదు. మూడు నెలలకు ఒకసారి వీటి గురించి ఇన్‌ఫర్మేషన్ మీ ముందు పెడతాను. అయితే కమిటీ వేసి లేని పోని సమస్యలు తెచ్చుకోకుండా కృషి చేస్తాం. కావాలంటే మూడు, ఆరు నెలలకు ఒకసారి అసెంబ్లీలో లిస్ట్ పెడతాం. ఏ ఏరియాల్లో ఏమైన ప్రాబ్లమ్స్ ఉంటే చెప్పండి. అన్నింటి కంటె ముఖ్యమైనది ఈ వన సంరక్షణ సమితుల వల్ల పేదలకు జీవనభృతి లభిస్తున్నది. ఆర్థిక సహాయం చేస్తున్నాం. ప్రతి సంవత్సరం ఒక హెక్టారుకు 3 వేల రూ.లు ప్రాజెక్టుకు ఇస్తున్నాం. ఆర్థిక సహాయంతోబాటు ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయిస్తున్నాం. కాబట్టి రాజకీయ లబ్ధి కొరకు పోకుండా, ఒక పథకం ప్రకారం చేద్దాం.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నంబర్ 7029...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్ .... వినండి సార్....

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం "అవునండీ" బి.ప్రశ్నకు సమాధానం ... రాష్ట్ర వ్యాప్తంగా 2210 సాంఘిక సంక్షేమ వసతి గృహాలున్నాయి. అందులో 1085 హాస్టల్స్ అద్దె భవనాలల్లో ఉన్నాయి....

(డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్‌గారూ వన్ మినిట్ ... చెప్పండి రవీంద్రారెడ్డిగారు.

డాక్టర్ డి·ఎల్·రవీంద్రారెడ్డి (మైదుకూరు) :– సామాజిక అటవీ పెంపకం పథకంలో అవినీతి చోటు చేసుకొన్నదని "ఈనాడు" దినపత్రికలో వరుసగా సీరియల్స్ వచ్చాయి· దానిని మంత్రిగారు చూశారో, లేదో తెలియదు కాని, ముఖ్యమంత్రిగారే దాని మీద ఎంక్వయిరీకి ఆర్డర్ వేశారు· ఎ·జి· వాళ్ళు కూడ ఆ న్యూస్ ఐటెమ్‌ను చూసి ఎంక్వయిరీ వేశారు· వరల్డ్ బ్యాంక్ నిధులను జన్మభూమి కార్యక్రమం క్రింద మళ్ళించారా లేదా, ఆ నిధులతో బిల్డింగ్స్ కట్టడం, ఏయిర్ కండిషనర్స్ కొనుగోలు చేసిన మాట వాస్తవమేనా? ఎ·జి వాళ్ళు కూడ ఎంక్వయిరీ చేసి, రిపోర్టును సబ్మిట్ చేశారు· · దానిని బయటకి తీయండి· దీనిని ఆషామాషీగా చూడకండి· "ఈనాడు" పత్రికలో ప్రముఖంగా వచ్చింది· దీని మీద ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోకపోతే ఎట్లా?

శ్రీ ఎన్·చంద్రబాబునాయుడు:– నా నాలెడ్జి వరకు వరల్డ్ బ్యాంక్ ఏయిడ్, జన్మభూమి కార్యక్రమం దేనికదే సెపరేట్· ఇంకా ఏమైన ఉంటే We will take up.

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– సార్· జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్····

మిస్టర్ స్పీకర్:– నో···· మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్···

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– వరల్డ్ బ్యాంక్ నిధుల మళ్ళింపు గురించి ఎంక్వయిరీ జరిగిందా, లేదా?

శ్రీ కె·శ్రీహరి:– అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం అవునండి ···· బి· ప్రశ్నకు····

(శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి నుంచి తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్·చంద్రబాబునాయుడు:– నాకు అధికారులు చెప్పిన దానిని బట్టి అడ్వర్స్ రిమార్క్సు ఏమీ లేవు· ఉంటే I will take action.

## అద్దె భవనాలలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు

13–

*7029– సర్వశ్రీ కె·రామకృష్ణ (అనంతపూర్) కె·సుబ్బరాజు, (విజయవాడ) పి· నాగేశ్వరరావు డి· చినమల్లయ్య (ఇందుర్తి):– సాంఘిక సంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఎక్కువగా అద్దె భవనాలలో ఉన్న విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, స్వంత భవనాలలో వసతి కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి, శ్రీ కె. శ్రీహరి:- (అ) అవునండీ. 2210 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, 1065 హాస్టళ్లు అద్దెభవనాలలో, వున్నాయి.

(ఆ) అవునండీ. 1145 హాస్టళ్ల భవనాలు నిర్మించి స్వాధీనపరచడమైనది. మిగిలిన 1065 హాస్టళ్ల భవనాల నిర్మాణం కోసం చర్య తీసుకోవడమవుతున్నది. ఆ పని కొనసాగుతున్నది.

9.30 ఉ. శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, మంత్రిగారికి ప్రశ్న వేసి చాలా రోజులైంది. ముఖ్యంగా వెల్ఫేర్ హాస్టల్సులో, రూములో, ఒక్కొక్కదానిలో, 20 లేక 30 మంది వరకూ వుంటూ కనీస సౌకర్యాలు కూడా లేకుండా యిబ్బందులు పడుతున్నారు. వారి యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తేవడం కొరకు ఈ ప్రశ్న వేయడం జరిగింది. మంత్రిగారు తమ సమాధానంలో, యింకా కొత్త భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. హాస్టల్సును రద్దు చేసి మొత్తం రెసిడెన్షియల్ స్కూల్సుగా మార్చడం కొరకు ప్రభుత్వం సిద్ధపడుతోందని మంత్రిగారు స్వయంగా ప్రకటన చేశారు పార్లమెంటు ఎన్నికల తర్వాత. ఒకవేళ ఆ విధంగా మారిస్తే, ఈ హాస్టలు భవనాలను ఏమి చేస్తారు? అంతేకాకుండా, రెసిడెన్షియల్సుగా స్కూల్సు చేయడం వల్ల 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 82 వేల మంది విద్యార్థులు నష్టపోయే ప్రమాదం వుంది. వారి భవిష్యత్తు ఏమిటో, మంత్రిగారు చెప్పాలి. ఇప్పుడు యిస్తున్న వేతనం తక్కువగా వుందని వారే చెప్పారు. ఈ ఉపకార వేతనాలు పెంచడానికి వారు సిద్ధంగా వున్నారా? హాస్టల్సులో, పని చేస్తున్న ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నారు. దానిని గురించి కూడా స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. శ్రీహరి:- కన్వర్షన్ ఆఫ్ హాస్టల్సు లేదా రీగ్రూపింగ్ ఆఫ్ హాస్టల్సు గురించి సి.పి.ఐ. వారు అడ్జర్నుమెంటు మోషను యిచ్చారు. మీరు సెపరేట్ ఫారములో, వస్తే అనుమతి యిస్తామని అన్నారు. దానిపైన రాష్ట్రప్రభుత్వం అన్ని వివరాలతో, కూడిన సమాధానంతో, రెడీగా వున్నాము. మీరు ఎప్పుడు సెలవిస్తే అప్పుడు చెప్పడానికి సిద్ధంగా వున్నాము. రెండవది, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక సంవత్సరం క్రితమే మెస్ ఛార్జీలు రూ. 150 నుంచి రూ. 230 వరకు పెంచామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన సమాధానంలో చెప్పిన అద్దె భవనాలలో ఎన్ని చోట్ల వసతులు తక్కువగా వున్నాయో ప్రభుత్వానికి తెలుసా? వాటి మీద తీసుకున్న చర్యలు ఏమిటి? 1065 అద్దె భవనాలలో వున్నాయని చెప్పారు. వీటి

నిర్మాణం కోసం చర్య తీసుకుంటున్నామన్నారు. మరి వాటి నిర్మాణం ఏదశలో వుంది? భూములు తీసుకున్నారా? శాంక్షను అయ్యాయా? ప్రారంభించారా? ఏ దశలో వున్నాయి?

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 1145 హాస్టలు భవనాలు పూర్తి చేశాము. ఇప్పుడు 50 భవనాలు వివిధ దశలలో నిర్మాణంలో వున్నాయి. మిగతా భవనాల కొరకు టెండర్సు పిలువవలసిన అవసరం వుంది. రెండవది, అద్దె భవనాలలో వసతుల గురించి అడిగేరు. అద్దె భవనాలలో శానిటేషను, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లయి వంటి సౌకర్యాల గురించి చర్యలు తీసుకునే నిమిత్తం యజమానులతో మాట్లాడి, ఒకవేళ వారు ఆ సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోతే, కొత్త భవనాలలోకి ఆ హాస్టల్సును మార్చడానికి జిల్లా యంత్రాంగానికి అనుమతి యిచ్చాము.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ అద్దె భవనాలలో సరైన సౌకర్యాలు లేని కారణంగా గరల్సు హాస్టల్సులో అత్యాచారాలు జరుగుతున్న మాట వాస్తవమా? హాస్టల్సులో ఆహారపదార్థాలు సరిగ్గా లేవని విద్యార్థులు ఆందోళన చేస్తున్న మాట వాస్తవమా? వీటిపై ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేర్):- అధ్యక్షా, మంత్రిగారు ఒక పక్క హాస్టలు భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మరొక ప్రక్క రీగ్రూపింగు చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఒక స్పష్టమైన ఆలోచన ఉన్నట్లు కనబడటం లేదు. హరిజన, గిరిజన, బడుగు వర్గాల, బలహీనవర్గాల విద్యార్థులు ఫస్టు క్లాసు నుంచి చదువుకునే అవకాశం తీసివేసి, రీగ్రూపింగు పేరు మీద వారు చదువుకోకుండా చేసే ప్రయత్నం కనిపిస్తోంది. ఇది సరైనది కాదు. రెసిడెన్షియల్ స్కూల్సు కొత్తవి కట్టండి, లేకపోతే మామూలుగా చిన్న పిల్లలు చదువుకునే హాస్టల్సు కొత్తవి ఏర్పాటు చేసి యింకా చదువు కొరకు అవకాశం కల్పించాలి గాని, రీగ్రూపింగ్ పేరు మీద హాస్టల్సు రద్దు చేసే పద్ధతి మాత్రం సరైనది కాదు. దీనికి స్పష్టమైన సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, దీని మీద అడ్జర్నుమెంటు మోషను కూడా యిచ్చారని మంత్రిగారు చెప్పారు. గవర్నమెంటు చాలా క్లియర్‌గా వుంది. ఎక్కడా కూడా సోషల్ వెల్ఫేర్ హాస్టల్సును ఎత్తివేయం. రాష్ట్రంలో కావాలని కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కావాలని యిష్యూ చేసి కొంతమంది పిల్లలను కూడా బాధపెట్టే పరిస్థితి వచ్చింది. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడా కూడా సోషల్ వెల్ఫేర్ హాస్టల్సును ఎత్తివేయం, క్లోజ్ చేయం. రెండవది, ఎక్కడైతే అవసరం ఉన్నాయో ... రెసిడెన్షియల్ స్కూల్సులో బ్రహ్మాండమైన రిజల్ట్సు వస్తున్నాయి. మామూలు స్కూల్సులో కంటే రెసిడెన్షియల్ స్కూల్సులో మంచి రిజల్ట్సు వచ్చాయి. మిత్రులు శ్రీహరి గారి కాన్‌సెంట్రేషను వల్ల అయితేనేమి, అధికారుల కాన్‌సెంట్రేషను వల్ల అయితే నేమి, ఎస్.ఎస్.సిలో 80 శాతం రిజల్ట్సు వచ్చాయి. మామూలు పిల్లలను అక్కడ పెట్టాం. స్కూల్ ఎడ్యుకేషను మెరిట్

తీస్తే పెట్టుకుని చూస్తే, ఈ రిజల్ట్సులో రెసిడెన్షియల్ స్కూల్సు రిజల్ట్సు బ్రహ్మాండంగా వచ్చాయి. కాబట్టి ఎక్కువ రెసిడెన్షియల్ స్కూల్సు స్టార్టు చేయాలనుకుంటున్నాం. అవసరమైతే కొత్తగా వచ్చే పిల్లల కోసం యివి పెడతాం. పాతవాళ్లను అక్కడ పెడతాం. మనందరం కావాలనుకుంటే, రెసిడెన్షియల్ స్కూల్సు బాగా పని చేస్తాయని అంటే వాటిని యింకా పెంచుకుని వృద్ధి చేద్దాం. ఎక్కడో మారుమూల వుంటే క్లోజ్ చేద్దాం తప్ప, ఆ ప్రతిపాదన లేదు. క్లోజ్ చేయడం లేదు. కొత్త స్కూల్సు పెట్టి యింకా ఎక్కువ ఫెసిలిటీస్ యిస్తామని చెబుతున్నాను. అనుమానాలు వద్దని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు హాస్టల్సు అన్నీ క్లోజ్ చేయడం లేదని, వాటికి బిల్డింగ్సు కడతామని అన్నారు. నేను నిర్దుష్టంగా ప్రభుత్వం దృష్టికి తెచ్చాను. అప్పుడు ముఖ్యమంత్రిగారు పాలసీ గురించి చెప్పారు. సంతోషం. నా నియోజకవర్గం సిరిసిల్లలో మలక్‌పేట గ్రామంలో హాస్టలు క్లోజ్ చేస్తున్నామని, బిల్డింగు కోసం టెండర్సు పిలిచి, ఆశ్రమ పాఠశాల పెట్టబోతున్నామని చెప్పారు. పోలసీ మార్చేరు, సంతోషం. ఇకముందైనా యిప్పుడున్న హాస్టల్సుకు పక్కా బిల్డింగ్సు నిర్మాణం చేసి నడిపించండి. భవిష్యత్తులో వారి పోలసీ అమలు చేసుకుందాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– నేను క్లియర్‌గా చెప్పాను. మంత్రిగారు, అధికార్లు నోట్ చేసుకుంటున్నారు. ఇప్పుడున్న హాస్టల్సును డిస్టర్బు చేయము. కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాలంటే పెడతాము తప్ప యివి డిస్టర్బు చేయము.

9.40 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి :– అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మంత్రిగారు చెప్పినదానికి ముఖ్యమంత్రిగారు చెప్పినదానికి చాలా తేడా వుంది. పరస్పర విరుద్ధమయిన ఇటువంటి స్టేట్‌మెంట్సు ఇవ్వవద్దు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఏదయితే చెప్పారో దానిమీద మీరు డైరెక్షన్ ఇవ్వకపోతే దీనిపై సరైన క్లారిటీ వుండదు. దీనిపై తమరు సలహా ఇవ్వాలని కోరుతున్నాను. దీనిపై కన్‌ఫ్యూజన్ ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు కన్‌ఫ్యూజన్ లేదు. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్ మన రాష్ట్రంలో చాలా చోట్ల వున్నాయి. ఇప్పుడు కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్‌లో అయితే ఒక్కబోర్డరుకు సంవత్సరానికి 5 వేల రూపాయలు ఖర్చయితే రెసిడెన్షియల్ స్కూల్‌లో అదనంగా 10 వేలు ఖర్చవుతుంది. విద్య మంచి వాతావరణంలో నేర్చుకొంటే మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంది. మన రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 80 శాతం రిజల్ట్సు వచ్చింది. లేటెస్ట్ టెక్నాలజీతో కంప్యూటర్స్ కూడా ప్రవేశపెడుతున్నాము. మంచి ఉద్దేశ్యంతో వీటన్నింటినీ చేస్తున్నాము. క్రమంగా వీటిని కన్వర్టు చేస్తూవుంటే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివే పిల్లలు బాగుపడతారు. ప్రతిదానినీ రాజకీయం చేసి అమాయకులయిన 2, 3 తరగతులు చదివే

పిల్లలను రోడ్డుమీదకు తెస్తున్నారు. ఇది మంచిపని అని కొత్తగా ఓపెన్ చేశాము. ఎడ్యుకేషన్ జరగనివ్వండి. కనీసం రెండు సంవత్సరాలు పని చేయనివ్వండి. అప్పుడు అందరూ కాదని అంటే ఆలోచిద్దాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు దగ్గర నుండి మాకు వేరే నోట్ వచ్చింది. ఇలా అసెంబ్లీ జరిగేప్పుడు రెండు స్టేట్‌మెంట్లు ఇస్తే ఎట్లా సార్?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- దీనిని 304గా పోస్టింగ్ చేయండి. మేము మాట్లాడడానికి అవకాశం కలుగుతుంది.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- గవర్నమెంట్‌ను మీరు ప్రొటెక్టు చేస్తే ఎట్లా సార్?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి సార్.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఫ్లోర్ లీడర్స్‌ను మాట్లాడనివ్వకపోతే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్:- ఆ ఇష్యూ అయిపోయింది. ఇంకా దీనిమీద డిస్కషన్ ఎందుకు?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, ముఖ్యమంత్రిగారు ఒకటి చెబుతారు, మంత్రిగారు ఒకటి రాస్తారు. ఏది నమ్మాలి? మంత్రిగారిని నమ్మాలా, ముఖ్యమంత్రిగారిని నమ్మాలా? ఎవరిని నమ్మాలి?

Sri Gade Venkat Reddy:- It is not the new policy, it is a continuation.

Mr.Speaker:- This is question hour. You cannot discuss the issue. If you desire to debate it then give notice under Rule 304, I will consider it

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను గౌరవసభ్యులను రిక్వెస్టు చేస్తున్నాను. ఏదయినా ఒక ఇష్యూ మంత్రిగారు ఆన్సర్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగారిని చెప్పమని అంటారు. మీరు క్లారిఫై చేయండి అని అడిగినప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్‌గా మంత్రిగారు చెప్పిన దానికి భిన్నంగా చెప్పినా ఇదెకరక్టు మంత్రిగారి ఇంటెన్షన్ చెప్పారు. కొత్తగా స్కూల్స్ పెడుతున్నామనీ పాలసీ ఎనౌన్స్ చేశాము. పాలసీ ఎనౌన్స్ చేసిన తరువాత కూడా ఇంకా డౌట్ వస్తే - మరి ఏ స్టేట్‌మెంట్ అయినసరే- నేను ముఖ్యమంత్రిగా ఏదయితే చెప్పానో అదే సరైనది. అదే ఇంప్లిమెంట్ అవుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— వాళ్ళను మీరు ప్రొటెక్ట్ చేస్తే ఎట్లా సార్? మంత్రిగారు ప్పువేస్తే రాజీనామా చేయమనండి. సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు రాసిన ఈ లెటర్ చూడండి.

(లేఖను గౌరవ సభాపతిగారికి అందజేయడం జరిగింది)

## ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్తు ఏర్పాటు

14—

*6408— సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు), ఎన్. రాఘవరెడ్డి, ఎస్. వెంకట వీరయ్య (వీర్లేరు), డి. రాజగోపాల్ (ఆచంట), ఎన్. రామమోహనరావు (మంగళగిరి), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎన్. నరసింహా రెడ్డి (నల్గొండ), జె. వెంకయ్య:— పాఠశాల విద్య, గ్రంథాలయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సంబంధిత చట్టంలో ఉద్దేశించిన విధంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్తును ఏర్పాటు చేయటంలో జరుగుతున్న విపరీతమైన జాప్యానికి గల కారణాలేవి;

(ఆ) దానిని ఇప్పుడు ఏర్పాటు చేస్తారా;

(ఇ) ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్తు ఏర్పాటు కానప్పుడల్లా దాని అధికారాలను కర్తవ్యాలను నిర్వర్తించడానికి, సార్వజనిక గ్రంథాలయాల సంచాలకునికి అధికారమిచ్చుచు, ప్రభుత్వ చట్టంలో నిర్దేశాన్ని ఏర్పాటు చేస్తుందా?

ప్రాథమిక విద్య, గ్రంథాలయ శాఖమంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):— (అ) ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంస్థను 10-2-1997 తేదీగల విద్యాశాఖ వారి ఎం.ఎస్.నెం.32 జీ.ఓ.లో రద్దుపరచడమైనది. దానిని తిరిగి ఏర్పాటుచేసే ప్రక్రియ పరిశీలనలో ఉన్నది.

(ఆ) అవునండీ.

(ఇ) ఆయా సమయాలలో సవరించిన రీతిగా 1960, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల చట్టంలోని 12(ఎ)(1) విభాగం మేరకు పరిషత్తు వ్యవహారాలను లేదా చెయిర్మను విధులను నిర్వహించడానికై ప్రభుత్వం వ్యక్తిని లేదా వ్యక్తులను గరిష్ఠంగా రెండు సంవత్సరాలకు లోబడి 6 నెలలకు మించకుండా నియమించవచ్చును. అయితే ఈ విషయాన్ని పరిశీలించడమవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— గ్రంథాలయ సంస్థలను రద్దు చేశామని మంత్రిగారు చెబుతున్నారు. గ్రంథాలయ సంస్థలు రాష్ట్రంలో అవసరం లేదని అనుకొన్నారా? ఎందుకు రద్దు చేశారు? ఎప్పుడు తెరుస్తారు? గ్రంథాలయ సంస్థలకు మునిసిపాలిటీల ద్వారాగానే, పంచాయతీల ద్వారాగాని వసూలయిన డబ్బు ఎంత? మరి గ్రంథాలయ సంస్థలకు ఆ డబ్బు

చేరకపోవడానికి కారణం ఏమిటి? చేర్చడానికి ప్రయత్నం చే... ...గారు దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, గ్రంథాలయాలకు శిస్తురూపంగా వసూలుచేసిన డబ్బు 33 కోట్ల 9 లక్షలు. ఇందులో సుమారు 9 కోట్ల బకాయిలు తీర్చడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారిని నేను అడిగింది గ్రంథాలయ సంస్థల పేరిట రూ. 33 కోట్ల వసూలయిందని అంటున్నారు. వాటితో గ్రంథాలయ సంస్థలను పునరుద్ధరిస్తారా? గ్రంథాలయ డైరెక్టరుకు అధికారాలు లేకుండా సంస్థ నిరుపయోగంగా నిర్వీర్యంగా పడి వుండడానికి కారణం ఏమిటి? రాష్ట్రంలో గంథాలయ సంస్థలు అవసరం లేదని అనుకొన్నారా అని అడిగాము. దీనికి సమాధానం చెప్పండి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, రూ. 33 కోట్ల వరకు బకాయిలు ఇంకా వసూలుకాలేదు. అయితే పెన్షన్ల ద్వారా, జీతాల ద్వారా గ్రంథాలయ సంస్థ ఉద్యోగస్థులకు ఇవ్వవలసిన బకాయి రూ. 9 1/2 కోట్లవరకు ఉంది. దానికిగాను జి.ఓ.నెం. 1831 ద్వారా ఇప్పటికి రెండున్నర కోట్ల ప్రభుత్వం విడుదల చేసిందని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్ని గ్రంథాలయాలు ఉన్నాయి? ఈ గ్రంథాలయాలను ఎత్తివేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా రాష్ట్రంలో ఆందోళన ఉంది. ఇది వాస్తవమేనా?

9.50 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ లోకల్ బాడీస్ గ్రంథాలయ సంస్థకు రూ. 33.00 కోట్ల బకాయిపడ్డాయని అన్నారు. ఈ గ్రంథాలయ సంస్థకు రూ. 33.00 కోట్ల కట్టకపోవడానికి కారకులు ఎవరు? గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల వంటి లోకల్ బాడీస్‌నుంచి బకాయిలను ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు? నిరక్షరాస్యతను నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో గ్రంథాలయాలను నడుపుకోలేకపోవడం ఎంతవరకూ సమంజసం? గ్రంథాలయ సంస్థను మూసివేయడానికి సిద్ధమవుతున్నారు. వీటిని పగడ్బందీగా నడిపించడానికి లోకల్ బాడీస్‌నుంచి వసూలు చేసే సెస్ 0-06 పైసలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు? ఈ రాష్ట్రంలో ఎంతమంది బాకీపడ్డారు?

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, ప్రజలనుండి లోకల్‌బాడీస్ సెస్ వసూలు చేస్తున్నాయి. లోకల్ బాడీస్‌నుండి గ్రంథాలయ సంస్థకు డబ్బులు రావడం లేదు. రూ. 33.00 కోట్ల లోకల్ బాడీస్ దగ్గర వసూలు కావలసిన మొత్తాలు పెండింగులో వున్నాయని చెబుతున్నారు మంత్రిగారు; ఎప్పటిలోగా వసూలు చేస్తుంది ప్రభుత్వం? ఈ డబ్బును వసూలుచేసి గ్రంథాలయ సంస్థకు ఇస్తారా? గ్రంథాలయ సంస్థను ఎప్పుడు పునరుద్ధరిస్తారు? ఆ జి.ఓ. ద్వారా రద్దు చేశామని చెప్పారు.

చాలా గ్రంథాలయాలు మూతబడి వున్నాయి. రిటైర్డైన స్టాఫ్ ప్లేస్‌లో ఎవరినీ రిక్రూట్ చేయడం లేదు. మూతపడ్డ గ్రంథాలయాలను ఎప్పటిలోగా తిరిగి తెరిపిస్తారు?

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– గ్రంథాలయ సెస్ గురించి నేను లాస్ట్ టైమ్ కూడా రిక్వెస్ట్ చేసాను. సోర్స్ దగ్గర డిడక్ట్ చేసి ఈ గ్రంథాలయాలకు జమచేసే అవకాశం ఉంది. గ్రంథాలయ సంస్థకు గ్రామ పంచాయతీలు కాని, మునిసిపాలిటీలు కాని ఆ డబ్బును రెమిట్ చేయవలసిన అవసరం ఉంది. సోర్స్ దగ్గర డిడక్ట్ చేసి గ్రంథాలయాలకు ఇచ్చే విషయం గురించి ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద ఈ గ్రంథాలయాలు 4,035 వున్నాయి. ఇప్పటిదాకా రూ. 33.00 కోట్ల బకాయిలు వున్న మాట వాస్తవమే. అయితే వీటిని నేరుగా గ్రంథాలయ సంస్థలకు వచ్చేలాగ చెయ్యాలంటే కొద్దిగా ఇబ్బంది వుంది. ఈ మేరకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు మా డిపార్ట్‌మెంటు నుండి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఏమైనా నిధులు వసూలు చేసినట్లయితే సెస్ రూపంలో, వాటిని నేరుగా గ్రంథాలయ సంస్థకు ఇచ్చేలాగ చేయాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఒక లేఖ వ్రాయడం జరిగింది. వాటిని త్వరలోనే పరిశీలించడం జరుగుతుంది.

Mr. Speaker:- Now question No. 4721. Minister for Higher Education.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:– అధ్యక్షా, ఈ ప్రశ్న పోస్టింగ్ చేయడం కరెక్టు కాదేమోననుకుంటున్నాను. అయినా కూడా నేను సమాధానం చెబుతాను. ఎందుకంటే గురుకుల డిగ్రీ కాలేజీల గురించిన ప్రశ్న ఇది. ఇది వేరే సబ్జెక్టు అయినా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు పోస్ట్ చేశారు.

## గిరిజన బాలికలకోసం గురుకుల కళాశాలలు

15–

*4721–(టి)– సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం); జి. దేముడు:– ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గిరిజన బాలికల కోసం గురుకుల డిగ్రీ కళాశాలలు లేవన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ జి.ఎం.సి. బాలయోగి):– (అ) అవునండి. రాష్ట్రంలో గిరిజన బాలికల కోసం ఏ విధమైన గురుకుల డిగ్రీ కళాశాలలు లేవు.

(అ) గిరిజన బాలికలు సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ఉన్నత విద్యలను అభ్యసించవలసి ఉంటుంది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయులైన మంత్రిగారు ఇది నా శాఖది కాదు, వేరే శాఖది, అయినప్పటికీ చెబుతున్నానని అన్నారు. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు కానీ, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు కాని చెబితే బాగుంటుంది. జూనియర్ కాలేజీలు, గిరిజన బాలికల గురించి పెడుతున్నారు. వారు చదువుతున్నారు కాబట్టి వారికి డిగ్రీ కాలేజీలు అవసరం. రెసిడెన్షియల్ కాలేజీలు పెడతామని ప్రభుత్వం చెబుతోంది. డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, గిరిజన బాలికలకోసం గురుకుల కళాశాలల ఏర్పాటు గురించి నా సహచరులు సమాధానం ఇవ్వడం జరిగింది. అయితే వీటిలో 12 గురుకుల కళాశాలలు ఇంటర్మీడియట్ స్థాయివరకు రెసిడెన్షియల్ సొసైటీ తరఫున ప్రారంభించడం జరిగింది. కళాశాలల గురించి సబ్జెక్టులు ఇక్కడ 3 వున్నాయి. ఈ 12 గురుకుల కళాశాలలు కూడా రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది. అందుచేత సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారిని అడిగితే బాగుంటుంది. ఈ డిగ్రీ కాలేజీల విషయంలో తప్పకుండా మేము మా డిపార్ట్‌మెంటు తరఫున పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ జి. దేముడు:– గిరిజనులను విద్యారంగంలో ముందుకు తీసుకువెళ్ళాలని ప్రభుత్వం చెబుతోంది. కనీసం ఒక్క నియోజకవర్గంలో కూడా మహిళలకోసం జూనియర్ కళాశాలలు లేవు. సమీపంలో వున్న కళాశాలలకు వెళ్ళి చదవడం జరుగుతోందని మంత్రిగారు చెప్పారు. సమీపంలో వున్న కళాశాలలకు వెళ్ళడానికి వున్న ఇబ్బంది ఏమిటంటే, టెంత్ క్లాస్ అయిన వెంటనే ఇంటి దగ్గర వుంచేస్తున్నారు. ఆ చదువు అక్కడితో ఆగిపోతోంది. ఉన్న హైస్కూల్స్‌ను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన ఏమైనా వుందా? ప్రత్యేకంగా ప్రతి నియోజకవర్గంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:– అధ్యక్షా, ఇప్పటికే ట్రైబల్ ఏరియాలలో 7 డిగ్రీ కాలేజీలను మేము నడుపుతున్నాము. అక్కడ చూస్తే గరల్స్ స్ట్రెంగ్త్ 52 మంది మాత్రమే వుంది. అదే కాకుండా ట్రైబల్ ఏరియాలలో 25 జూనియర్ కాలేజీలను కూడా నడుపుతున్నాము. అక్కడ కూడా స్టూడెంట్స్ వున్నారు. అదే కాకుండా అల్రెడీ 4 ఎస్.టి. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు కూడా ట్రైబల్ ఏరియాలో నడపబడుతున్నాయి.

## లక్ష్మాపూర్ వద్ద ప్రభుత్వ భూమి దురాక్రమణ

16–

*7041–(బి)– శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) లక్డీకాపూల్‌లో బాబూజగ్జీవన్‌రాం కళాశాలను నడుపుతున్నచోట ప్రభుత్వ భూమివున్న విషయం వాస్తవమేనా;

(ఆ) శ్రీ వెంకటేశ్వరా గృహనిర్మాణ సహకార సంఘం అపార్ట్‌మెంట్ల నిర్మాణంకోసం సదరు భూమిని ఆక్రమింపజూస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్) :- (అ) అవునండీ.

(ఆ) సదరు కళాశాల ఆవరణలోని 15,000 చదరపు గజాల భూమిని శ్రీ వెంకటేశ్వర కార్పొరేషన్‌వారు అద్దెకొనుగోలు ఒప్పందంద్వారా కొనుగోలు చేసినట్లు క్లెయిము చేయు చున్నారు. అయితే, హైదరాబాదు పట్టణ భూగరిష్ఠ పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికారవర్గం, హైదరాబాదులోని భూసంస్కరణలు, పట్టణ భూగరిష్ఠ పరిమితి కమీషనరు, వారి క్లెయిములను త్రోసిపుచ్చారు. సదరు వెంకటేశ్వర కార్పొరేషను డబ్ల్యు.పి.నెం. 17319/97, 17325/97 లలో, హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. హైకోర్టు తాత్కాలిక సెటు ఉత్తరువులను మంజూరు చేసింది. ఆవరణలో ప్రస్తుతం ఏ అపార్టుమెంటు నిర్మాణ కార్యకలాపాన్ని చేపట్టడం లేదు.

(ఇ) నేటివరకు కళాశాల ఆవరణలో ఎటువంటి నిర్మాణ పనులు కొనసాగడం లేదు కాబట్టి ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, బాబు జగజ్జీవన్‌రామ్ కాలేజీ పరిధిలో వున్న ప్రభుత్వ స్థలాలు చాలా సంవత్సరాలనుండి మనమందరమూ చూసే స్థలాలే. అక్కడ విద్యార్థులు కళాశాలకు వెళ్ళాలంటే కూడా దారి వదలని పరిస్థితి ఉంది. అది ప్రభుత్వ భూమి. ఈ కళాశాలలో చదివే విద్యార్థులు కళాశాలకు వెళ్ళకుండా ఫెన్సింగు వేసి, బోర్డులు పెట్టిన విషయం వాస్తవమా కాదా అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అది ప్రభుత్వ భూమి అని మన ప్రభుత్వ రికార్డులలో ఉంది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రిందకు వచ్చే స్థలం. కోర్టు ఉత్తర్వు ఎప్పుడు వచ్చింది? వచ్చిన తరువాత అక్కడ వేసిన స్టోన్ ఫెన్సింగ్, బోర్డులను తీసివేయడానికి చర్యలు తీసుకున్నారా లేదా? అది పురాతనమైన కళాశాల. విద్యార్థులు ఆడుకోడానికి స్థలం లేని పరిస్థితి ఉంది. ప్లే గ్రౌండ్ అక్కడ ఏర్పాటు చేస్తారా? కళాశాల ప్రభుత్వానిది, ఆ స్థలం కూడా ప్రభుత్వానిదే కాబట్టి కబ్జాదారులు ఎవరి అనుమతితో అక్కడ ఫెన్సింగ్, బోర్డులు వేశారు అనేది చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ ల్యాండ్ సర్‌ప్లస్ ల్యాండ్‌గా డిక్లేర్ చేయడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఆ ల్యాండ్‌ను తీసుకోవడం జరిగింది. ఈ వెంకటేశ్వర

కోపరేటివ్ సొసైటీ వారు, వారి క్లెయిమ్‌ను 20-7-97 నాడు డిస్మిస్ చేసిన తరువాత 29-7-97 నాడు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవడం జరిగింది. స్టే ఇంకా ఉండడంమూలంగా వాటిమీద ఫర్దర్‌గా యాక్షన్ తీసుకోలేకపోయాము. స్టే వెకేట్ అయిన తరువాత తదుపరి చర్య తీసుకుంటాము.

10.00 ఉ. శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, 15,000 చ.గ. భూమి ఒరిజినల్‌గా ఎవరిది? అసలు వెంకటేశ్వర కార్పొరేషన్‌వారు ఎవరినుండి ఈ భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి ఎవరి ఆధీనంలో ఉంది. దానిమీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బాబూ జగ్జీవన్‌రామ్ కాలేజీ స్థలం ప్రభుత్వ స్థలమా, కాదా? ఇది సర్‌ప్లస్ ల్యాండ్ అని అంటున్నారు. కలెక్టర్‌గారు హ్యాండోవర్ చేసుకున్నారా. అసలు స్పెషల్ ఆఫీసర్ ఈ భూమిని కలెక్టర్‌కి హ్యాండోవర్ చేశారా? కృష్ణయాదవ్‌గారు చెప్పినట్లు ఈ భూమి మీద ఫెన్సింగ్ వేసి వెంకటేశ్వర హౌసింగ్ సొసైటీ అని బోర్డు పెట్టారు. అమ్మడానికి లావాదేవీలు జరుగుతున్నాయి. కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ ఆస్తి అన్నప్పుడు అంత ధైర్యంగా బోర్డు ఎలా పెట్టారు. దానిని తొలగించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? సీలింగ్ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ఇలా ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ జరుగుతూ ఉంటే ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టడం లేదు. ఇటువంటివి అనేకం ఉన్నాయి. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 15,000 చ.గ. భూమి బాబూజగ్జీవన్‌రామ్ కాలేజీ ప్రక్కన ఉన్నది అది నా నియోజకవర్గం క్రిందకు వస్తుంది. మేము లేఖ కూడా వ్రాశాము. అక్కడ ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయమని, కమ్యూనిటీ పర్పస్‌కి వాడుకోవలసిందిగా అన్నాము. ఇప్పుడు అక్కడ వెంకటేశ్వర హౌస్ బిల్డింగ్ సొసైటీ పేరుతో బోర్డు ఉంది. అసలు దానితో ఎవరికి సంబంధం ఉంది? అసలు ఎప్పటినుండి ఉంది? ఈ విషయంలో పోలీసులకు, కలెక్టర్‌కు ఏమయినా కంప్లయింట్ వచ్చిందా? ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? దీనిని ప్రభుత్వం తీసుకోవడానికి ఏమయినా చర్యలు గైకొంటారా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- బాబూ జగ్జీవన్‌రామ్ కాలేజీ ప్రక్కన భూమి ప్రభుత్వానిదా లేక ప్రైవేట్ వారిదా? సర్‌ప్లస్ ల్యాండా? హైదరాబాదులో ఎన్నో కోట్లాది రూపాయల సర్‌ప్లస్ ల్యాండ్ ఉంది. ల్యాండ్ గ్రాబింగ్ చేసుకొని ప్లాట్లు చేసి అమ్మిన తరువాత అమాయక ప్రజలు తెలియక ఇళ్ళు కట్టుకుంటున్నారు. ఇటువంటి వాటిపై ప్రభుత్వం ముందుగానే చర్య తీసుకోవాలి. ప్రభుత్వమే పేద ప్రజల సంక్షేమం నిమిత్తం పట్టాలు పంచిపెడితే బాగుంటుంది. కాబట్టి రెవిన్యూ మంత్రిగారు జంటనగరాల ఎం.ఎల్.ఏలతో ఒక సమావేశం ఏరా పటు చేసినట్లయితే బాగుంటుంది. ఈ విధంగా ఎన్నో చోట్ల ఉన్నాయి. కాబట్టి దయచేసి సమావేశం ఏర్పాటు చేయమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ విధంగా అన్నీ పోతూనే ఉన్నాయి. ప్రతి రోజు కోట్లాది రూపాయల ఆస్తులు పోతూ ఉంటే చూస్తూ కూర్చోవడమా? వాటిని రక్షించడానికి ప్రభుత్వం తానుగా ప్రయత్నం చేయడం లేదు. ప్రజలు ఇలా జరుగుతోందని చెప్పినా, చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. ఈ శాసనసభలో వందలాది ఎకరాలకు సంబంధించి బయట పెట్టినాకూడా ఇంతవరకూ స్వాధీనం చేసుకున్న పరిస్థితి లేదు. ఇలా అయితే ఈ భూముల విషయం ఏమిటి? ఈ విషయంలో ఏమి తెల్చారో చెప్పమనండి. ఎంతకాలం లోపు స్వాధీనం చేసుకుంటారో చెప్పమనండి. అసలు ఎవరిది? పరిశీలన ఏమిటో చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్:– 15,000 చ. గజాల భూమిని వెంకటేశ్వర హౌస్ బిల్డింగ్ కార్పొరేషన్ వారు బోర్డు పెట్టుకొని ఆక్రమించారు. అది అసలు సర్ప్లస్ ల్యాండ్. దీనికి సంబంధించి కోర్టులో కేసు ఉన్నదని మంత్రిగారు అన్నారు. అసలు 20, 30 సంవత్సరాల క్రితం రామస్వామి అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేశామని చెప్పారు. అది ఎంతవరకూ సమంజసం? అక్కడ బాబూ జగ్జీవన్‌రాం కాలేజీ ఉంది. అసలు ప్రస్తుతం అక్కడ విద్యార్థుల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. సొసైటీ వారు ఫెన్సింగ్ వైర్ వేశారు. కార్పొరేషన్ బోర్డు పెట్టుకున్నారు. అది తీయడానికి ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తుందా? లేనట్టయితే జంటనగరాల ఎం.ఎల్.ఏలతో సమావేశం ఏర్పాటుచేస్తారా?

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, లకడికాపూల్ దగ్గర బాబూ జగ్జీవన్‌రామ్‌గారి పేరున కాలేజీ నడుపుతామని రాజనరసింహాగారు అంటే ఆనాడు ప్రభుత్వం భూమిని ఇచ్చింది. అందులో ఏమాత్రం అనుమానం లేదు. అది కేవలం ప్రభుత్వ భూమి. కాలం మారుతూంటే మార్పులు చేస్తూ ఉన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి సభలోనే ఉన్నారు. జంటనగరాలలో, చుట్టుప్రక్కల ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఎంక్వయిరీ చేయించి ఆ ప్రభుత్వ భూములన్నీ కాపాడుతామని చెప్పారు. ఈ హైదరాబాదు నగరంలో ఎన్నో ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. ఈ భూమిని ప్రభుత్వ వెంటనే స్వాధీనపరుచుకొని ఆక్రమణదారులు ఎవరయినా ఉంటే వారిని తొలగించి జాప్యం లేకుండా తగు చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:– ఈనాడు విద్యార్థులు బస్ స్టాప్ దిగిన తరువాత కాలేజీకి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఫెన్సింగ్ చాలా ఇబ్బందిగా ఉంది. వారికి అంటే విద్యార్థులకు ఆ స్థలాన్ని 'ప్లే గ్రౌండ్'గా ఏర్పాటు చేయండని కోరుతున్నాను. ఈనాడు ఆ ఫెన్సింగ్ వల్ల విద్యార్థులు లోపలకు వెళ్ళే పరిస్థితి లేదు. దీనిమీద ఏమి చర్యలు తీసు కుంటారు. వారు పోలీసులను పెట్టి విద్యార్థులను బెదిరిస్తున్నారు. కాబట్టి ఆ బోర్డును తీసివేసి ఆ భూమిని ప్రభుత్వ భూమిగా ఉంచడానికి ఏమి చర్యలు ఎన్ని రోజులలో తీసు కుంటారో చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఈ భూమి వెనక ఉన్న చరిత్ర చూస్తే గౌరవ సభ్యులకు తెలుస్తుంది. షేర్ బిందా అలీఖాన్ నుండి వెంకటేశ్వర కార్పొరేషన్‌వారు తాము అగ్రిమెంట్ చేసుకున్నామని దాని ప్రకారంగా ఇది తప్పు, సర్ప్లస్ ల్యాండ్ క్రింద డిక్లేర్ చేశారుకాని

సేము అగ్రిమెంట్ హోల్డర్స్ అని 1975 నుండి రకరకాల ఇబ్బందులు పెడుతూ క్లెయిమ్స్ చేస్తున్నారు. ఇప్పటివరకూ ఈ కేసు కొనసాగుతోంది. చివరగా కమీషనర్ 25.7.1997న ఇది సర్ప్లస్ ల్యాండ్ అని డిక్లేర్ చేశారు. వారు 4 రోజుల తరువాత అంటే 29.7.1997న దీనిని ఛాలెంజ్ చేస్తూ హైకోర్టుకి వెళ్ళారు. స్టేకూడా తెచ్చుకున్నారు. ఆ విధంగా రకరకాలుగా జరిగింది. సివిల్ స్యూట్ కూడా ఫైల్ చేశారు. కాలేజీవారు మా ల్యాండ్‌లోపల బిల్డింగ్ కడుతున్నారని, సివిల్ సూట్‌లో కన్‌స్ట్రక్షన్స్ రావద్దని వారు ఫెన్సింగ్ వేసుకున్నారు. సర్ప్లస్ ల్యాండ్‌గా ప్రభుత్వం డిక్లేర్ చేసిన తరువాత వారు హైకోర్టుకి వెళ్ళారు. సర్ప్లస్ ల్యాండ్‌గా డిక్లేర్ చేసిన తరువాత ఈనాడు ప్రభుత్వం పొసెషన్ తీసుకోలేదు. కొన్ని ప్రొసీడ్యురల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఫైనల్ ఆర్డర్స్ ఇవ్వాలి కాబట్టి పొసెషన్ తీసుకోలేదు.

10.10 ఉ. ఇంతలోపు వారు హైకోర్టుకి వెళ్ళారు. హైకోర్టులో ఉంది. వెంకటేశ్వరా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారిది బోగస్ క్లెయిమ్. వారు మోసం చేశారు. హయర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారంగా ఇది సర్ప్లస్ ల్యాండ్ కాదని మా ల్యాండేనని వారు చెప్పారు. హయర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారంగా ఇది వారిది కాదని రికార్డెడ్ డాక్యుమెంట్స్‌లో చాలా స్పష్టముగా మా కమీషనర్‌గారు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. వారిది ఫాల్స్ క్లెయిమ్. ఇది ప్రభుత్వ భూమేనని కమీషనర్‌గారు స్పష్టముగా ఆర్డర్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఇది హైకోర్టులో ఉంది కాబట్టి పొసెషన్‌లోకి తీసుకోలేక పోతున్నాము. ఈ విషయంలో తొందరగా పర్యూ చేయించి ఫైనలైజ్ అయ్యేట్లు చూస్తాను. ఇది ప్రభుత్వ సర్ప్లస్ భూమే. దీంట్లో ఎటువంటి అనుమానాలు లేవని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

### కడప జిల్లాలో 33/11 కె.వి. సబ్-స్టేషన్‌కోసం కేటాయించిన భూమి సేకరణ

17–

*4864–సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి, ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), ఎం. నారాయణరెడ్డి (రాయచోటి), వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల):– ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడప జిల్లాలోని వేంపల్లి మండల రెవిన్యూ అధికారి, 33/11 కె.వి. సబ్-స్టేషన్ నిర్మాణంకోసం కేటాయించిన భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) పైన చెప్పిన ప్రభుత్వ భూమికి నష్టపరిహారాన్ని చెల్లించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ మండల రెవిన్యూ అధికారిపై తీసుకున్న చర్యఏమి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల వాగేశ్వరరావు):– (అ) లేదండి.

(ఆ) కడప జిల్లా, వేంపల్లి గ్రామంలో 33 కె.వి. సబ్-స్టేషన్ నిర్మాణం నిమిత్తం సేకరించిన భూములు ప్రభుత్వ భూములుకావు. ఆ భూములను ప్రయివేటు సంప్రదింపులద్వారా

పట్టాదారులనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ కొనుగోలు చేసింది. భూసేకరణ చట్టం ప్రకారం సదరు భూములకు ఎటువంటి నష్టపరిహారాన్ని చెల్లించలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఏ సంవత్సరంలో ఈ 33/11 సబ్ స్టేషన్ శాంక్షన్ చేశారు? రెండవది, ప్రయివేటు సంప్రదింపుల ద్వారా పట్టాదారులనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ కొనుగోలు చేసిందని సమాధానంలో చెప్పారు. ప్రయివేటు సంప్రదింపుల ద్వారా కొనుగోలు చేసిన విషయమై అమెండ్‌మెంట్ భూ సేకరణ చట్టానికి ఎప్పుడు తెచ్చారు? మూడవది, అస్సైన్‌మెంట్ ల్యాండ్‌కి కాంపెన్సేషన్ పై చేసి ఆ ఎం.ఆర్.ఓ. మరియు పట్టాదారు ఇద్దరూ పంచుకొన్నారు. దీని విషయమై కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌తో విచారణ జరిపిస్తారా? మైదుకూరులో 1991వ సంవత్సరంలో 220/11 కె.వి. సబ్ స్టేషన్ నిమిత్తం భూ సేకరణ జరిగింది. పట్టా భూమిని రైతుల కన్సెన్స్‌తో సేకరించారు. ఇంతవరకు ఆ రైతులకు కాంపెన్సేషన్ పే చేయలేదు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారికి కూడా నేను లేఖ వ్రాశాను. ఈ విషయం పరిశీలించి తోర్యు తగిన ఆదేశాలు ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ రైతుల భూములకు సంబంధించి కలెక్టర్ దగ్గరనుండి ఫిర్యాదులు తెప్పించుకున్నాను. మళ్ళీ వెరిఫై చేసి రిపోర్ట్ ఇవ్వమని చెప్పారు. అడంగళ్ళలో కూడా ఆ రైతుల కాస్తులో ఉన్నట్లు పట్టా భూమి అన్నట్లుగా కలెక్టర్ సర్వే చేశారు. యింక్వయిరీ చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరము లేదని తెలియచేస్తున్నాను. రెండవ సబ్ స్టేషన్ విషయం కూడా పరిశీలించి చర్యలు తీసుకొంటాను.

(అంతరాయం)

శ్రీ ఎస్. వరదరాజులురెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా····· నాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

Dr. D.L. Ravindra Reddy:- Sir, this question may be postponed for clear answer from the Government.

Mr. Speaker:- It is already a postponed question. Anyway, I will postpone it once again.

వార్డులో 30 పడకల ఆసుపత్రి

18–

*4723(ఆర్)– సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, ముంతాజ్ అహమ్మద్ ఖాన్ (యాకత్‌పురా):– వైద్య, ఆరోగ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీస్ పది సంవత్సరాల క్రితం బార్కాస్‌లో ఒక ఆసుపత్రిని కల్పించిన విషయం వాస్తవం కాదా;

(ఆ) ఆ ఆసుపత్రికి 30 పడకలను మంజూరు చేసిన విషయం, ప్రస్తుతం ఒక పడకకూడా లేని విషయం, నిర్వహణలేదన్న విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి,

(ఈ) లేనిచో, అందుకుగల కారణాలేవి?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డాక్టర్ ఎన్ జనార్ధనరెడ్డి):– (అ) కులీకుతుబ్ షా పట్టణాభివృద్ధి సంస్థ దాదాపు 10 సంవత్సరాలక్రితం 13,803 చదరపు అడుగుల విస్తీర్ణ ఏరియాతో బార్కాస్‌లో 30 పడకల ఆసుపత్రిని నిర్మించిన విషయం వాస్తవమే

(ఆ) సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం 30 పడకలుగల ఆసుపత్రి. ఇది పూర్తిగా పడకలతోను, సిబ్బందితోను పనిచేస్తున్నది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రెఫరల్ హెల్త్ సిస్టం ప్రాజెక్టు క్రింద ఈ ఆసుపత్రిని క్రొత్త భవనాలు, సిబ్బంది, పరికరాలు, పర్నిచరు మున్నగువాటితో 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధిపరచడమౌతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ):- چندرائن گٹہ اسمبلی حلقہ کے اندر بارکس محلہ کے اندر ۱۹۸۳ء میں جب چیف منسٹر این ٹی راما راؤ صاحب تھے اس وقت قلی قطب شاہ والے ایک ۳۰ بستر پر مشتمل ہاسپٹل تعمیر کئے تھے۔ یہ ہاسپٹل کمیونٹی ہیلتھ سنٹر کے تحت چلایا جاتا ہے۔ علاج کیلئے اطراف کے حلقوں سے مریض جیسے بارکس، کاٹے دھن، چندرائن گٹہ، شاہین نگر، کوتہ پیٹھ، بالا پور وغیرہ سے آتے ہیں۔ تقریباً ۴ تا ۵ لاکھ آبادی والے علاقے سے غریب لوگ علاج کیلئے آتے ہیں۔ یہاں پر آر ایم او کیلئے کوئی گھر نہیں ہے۔ میں حکومت کو مبارکباد دیتا ہوں کہ ۳۰ بستر سے ۵۰ بستر ہاسپٹل کر دئیے ہیں۔ میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ۵۰ بستر بھی ناکافی ہونگے۔ حکومت کو چاہئیے کہ ورلڈ بینک سے لون لیکر اس ۵۰ بستر ہاسپٹل کو ۲۰۰ بستر والا ہاسپٹل بنادیں تاکہ غریب لوگوں کو علاج کیلئے سہولت حاصل ہوسکیں۔ یہاں پر زچگی سیکشن بھی کھولدیں۔ کارڈیالوجیکل سیکشن، یورالوجیکل سیکشن بھی کھولدیں تاکہ یہاں پر جو تقریباً ۵ لاکھ کی آبادی ہے انھیں علاج کیلئے سہولت کا باعث بنیں۔ اس ہاسپٹل

کیلئے کوئی امبولینس گاڑی نہیں ہے۔ حکومت کو چاہیئے کہ وہاں پر ایک حکومت کیجانب سے امبولینس گاڑی اور آر ایم او کیلئے ایک گھر کا انتظام کیا جائے۔

شری این۔ جنار دھن ریڈی:۔۔۔ اس ہاسپٹل کو ترقی دینے کیلئے ٥٠٥ لاکھ روپئے منظور کئے ہیں۔ ٣٠ بستروں سے بڑھاکر ٥٠ بستر کردینے کیلئے ٹنڈر بھی طلب کرلیئے گئے ہیں۔ بہت جلد ٥٠ بستر کا ھاسپٹل کردیا جائیگا۔ اس ھاسپٹل میں ١٠٠ بستر تک بڑھانے کی کوشش بھی کی جائیگی۔

شری محمد امان اللہ خان:۔۔۔ اس ہاسپٹل میں امبولینس گاڑی حکومت کیجانب سے دیجائے۔

شری این۔ جنار دھن ریڈی:۔۔ خانگی لوگ امبولینس گاڑی رکھے ہیں لوگ اس گاڑی سے استفادہ کررہے ہیں۔

## శ్రీకాళహస్తి దేవాలయ సిబ్బంది అక్రమాలు

19–

*7202– సర్వశ్రీ ఎ.పి. సూర్యనారాయణరాజు (రాజోల్), పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్), రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), సీతంసెట్టి వెంకటేశ్వరరావు, డి రమేష్‌బాబు (మైలవరం), కె విజయ రామారావు (గజ్వేల్):– దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీ కాళహస్తి దేవాలయంలో ప్రసాదముల తయారీలోను, భక్తులకు; అన్నదానం విషయంలోను దేవాలయ సిబ్బంది డబ్బుకాజేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా,

(ఆ) లెక్కలు 1000 లడ్డూల తయారీకి రూ 5,300/– ల ఖర్చు చూపుతుండగా అమ్మకాల ద్వారా రూ 4,000/– లకు మించి ఆదాయం రావటంలేదన్న విషయం వాస్తవమేనా;

(ఇ) జీడిపప్పు, నెయ్యి వంటి శ్రేష్టమైన దినుసులను వాడకుండా లెక్కలలో శ్రేష్టమైన దినుసుల రేట్లను చూపిస్తున్నదా;

(ఈ) అయినచో, లొసుగులను తొలగించుటకై అధికారుల తీసుకుంటున్న చర్యలెవ్వి

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ ఎస్ సత్యనారాయణ):– (అ) లేదండీ కాని 12 12 1997 తేదీనాటి 'వార్త' పేపరులో అదే అంశం మీద ఒక వార్త ఉన్నది.

(ఆ) అవునండీ మిగిలిన మొత్తాన్ని దేవస్థానం సబ్సిడీగా భరిస్తున్నది.

(ఇ) లేదండీ నాణ్యమైన సరుకులను మాత్రమే వాడటం జరుగుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు:- అధ్యక్షా, శ్రీకాళహస్తి దేవాలయంలో గత ఏడాది కూడా ఆలయాధికారిపై ఫిర్యాదులు వచ్చాయి. ఆ దేవస్థానం యొక్క ధర్మకర్తల మండలి కూడా మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సంబంధిత అధికారిపై ఏమేమి చర్యలు తీసుకొన్నారు? వార్త పేపరులో 12.12.97 నాడు చాలా క్లియర్‌గా వచ్చింది. ఆ తరువాత యింక్వయిరి చేస్తే భారీ ఎత్తున అన్నదానం విషయంలోనూ, లడ్డూల విషయంలోనూ అవకతవకలు జరిగినట్లు తెలిసింది. లడ్డూల విషయంలో వెయ్యి లడ్డూలను తయారు చేయడానికి 5,300 రూపాయలు ఖర్చు చౌతోందట. అసలు సంవత్స రానికి ఎంత నష్టం భరిస్తున్నారు. అక్కడ దేవాలయంకి వచ్చే ఆదాయం ఏమిటి? తెలియ జేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:- 12.12.97 న వార్తలో వచ్చిన ఇష్యూ గూర్చి ఎంక్వయిరీ చేశాము. ఎంక్వయిరి చేశారు. అన్నీ కరెక్టుగా వున్నాయి. వార్తలోని విషయం నిజం కాదు.

## ఐ.టి.డి.పి. ప్రాంతాలలో ఏక పంక్తి పాలన

20-

*6840- సర్వశ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), జి. హనుమంతరావు (లక్సెట్టిపేట్):- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని 9 ఐ.టి.డి.ఏ. ప్రాంతాలలో ప్రభుత్వ ఏజన్సీలనన్నింటినీ ఏక పంక్తి పాలన క్రిందికి తీసుకువచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి వున్నదా;

(ఆ) అయినచో, ఎప్పుడు;

(ఇ) లేనిచో, అందుకుగల కారణాలెవ్వి?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ డి. నగేష్):- (అ) శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు జిల్లాలలోని ఎనిమిది సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీల ప్రాంతాలన్నింటినీ, 14-8-86 తేదీగల ప్రధాన పరిపాలన (ప్రత్యేక-ఎ) శాఖ ఎంఎస్.నెం. 434 జి.ఓ. ద్వారా ఒకే విధమైన పరిపాలన క్రిందకు ఇప్పటికే తీసుకురావడం జరిగింది. పి.టి.జి. (చెంచులు) కొరకైన సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీలు ఆరు జిల్లాలలో, అంటే కర్నూలు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, గుంటూరు, ప్రకాశం, నల్గొండ జిల్లాలలో విస్తరించి వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో పరిమిత ప్రాంతంలో మాత్రమే షెడ్యూల్డు ప్రాంతం విస్తరించి వుంది. అందువల్ల, ఒకేవిధమైన పరిపాలన క్రిందకు తీసుకురావాలని ప్రతిపాదించడం జరుగలేదు.

(ఆ) 14.8.86 నుండి అంటే, జి.ఓ. జారీ అయిన తేదీనుండి ఎనిమిది ఐ.టి.డి.ఎ.లు ఒకేవిధమైన పరిపాలనను కలిగివున్నాయి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

10.20 ఉ. శ్రీ ఎ. గోవిందనాయక్:- అధ్యక్షా, ఏజన్సీ ఏరియాలలో పంచాయితీ డిపార్టు మెంట్ నిర్మించిన రోడ్లపై ఐ.టి.డి.ఎ. నిర్మాణం చేస్తుంది. అలాగే ఐ.టి.డి.ఎ. స్కూల్సు వున్న గ్రామాలలో, పంచాయితీరాజ్ స్కూల్సు వున్నాయి. ఐ.టి.డి.ఎ. ఏ గ్రామంలో అయితే షోర్‌వెల్సు వేస్తున్నదో అదే గ్రామంలో పంచాయితీ రాజ్ షోర్ వెల్సు కూడా వేయడం జరుగుతున్నదన్న విషయం వాస్తవమా? ఏజన్సీ ప్రాంతాలలో ఐ.టి.డి.ఏ. ద్వారా డి.పి.ఎ.పి., ఆర్. అండ్ బి. తదితర శాఖలు పనులు చేస్తున్న మాట వాస్తవమా? హార్టికల్చర్, సెరికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, అదే విధంగా ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మరియు తదితర డిపార్టుమెంట్సు అన్నీ కలసి వున్నట్ల యితే ఈ కంటి తుడుపు పనులు ఎందుకు చేయబడుతున్నాయి? ఇలా జరుగుతున్న మాట వాస్తవమా? వివిధ డిపార్టుమెంట్సు పనులు చేస్తూ బిల్సు తీసుకోవడంద్వారా కోట్లాది రూపాయలు నష్టాన్ని కలుగుజేస్తున్నారు. జి.ఓలు వున్నప్పటికి వివిధ డిపార్టుమెంట్సు ఒకే తాటిక్రిందకు వచ్చి సింగిల్ విండో ద్వారా పనులు చేస్తే ఏజన్సీ ఏరియాలలో అభివృద్ధి ఎందుకు కుంటుపడుతోంది? ఆయా ప్రాంతాలలో నష్టాలు, కష్టాలు ఎందుకు వస్తున్నాయి? ఈ ప్రశ్నలకు మీ ద్వారా మంత్రిగారు జవాబు యివ్వాలని కోరుతున్నాను. గిరిజన అభివృద్ధి పనులు కుంటుపడకుండా చూడవలసిందిగా తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జి. నగేష్:- గిరిజన ప్రాంతాలలో పంచాయితీరాజ్, ఎడ్యుకేషన్ ఇంకా ఇతర పనులు జరుగుతున్న మాట వాస్తవం. అయితే కొన్ని అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫిషరీస్ తదితర డిపార్టుమెంట్సు ద్వారా అవసరాన్ని బట్టి ఆయా ప్రాంతాలలో పనులు జరుగు తున్నాయి. గిరిజన ప్రాంతాలకు కేటాయించబడిన నిధులు ఆయా ప్రాంతాలలో సంక్షేమానికై వినియోగించబడుతున్నాయి. అయితే ఆయా డిపార్టుమెంట్సు వారు ఎగ్జిక్యూట్ చేస్తున్నారు. ఐ.టి.డి.ఏ. చేత నిర్దేశించబడిన పనులనే ఆయా డిపార్టుమెంట్సు వారు చేస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పిన సింగిల్ విండో పద్ధతి గూర్చిన విషయమై తప్పకుండా పరిశీ లిస్తాము. ఇంతవరకు గిరిజన సంక్షేమానికి కేటాయించబడిన నిధులను ఆయా డిపార్టు మెంట్సు ఎగ్జిక్యూట్ చేయడం మాత్రమే జరుగుతోందని కూడా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాము. గౌరవ సభ్యుల సూచనలను తప్పకుండా పరిశీలిస్తాము.

## ప్రకటనలు

### (1) శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్, ఎమ్.ఐ.ఎమ్. పార్టీలో చేరుట గురించి

**Mr. Speaker:-** I am to announce to the House that I have received a letter from Sri Mumtaz Ahmad Khan M.L.A. informing that

joined in M.I.M. party and that he may be treated as the Member of that party. I have also received a letter from Sri Sallauddin Owaisi, M.P., President of M.I.M. party informing that Sri Mumtaz Ahmad Khan, M.L.A. has joined in M.I.M. party and he may be treated as that party Member and a seat may be allotted accordingly.

Sri Mumtaz Ahmad Khan, M.L.A. will be treated as the Member of M.I.M. Legislature Party hereafter and he will be allotted a seat in the House accordingly.

## ప్రకటనలు

(2) భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష నాయకుడి నియామకం గురించి

Mr. Speaker:- I am to announce to the House that it is informed by the B.J.P. Legislature Party that Sri Baddam Bal Reddy, M.L.A. has been elected as its Floor Leader in the House in place of Sri Ch. Vidyasagara Rao, M.L.A.

## జీరో అవర్

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, ఫిజికల్....

Mr. Speaker:- It is by rotation. One day one party.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము వున్నాము.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- మనం జీరో అవర్ 30 నిమిషాలని పెట్టుకున్నాము. రోజూ ఒకే పార్టీకి యిచ్చినట్లయితే ఇతర పార్టీల వారికి అవకాశం దొరకడం లేదని అంటున్నారు. అందువల్ల రోజుకు ఒక పార్టీకి చొప్పున ఇస్తే అందరికీ అవకాశం వస్తుందని, వారు కూడా సమస్యలు చెప్పగలుగుతారని ఇలా చేయడం జరిగింది.

(అంతరాయం)

Sri Gade Venkat Reddy:- That is not the previous practice. I will leave it to the discretion of the Hon'ble Speaker. We are not questioning the authority of the Speaker.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అసెంబ్లీ మొదలయినప్పటినుంచి, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి చూసినా, ఇక్కడే కాదు మొత్తం భారతదేశంలోని అన్ని అసెంబ్లీలలో చూసినా ముందుగా ప్రతిపక్షాలకు జీరో అవర్‌లో అవకాశం యిస్తారు. మరి మీరు ఇప్పుడు ఈ విధంగా క్రొత్త సంప్రదాయాన్ని ఎందుకు ప్రవేశపెడుతున్నారో తెలియదు? ఏమి మనసులో పెట్టుకుని చేస్తున్నారో తెలియడం లేదు. మా హక్కులను మీరు కాలరాస్తున్నారు మా హక్కులను కాపాడాలంటే మీరు ముందుగా మాకు అవకాశం యివ్వండి. ఇదివరలో చేసినట్లుగా అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- I have taken the opinion of all the Floor Leaders. It is also the feeling of the various political parties.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ప్రజలలో తమ ప్రాతినిధ్యాన్ని డెవలప్ చేసుకునే నిమిత్తం ప్రతిపక్షాల వారు, ప్రభుత్వం వద్దకు ప్రజల సమస్యలను తెచ్చి, తమ స్పందనను మంత్రుల ముందు ఈ సభలో వెల్లడించి అధికార పార్టీ వారి నుండి సమాధానాలను పొందుతారు. మాకు మంత్రులనుండి ఈ ప్రివిలేజ్ పొందే అవకాశం ఉంది. ఈ కన్వెన్షన్, ఈ ట్రెడిషన్‌ను మీరు నిలబెట్టండి.

10.30 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు ఆ స్థానంలో కూర్చొన్నప్పుడు మీకు సర్వాధికారాలు ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీకి ఇవ్వడం అనేటి ఒక ప్రత్యేకత జీరో అవర్ విషయంలో ఆనవాయితీగా వస్తున్నది. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలకు స్పందించి తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళుతాము, అటువంటిది అధికార పార్టీ ఈ నాడు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తామంటే ఎంతవరకు సమంజసం. మొట్టమొదట ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వడం న్యాయం, మాకు హక్కు ఉంది. మొదట అధికార పార్టీకి ఇచ్చేటటువంటి అవకాశం ఉండకూడదు.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పింది మీరు అర్థం చేసుకోలేదు. ఒక్కొక్క పొలిటికల్ పార్టీకి ఒక రోజు మొదటి అవకాశం వస్తుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మేము కాదనడం లేదు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నటువంటి వాళ్ళకి మొట్టమొదట అవకాశం ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది వాళ్ళనుంచి ఆనవాయితీగా వస్తున్నది. ఇది క్రొత్త కాదు మీకు తెలుసు. ఇది మన అసెంబ్లీలో జరుగుతున్నటువంటి విషయం.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ విషయంలో పార్లమెంటరీ ప్రొసీజర్ ఎడాప్టు చేయమంటారా? పార్లమెంటరీ ప్రొసీజర్ ఎడాప్టు చేయమంటే చేస్తాము.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, మేము కూడా మా పార్టీ తరఫున నిరసన తెలియ చేస్తున్నాము. ప్రతిపక్ష పార్టీకి మొదటి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- దీంట్లో నిరసన ఏమీ లేదు. అందరూ చెప్పిన తరువాత నేను నిర్ణయం తీసుకొన్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, కొందరు నిరసన అంటున్నారు. కొందరు ఏమి అంటున్నారు అంటే ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలల్లో కూడా చూడండని అంటున్నారు. నాకు ఎక్కడ ఆశ్చర్యం కలుగుతుంది అంటే జీరో అవర్ is a contribution to the parliamentary democracy by India. Every Parliament in the world will follow the Parliamentary practices. ఉద్దేశ్యం ఏమంటే గౌరవ సభ్యులు ఒక విషయం మీద ఎమర్జెన్సీగా చెప్పడానికి అవకాశం ఉన్నది. మన శాసనసభలో చాలాకాలంగా చూస్తున్నాం. అప్పుడప్పుడు ట్రెజరీ బెంచీస్ నుంచి స్టార్ట్ చేసే వారు. అప్పుడప్పుడు అపోజిషన్ బెంచీస్‌నుంచి స్టార్టు చేసేవారు. There is no rule governance the same except the Hon'ble Speaker's discretion. తమరు దయతో ఆలోచించాలి. అందరికి అవకాశం వచ్చేటట్లు చేయాలి. అంతకన్నా డిసిషన్ ఏమీ లేదు. తమరు అరగంటలో ముగించాలి అని అన్నారు. అందరిక అవకాశం వచ్చేటట్లు చేస్తే న్యాయం కలుగుతుంది. ఒక సభ్యులు ప్రతిపక్ష సభ్యుడని, ఒకరు అధికార పక్షంలో ఉన్నారనీ వారి హక్కులను హరించడం మంచిది కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మొన్న 14 వ తేదీ శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఆ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు - అంతే కాకుండా వారు శాసనసభ్యులు కూడా గౌరవ శాసనసభ్యులు రాజమల్లుగారు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారి అనుచరులు చిన్నకల్వల గ్రామానికి వెళ్ళి ఆ గ్రామంలో హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు సంబంధించిన పేద ప్రజానీకం పైన స్వయాన రాజమల్లుగారు కత్తిసాము చేశారు. వాళ్ళ మీద దాడి చేయడమే కాకుండా నేను ఈ శాసనసభలో మాట్లాడ డానికి, చెప్పడానికి కూడా అవకాశం లేని దుర్భాషలను, అట్లాంటి మాటలను మాట్లాడడం జరిగింది. పత్రికలు వారు వ్రాసిన మాటలను ఆధారం చేసుకొని మా సి.ఎల్.పి. తరఫున సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి, ఎం. నరసింహులు, దామోదర్‌రెడ్డి, వెంకటరెడ్డిగారు అక్కడకు ఒక డెలిగేషన్‌గా వెళ్ళడం జరిగింది. వాళ్ళు ఆ గ్రామంలో బాధితులైన ప్రజానీకాన్ని అందరిని కలసి అన్ని విషయాలు తెలుసుకొని వచ్చారు. ఎన్నికలు అయిన తరువాత ఆ గ్రామంలో బాగా మత్తు మందు సేవించి మొన్న జరిగిన ఎన్నికల సందర్భంగా మీరు అంతా మా పార్టీకి ఓటు వేయలేదనే కక్షతో కులాల పేరుతో హరిజన, గిరిజనులు - అందరి మీద కూడా దాడి చెయడం జరిగింది. ఈ దాడి జరిగిన తరువాత ఎంక్వైరీ కూడా వేయడం జరిగింది. విచారణ జరిగిన తరువాత ఎం.ఎల్.ఏ.ను అరెస్టు చేయడం జరిగిందని ఆ జిల్లా ఎస్.పి. చెప్పడం జరిగింది. ఇవి అన్నీ జరిగిన తరువాత నిజనిర్ధారణకొరకు మా శాసన సభ్యులు పోయివచ్చిన తరువాత ఇక్కడ అర్థం అవుతుంది ఏమిటంటే నేను ఆరోపణ

చేయడం కాదు· ఆ రోజు పెద్దగా జిల్లాపేసుకొని పగడ్బందీగా ఆ గ్రామానికి వెళ్ళి వాళ్ళను హింసించడం జరిగింది· అక్కడ హరిజన ఉపసర్పంచ శంకర్‌గారిని వారి కుటుంబ సభ్యు లందరిని కూడా విపరీతంగా కొట్టడం, తిట్టడం, అనరాని మాటలు అనడం, వాళ్ళ కుటుంబాన్ని అగౌరవపరచడం అందరిని హింసించడం జరిగింది·

Mr. Speaker:- I will not allow anybody to speak for more than three minutes. The duration of Zero Hour is only 30 minutes.

Sri P. Ashok Gajapathi Raju:- Though there are no rules governing the Zero Hour, there are rules definitely governing the conduct of each one of us. I would like to draw your kind attention to the rules from 281 to 284.

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు చేసిన విచారణ, ఈ శాసనసభలో ఉన్న గౌరవ శాసనసభ్యులు నిజనిర్ధారణ తరువాత తమరికి మనవిచేస్తున్నాను·

Mr. Speaker:- No, this is the privilege of the House.

12.40 ఉ· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- కలెక్టర్‌గారు ఏమి రిపోర్ట్ ఇచ్చారో చెప్పమనండి·

Sri P. Ashok Gajapathi Raju:- This Government is transparent. We are not like Congress. On that point we are very very clear.

శ్రీ ఎం· కోదండరెడ్డి:- జరిగిన వాస్తవాలను మాత్రమే చెప్పడం జరుగుతున్నది· నేను కల్పించి చెప్పడం లేదు· ఆయన శాసనసభ్యులే కాదు జిల్లా టి·డి·పి· అధ్యక్షులు కూడా·

మిస్టర్ స్పీకర్:- ఎలిగేషన్స్ చేయాలంటే మీరు నోటీసు ఇవ్వాలి·

Sri P. Ashok Gajapathi Raju:- Without giving notice, how can he talk about a Member who is not present here Sir? Let them follow the the Rules.

(Interruptions)

శ్రీ ఎం· కోదండరెడ్డి:- సార్, నాకు అర్థం కావడం లేదు అశోక్‌గజపతిరాజుగారు ఎలా చెబుతున్నారు· ఎస్·పి· గారు ఎంక్వయిరీ కూడా చేశారు·

శ్రీ పి. అశోకగజపతిరాజు:- నన్ను పిరమమంటె పదువుతాను సార్. మీరు ఇంత సీనియర్ మెంబర్ అయివుండి 281 క్రింద నోటీసు ఇవ్వకుండా మాట్లాడితె ఎలా? నోటీసు కూడా ఇవ్వకుండా ఇలా మాట్లాడడం న్యాయమా?

Mr. Speaker:- If there is any allegation, I will cut-off the mike.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇంత జరిగినా కూడా అక్కడ పోలీసు యుంత్రాంగాన్ని నిర్వీర్యం చేశారు. ఇది ఎంతవరకు సమంజసం. పైగా మీరు అధికారంలో ఉన్నారు. మీ పార్టీ పెద్దలంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు దానిని నిర్ధారణ చేశారు. పేర్లు చాలా ఉన్నాయి చెప్పాలంటే.

Mr. Speaker:- Already five minutes over. Don't eat away the time of other Members.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వారిని హాస్పిటల్‌లో పెట్టడం జరిగింది. ఇప్పుడు వారు హాస్పిటల్‌లోనే ఉన్నారు. నిజంగా ఎంక్వయిరీ జరగాలి.

(అంతరాయం)

ఎన్నికల కమీషన్ స్పష్టంగా చెప్పింది. షకర్ సెక్షన్‌కు వారికి ఇష్టమొచ్చినట్లుగా స్వేచ్ఛగా ఓటింగ్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పించింది. కాని తమ ఇష్టమొచ్చినట్లుగా కర్రలు, మారణాయుధాలు పట్టుకొని వారిని కొట్టారు. పార్వతీపురంలో కూడా ఇలాగే జరిగింది. కరీంనగర్ జిల్లాలో శ్రీ టి. రాజయ్య చేసిన విషయంలో కాని, పార్వతీపురంలో శ్రీ విజయ రామరాజు చేసిన విషయంలో గాని....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు రెండు ఇష్యూల గురించి మాట్లాడితే నేను ఎలా చేయను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- జీరో అవర్‌లో ప్రజా ప్రాముఖ్యత గల అధికారిక విషయాలు మాట్లాడడానికి అవకాశముంటుంది. గౌరవ సభ్యులు చెబుతున్న సంఘటన ఒక దుర్ఘటన అని చెబుతున్నారు. కాని అందులో ఒక గౌరవ శాసనసభ్యులు ఇన్‌వాల్వ్ అయి నందువల్ల నోటీసు లేకుండా జీరో అవర్‌లో ప్రస్తావించడం ఆ గౌరవ సభ్యునికి అన్యాయం

[illegible] నిబంధనల ప్రకారం [illegible] నేను [illegible] మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- I have categorically told that I will not give more than three minutes time.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఆ శాసనసభ్యునిని 15 రోజులు జైలులో కూడా పెట్టారు.....

(అంతరాయం)

Mr. Speaker:- You give notice, if you want to discuss it.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ కోదండరెడ్డిగారు మరో గౌరవ సభ్యులు శ్రీ రాజమల్లుగారు సభలో లేని సమయంలో ఆ అంశాన్ని లేవనెత్తారు. ఆ జరిగిన సంఘటనపై అరెస్టు కూడా చేయడం జరిగింది.

(అంతరాయం)

గతంలో ఎస్.టి.ఆర్. థియేటర్లను మీ శాసనసభ్యులు శ్రీ సి. సుధీర్‌కుమార్, శ్రీ ముకేష్‌లు తగలబెడితే మీ ప్రభుత్వం వారిని అరెస్టు చేయలేదు. ఒకసారి గుర్తు చేసుకోండి. అప్పుడు మేమేం చేశారని అడుగుతున్నాను. ఇప్పుడు నీతులు చెబుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జరిగిన సంఘటన మీద ఎంక్వయిరీ వేయించమనండి సర్.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మీ రూలింగ్ ఇవ్వరా? I am insisting a ruling on my Point of Order. దయచేసి మీరు రూలింగ్ ఇవ్వాలి.

(అంతరాయం)

Mr. Speaker:- You please give notice, if at all you want to discuss it.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దయచేసి వినాలి. కంక్లూడ్ చేస్తున్నాను. శ్రీ అశోకగజపతి రాజుగారు నోటీసు ఇవ్వకుండా పేర్లతో అభియోగం చేసిన సందర్భాలున్నాయి. కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన విషయంలో గాని, పార్వతీపురంలో జరిగిన సంఘటన విషయంలో గాని....

(అంతరాయం)

Mr. Speaker:- How can you raise an issue against a Member when he is not present in the house?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఘటనపై ముఖ్యమంత్రి ఎంక్వయిరీ వేయించండి. నేరస్థులను వెంటనే అరెస్టు చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ కోదండరెడ్డిగారంటే నాకు ఎంతో గౌరవం. ఎందుకంటే వారు ఎంతో సీనియర్ సభ్యులు. వారు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారు. గౌరవ శాసనసభ్యులు సభలో లేనప్పుడు కూడా వారు ఈ అంశాన్ని లేవనెత్తారు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గ్రామంలోకి పోయి స్త్రీలు తీసుకొని స్వైర విహారం చేశారు.

(అంతరాయం)

10.50 ఉ. Even Collector enquired into the incident.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ కోదండరెడ్డిగారు గౌరవ శాసనసభ్యులు ఇక్కడ లేనప్పుడు ఆ అంశాన్ని లేవనెత్తారు. ఆ విషయం గురించి అన్ని పార్టీల నాయకులకు తెలుసు. వారు చెప్పినట్లుగా ఆ శాసనసభ్యుడిని అరెస్టు చేసిన సంగతి కూడా తెలుసు. ఆ సంఘటనలో ఆ శాసనసభ్యుడి తప్పు లేకున్నా అరెస్టు చేశారని స్థానిక నాయకులు చెప్పడం జరిగింది. అధికారులు ఆయన మీద వచ్చిన ఆరోపణలను బట్టి ఆయన మీద చర్య తీసుకున్నాము. కాని గతంలో ఎన్.టి.ఆర్. థియేటర్లను తగులబెట్టిన మీ ఎం.ఎల్.ఏలను మీ ప్రభుత్వం అరెస్టు చేయలేదు.

(అంతరాయం)

Mr. Speaker:- This is Zero Hour. Please take your seat.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హోం మినిష్టర్‌గారు అలా మాట్లాడితే ఎలా? సార్. న్యాయ విచారణ జరిపించండి. జరిగిన సంఘటనపై ఒక కమీషన్‌ను వేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- యాక్షన్ తీసుకున్నాము. అరెస్టు చేశాము. మీలాగా మేము యాక్షన్ తీసుకోకుండా ఉండలేదు.

(అంతరాయం)

Mr. Speaker:- If you want to discuss it, you give notice, I will allow it.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఎస్.పి.గారు రిపోర్టు ఇచ్చారు. దానిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఓ.కె. మీరు నోటీసు ఇవ్వండి. మీరు డిస్కస్ చెయాలనుకుంటే నోటీసు యివ్వండి.

Sri K.R. Suresh Reddy:- Just we are bringing the incidents which took place on that day, to the notice of the Chair.

Mr. Speaker:- Please take your seat. Don't waste the time of the House.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్ అక్కడ ఆఫీసర్లు పనిచేసే పరిస్థితి లేదు సార్.

Mr. Speaker:- This is Zero Hour. You please give notice. I will allow it and if Government wants, it will reply.

(అంతరాయం)

శ్రీ పి. సారయ్య (పర్కాల్):- అధ్యక్షా, నియోజకవర్గం పరకాలలో ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజన్ను ఎత్తివేసి ప్రజలకు అన్యాయం చేశారు. ఏదో విధానాల పేరు మీద ఇలా తొలగించడం అన్యాయం. గతంలో ఆర్.డి.ఓ. కార్యాలయాన్ని కూడా ఏదో రాజకీయ కారణాలవల్ల తెలుగుదేశం ప్రభుత్వం ఎత్తివేసి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది. ఇప్పుడు ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజన్ను ఎత్తివేయడం వలన ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎం.పి.టి.సి. మెంబర్లు, జెడ్.పి.టి.సి. మెంబర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు కనీస అవసరమైన మంచినీటిని ప్రభుత్వం అందించలేని స్థితిలో ఉంది. కాబట్టి నా నియోజకవర్గ కేంద్రమైన పరకాలలో ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజన్ను తిరిగి ప్రారంభించాలని కోరుతున్నాము. అక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని మనవి చేస్తున్నాము. ఆ ప్రాంతం ఎంతో వెనుకబడిన, నక్సలైట్ల ప్రాబల్యం గల ప్రాంతం. కాబట్టి ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజను తిరిగి అక్కడే నెలకొల్పి రాబోయే వేసవి రోజులలో మంచినీటి సమస్యను తీర్చాలని కోరుతున్నాము.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ వ్యవస్థలో పనులను బట్టి పంచాయితీరాజ్ రెగ్యులర్ మరియు ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజన్లుగా విభజించడం జరిగింది. అయా డివిజన్లలో ఉన్న పని ప్రాముఖ్యతలను బట్టి ఈ విధంగా విభజించడం జరిగింది. గౌరవ సభ్యులు చేసిన మనవిని పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, మిర్యాలగూడ అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులోకి మినుములు తదితర ధాన్యం అమ్మడానికి తీసుకువచ్చే రైతులకు మార్కెట్ యార్డు అధికారులు, కమీషన్‌దారులు, వ్యాపారస్తులు కలిసి కుమ్మక్కయి, గిట్టుబాటు ధరలు లేకుండా చాల తక్కువ ధరలకు కొనుగోలు చేయడం జరుగుతోంది. అసలు రైతులు సెకండ్ క్రాప్ వరిపంట లేనందువల్ల మినుములు వేసుకొని కొంతయినా తమ రాబడిని పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్ముకుందామని వస్తే అక్కడి వ్యాపారస్తులు, మార్కెట్ అధికారులు వారికి గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా నామమాత్రపు ధరలకే కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అందువల్ల రైతులు అక్కడి మార్కెట్ అధికారులు, కమీషన్‌దారులు, వ్యాపారస్తులు తమకు గిట్టుబాటు ధరలు లభించకుండా అడ్డుపడుతున్నందుకు తమకు జరుగుతున్న అన్యాయానికి నిరసన తెలియచేస్తున్నారు.

11.00 ఉ. అందుకని మార్కెటింగ్ మంత్రిగారిని కోరేది ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మార్కెట్‌లో జరుగుతున్న అవకతవకలు, తరువాత గిట్టుబాటు ధర రాకుండా చేసే వ్యాపారస్తులపై మరియు అధికారులపై చర్యతీసుకోడానికి ప్రయత్నం చేసి ఆ రైతులకు న్యాయమైన ధర వచ్చే విధంగా కావలసిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు, వారికి న్యాయం జరిగేటట్లు అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకొంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దేశానికి స్వాతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయింది. స్వర్ణ జయంతి ఉత్సవాలు జరుపుకొంటున్నాము. కానీ ఈ రోజు వరకు కూడా 'రోటీ కపడా అవుర్ మకాన్' అంటే 'తినడానికి తిండి లేక, వుండడానికి ఇల్లు లేక, కట్టుకోడానికి గుడ్డ' లేక ఈ దేశంలో ఎంతోమంది అభాగ్యులు వున్నారు. దీనికంతటికీ కారణం దేశ జనాభా పెరగడమనేది మనందరికీ తెలుసు. అందుచేత కుటుంబ నియంత్రణ పాటించవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఒకనాడు ఇదే కుటుంబ నియంత్రణ పథకంలో ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు అని ఇప్పుడు ఒక్కరే లేక ఇద్దరు అని, ప్రస్తుతం ఒక్కరే వుంటే బాగుంటుందని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భాన మన ముఖ్య మంత్రిగారు పాల్గొని ఈ కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ఒక కమిటీని ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఆరు నెలల క్రితం స్టేట్ కమిటీ ఫర్ పాపులేషన్ స్టెబిలైజేషన్ అనే కమిటీని ఏర్పరచడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వుంటే కూడా ఆ కమిటీ ఇంతవరకు కూడా పని చేయలేకపోతున్నది. అందుచేత ఇవాళ కుటుంబ నియంత్రణను అమలుపరచడానికి 10 శాతం ఈ బడ్జెట్‌లో ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ముఖ్యమంత్రిగారు, ఆరోగ్య శాఖామాత్యులు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఈ కమిటీని ఏర్పాటుచేయడానికి ఒక సమగ్రమైన బిల్లును తీసుకువస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు దేశ జనాభా 90 కోట్లకు పైన వున్నది. ఇది రాబోయే రెండు వేల సంవత్సరానికి వంద కోట్లకు పెరుగుతుంది. ఈనాడు ఒకటిన్నర సెకనుకు ఒక బిడ్డ పుడుతున్న పరిస్థితులలో కుటుంబ నియంత్రణను పాటించడానికి ఒక

కమిషన్ను ఏర్పాటుచేసి, సమగ్రమైన బిల్లు తీసుకువచ్చి దానిని పూర్తిగా అమలుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, భారత దేశంలో మొట్టమొదటిగా మన రాష్ట్రం లోపల స్టేట్ పాపులేషన్ పాలసీని ఏర్పరచుకోవడం జరిగింది. గత సంవత్సరంలో దీనికోసం 15 కోట్ల రూపాయలు సమకూర్చుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ప్రత్యేకమైన డ్రైవ్ తీసుకొని స్పెషల్ క్యాంపులు ఆర్గనైజ్ చేసి, 7 1/2 లక్షల ఆపరేషన్స్ కుగాను ఇప్పటికి దాదాపు 6 లక్షల ఆపరేషన్స్ చేయడం జరిగింది. కుటుంబ నియంత్రణ పథకంలో భారత దేశంలో మనం మూడవ స్థానంలో వున్నాము. ఇంకా ముందు ముందు కేరళ, మరియు తమిళనాడుకంటె ముందుకు వెళ్ళడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, ఈ ఇష్యూ చాలాసార్లు హౌస్లో రెయిజ్ చేశాను. 'దాయిరతుల్మారిఫ్'. ఇన్స్టిట్యూట్కు ముఖ్యమంత్రిగారు ఛైర్మన్గా ఉన్నారు. ఇది వంద సంవత్సరాలనుంచి వున్న ఇన్స్టిట్యూషన్. దీనిని రాష్ట్ర ప్రభుత్వం వారు నడుపుతున్నారు. ఈ ఇన్స్టిట్యూట్కు కేంద్ర ప్రభుత్వం నుండి ఎయిడ్ రావడం లేదు. అయిదు సంవత్సరాలనుంచి ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. It is famous not only in Andhra Pradesh but also in India. ఈ ఇన్స్టిట్యూట్లో అరబిక్, పర్షియన్, మరియు సంస్కృతం పుస్తకాలు వున్నాయి. వాటికి ట్రాన్స్లేషన్స్ కూడా వున్నాయి. అందులోని ఉద్యోగులు జీతం లేక ఇబ్బందులపాలవుతున్నారు. దీని గురించి ముఖ్యమంత్రిగారికి, ఫైనాన్స్మంత్రిగారికి ఇదే హౌస్లోనే రిటన్గా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విచారిస్తామని అన్నారు. ఇప్పటివరకు ఫైనాన్స్ లేక ఆ ఇన్స్టిట్యూషన్ క్లోజ్ అయ్యే పరిస్థితి వున్నది. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఫండ్స్ రిలీజ్ చేసి వాళ్ళ పరిస్థితిని మెరుగుపరచాలని కోరుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్గారు దీనిని సీరియస్గా తీసుకోవాలి. దీనికి ఫైనాన్స్ ప్రాబ్లం వున్నది.

**Sri P. Ashok Gajapathi Raju:-** I will get the matter looked into.

**Mr. Speaker:-** You take up with the Government of India.

**Sri Mohd. Amanullah Khan:-** Sir, this relates to the State Government. Central Aid....

**Mr. Speaker:-** You write a letter to the Minister concerned They will take it up.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మూడుసార్లు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్స్ ఇచ్చాను·

Sri P. Ashok Gajapathi Raju:- He has made a mention. I have made a note of it. We will look into it.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, this problem relates to the pollution caused by the oil mills, rice mills and dall mills which are at present coming up and which were already there in existence in the Old City. Numerous representations were submitted to the District Collector, Hyderabad, Pollution Control Board and the Municipal Corporation of Hyderabad for cancellation of their licences immediately. A Parliamentary Committee also visited the places where the factories are working and studied the pollution caused and the health hazards the people are facing in the surrounding areas of the factories. Speaker Sir, majority of the people who are living in the vicinity of these mills in the Bahadurpura area are suffering from problems of eye-burning and various other diseases. Many of the people are suffering from life-threatening diseases. A meeting was also called by the District Collector, Hyderabad, but no action is taken to shift the mills and rehabilitate the people. Let the factories move from the residential area. Every day in the morning we see black smoke and heaps of block dust falling down. The effluents are dumped in the residential area. The people there are suffering a lot on account of the pollution problem. I request the Government to take up the issue on priority basis and see that the factories are shifted from the residential area immediately.

శ్రీ ఎస్· రామకిషన్‌రావు:- నోటు వేసుకోవడం జరిగింది· దానిని తనిఖీ చేయించి ఒకవేళ ఇదే కండిషన్‌లో వుంటే క్లోజ్ చేయడానికి నోటీసు యిప్పిస్తాను·

11·10 ఉ· శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, సమాజంలో అనేక రకాల అన్యాయాలకు గురి కాబడిన, దిక్కులేని అనాథలుగా ఉన్న మహిళల కొరకు, శిశువుల కొరకు ఎన్·టి· రామారావుగారు మంచి ఉద్దేశ్యముతో ఆరోజు చాల

అనే యమహా మోటారు బైకును కూడా అక్కడ వదలివేసి పారిపోయిన విషయాన్ని హోం శాఖామాత్యులకు తెలియచేస్తున్నాను. అది కాలేజీ ప్రెమిసెస్‌లో ఉంది. హాస్టల్స్‌లో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. ఎన్ని సంవత్సరాలనుంచి ఈ విధంగా జరుగుతుందో చూడాలి. అక్కడ ఏడు గంటలకు విద్యార్థినీ విద్యార్థులు ఫెలిసిటేషన్ ఫంక్షన్‌కు నన్ను చీఫ్ గెస్టుగా ఆహ్వానించారు. విద్యార్థులు ఆ దుండగులను అరెస్టు చేయాలని, వారికి రక్షణ కల్పించమని పోలీసులను కోరితే వారిని కాలేజీలోకి పంపిన పరిస్థితి ఏర్పడింది. ఇదంతా క్లియర్‌గా పేపర్స్‌లో వేయడం జరిగింది. సి.ఎల్.పి. నాయకుడు పి. జనార్ధన్‌రెడ్డిగారి అన్న కొడుకులని చెప్పి కూడా పేపరుల్లో వేయడం జరిగింది. ఈస్టు గోదావరికి చెందిన ప్రశాంత్ అనే విద్యార్థి అడ్డం వెళితే అతనిని కూడా చితకబాదారు. ఈ విషయంలో దుండగులను అరెస్టు చేసి పూర్తిగా న్యాయవిచారణ జరిపించాలని హోం శాఖమాత్యులను కోరుతున్నాను. వాచ్‌మెన్‌ను, ప్రిన్సిపాల్‌ను విచక్షణా రహితంగా కొట్టారు....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్....

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మీరు చర్చకు అనుమతిచ్చినట్లయితే, ఇప్పుడు ఎక్కడికి పోతున్నామంటే, జీరో అవర్‌లో నోటీసు లేకుండా గౌరవ సభ్యులకు సంబంధించిన పుకార్లు కానీ కరపత్రాలు కానీ వాటిని ఆధారం చేసుకుని చర్చ మొదలుపెడితే, సంబంధిత మంత్రులు కూడా ఇంట్రెస్టు ఉంటే ఎజెండాలో లేని వాటిమీద కూడా మాట్లాడే పరిస్థితి వస్తుంది.

(అంతరాయం)

ఎజెండాలో లేదు. జీరో అవర్‌లో....

**Mr. Speaker:- Not agenda, I have received it.**

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- జీరో అవర్‌లో ఏమిటి ఇది? జీరో అవర్‌లో గౌరవ సభ్యులపై నోటీసు ఇచ్చి మాట్లాడవచ్చునా?

మిస్టర్ స్పీకర్:- ఎలిగేషన్ ఎవరిపైనా పెట్టాలనుకున్నప్పుడు నోటీసు ఇవ్వవలసింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అందుకని దానిని ఎజెండాలో పైన పెట్టండి, **not in the Zero Hour.**

మిస్టర్ స్పీకర్:- రూల్ 281 క్రింద నోటీసు ఇవ్వమని వుంది, ఇచ్చారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:- అలా ఇచ్చినప్పుడు దానికి వేరే సమయం కేటాయించండి. జీరో అవర్‌లో తీసుకోవడమేమిటి?

Mr. Speaker:- They are entitled to raise it in the Zero Hour. నోటీసు అంటే మామూలు డిస్కషన్‌కి నోటీసు కాదు. ఏ మెంబర్ మీదైనా ఎలిగేషన్స్ పెట్టాలనుకుంటే రూల్ 281 క్రింద ఇవ్వవచ్చు. అలా ఇవ్వాలి - వారు ఇచ్చారు. I have permitted. Only two minutes.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, as suggested by Sri Rajeswara Rao, Rule 281 requires a notice to be served whenever a Member wants to make an allegation against a particular Member. Sir, I will read out the rule position.

"Rule 281. No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned:

"Provided that the Speaker may at any time prohibit any Member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

11·20 ఉ. మీకు ఫుల్ డిస్క్రిషనరీ పవర్స్ వున్నాయి. I am not disputing it. There are three aspects involved in it. We are not disputing about the residuary powers. పర్టిక్యులర్‌గా ఫ్లోర్ లీడర్ మీద, అది కూడా ఫ్లోర్‌గాన్స్ ఇచ్చిన పాయింటు మీద, పేపర్‌లో వచ్చిన దానిమీద - శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారి మీద ఆరోపణ చేయడం ఎంత న్యాయసమ్మతమో ఆలోచించారా? Residuary powers are vested in the Hon'ble Speaker. If the Speaker is allowing the issue to be raised, then the Hon'ble Speaker must give opportunity to the Member also.

Mr. Speaker:- If any personal allegation is made against any Member, then he will be definitely given opportunity to react.

శ్రీ పి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, రూలు 281 ప్రకారం మేము నోటీసు ఇచ్చాము.

(ఇంటరప్షన్స్)

Sri Gade Venkat Reddy:- If the allegation is made against any Minister then a notice and opportunity to speak will be given to him. Similarly, it should be applied to the Member also. The Minister and the Member have got equal privileges so far as the House is concerned. That is the convention which we are following. Then why there is a deviation on this issue?

Mr. Speaker:- I will send the notice.

Sri Gade Venkat Reddy:- The notice must be served in advance.

Mr. Speaker:- That is not clear in the Rule. I am sending the notice to the Member.

Sri P. Ashok Gajapathi Raju:- During the Zero Hour, Sri M. Kodanda Reddy raised an issue which required prior notice and I have pointed out the same. There has to be an element of fair play. In that case the Member was not present for various reasons. But here the Member has an opportunity to rebut under Rule 284. So, I request you to give an opportunity to the Member to speak and let the Member be given opportunity if he so desires.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, జీరో అవర్‌లో మీరు నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- నోటీసు ఇవ్వండి? డిస్కషన్‌కు వస్తుంది.

శ్రీ సి. కృష్ణయాదవ్:- నాకు మీరు ఇచ్చిన జీరో అవర్ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిన అవసరం వుంది. 281 రూలు ప్రకారం నోటీసు ఇవ్వడం జరిగింది అధ్యక్షా. శ్రీ కోదండరెడ్డిగారు మాట్లాడేటప్పుడు ఇంతకుముందు ఈ శాసనసభలో రాజమల్లుగారి పేరు చెప్పారు. నోటీసు ఇవ్వకుండా, మీ దృష్టికి తెస్తూ, జీరో అవర్‌లో మాట్లాడారు. ఇప్పుడు నోటీసు యిచ్చి నా పరిధిలో మాట్లాడుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట):- వారు నోటీసు ఇవ్వకుండా ఎట్లా మాట్లాడారు?

శ్రీ సి. కృష్ణయాదవ్:- నిన్న జరిగిన సంఘటనలో 400 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో ప్రాణభయంతో వున్నారు. అక్కడ వున్న పరిస్థితులకు వ్యతిరేకంగా ఈ రోజు విద్యార్థినీ, విద్యార్థులు ఎజిటేషన్ చేస్తున్నారు. వీరందరు కూడా వెళ్ళి మాకు పోలీసు రక్షణ ఇవ్వాలంటే వారు వెళ్ళి సి.ఎల్.పి. నాయకుని ఇంటి ముందు రక్షణగా వున్నారు. ప్రశాంత్ అనే విద్యార్థి ఈస్టు గోదావరి జిల్లాకు చెందినవారు తీవ్రంగా గాయపడి, హాస్పిటల్‌లో వున్నారు. విద్యార్థినిలను కూడా కొట్టడం జరిగింది. లెక్చరర్లను, మెస్ స్టాఫ్‌ను కూడా కొట్టడం జరిగింది. భోజనం చేసే ప్లేట్స్‌ను అన్నిటిని ధ్వంసం చేసి భీభత్సం సృష్టించారు. ఇంత సృష్టించినా కూడా, దగ్గరలోనే పోలీసు స్టేషన్ వున్నా కూడా పోలీసులు ఎందుకు చర్య తీసుకోలేదు. వారిని ఎందుకు అరెస్టు చేయలేదు అని హోమ్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. బాధ్యులైన వారిని, గూండాలను వెంటనే అరెస్టు చేసి, విచారణ జరిపించాలని కోరుతున్నాను. అక్కడ విద్యార్థినీ, విద్యార్థులు వున్నారు. వారికి రక్షణ కల్పించాలి. అక్కడ కాలేజీ పరిస్థితి బాగా లేదు. దగ్గరలోనే పోలీసు ఔట్‌పోస్టు వుంది. పోలీసువారు వారిని రక్షించలేదు. రాత్రిపూట కాలేజీ ప్రిమిసెస్‌లోకి ఎందుకు వెళ్ళాలి? ఔట్ సైడర్స్ ఎందుకు వెళ్ళాలి? వాచ్‌మెన్ అడిగితే కొట్టడం జరిగింది. ప్రిన్సిపాల్‌గారు వచ్చి ఎందుకు కొడుతున్నారంటే, వారిని కూడా కొట్టడం జరిగింది. ఇంత దౌర్జన్యం చేయడంవల్ల జంటనగరాలలో వున్న కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు భయానక పరిస్థితిలో వున్నారు. ఎందుకు దుండగులను అరెస్టు చేయలేదు. పూర్తిగా విచారణ జరిపించాలని మీద్వారా హోం మినిస్టరుగారిని కోరుతున్నాను. వారి మోటారు బైక్ కూడా అక్కడే వుంది. ఎందుకు వారిని అరెస్టు చేయలేదు?

(ఇంటరప్షన్స్)

11.30 ఉ. వారి పేర్లు బయటపెట్టాలి? పూర్తిగా విచారణ జరిపించాలి? అక్కడ వున్న విద్యార్థినీ, విద్యార్థులకు రక్షణ కల్పించాలి? మెస్‌లో ప్లేట్స్ పగలగొట్టాయి; భయానక పరిస్థితి ఉంది. ప్రిన్సిపాల్‌గారు కూడా భయపడుతున్నారు. కాలేజీ పరిస్థితి బాగా లేదు. పూర్తిగా విచారణ జరిపించాలి. ఏ ఏ సెక్షన్స్ క్రింద బుక్ చేశారు? రాత్రిపూట కాలేజీ ప్రిమిసెస్‌లోకి వెళ్ళిన గూండాలు ఎవరు? అని హోం మినిస్టరుగారిని అడుగుతున్నాను. పూర్తిగా విచారణ జరిపించి విద్యార్థినీ, విద్యార్థులకు న్యాయం కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హౌసును ఆర్డర్‌లో పెట్టండి సార్?....

**Mr. Speaker:-** I cannot permit, please take your seats. If you want to discuss, you give notice under a different head. Then I can permit.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా శాసనసభ్యుల గురించి అడుగుతారా? వారిని కూర్చో మనండి?

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.... గివ్ ఛాన్స్.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అసలు వాస్తవాలు బయటకు వస్తాయని, నన్ను మాట్లాడ నీయడం లేదు. వారిని కూర్చోమనండి?

Mr. Speaker:- (Addressing the Treasury Benches) Please take your seats.....

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, నేను ముందు మాట్లాడాలి?

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- Whenever any personal allegation is made against a Member, then he should be given opportunity. But, it is not to make a counter-allegation.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 'గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు", ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయనే భయంతో ఉన్నారు. ఉన్న వాస్తవాలు చెప్ప నీయండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. కృష్ణయాదవ్:- పేపర్‌లో క్లియర్‌గా వచ్చింది. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారి అన్న కొడుకులు అని వచ్చింది సార్....

మిస్టర్ స్పీకర్:- చెప్పనీయండి?....

శ్రీ సి. కృష్ణయాదవ్:- పేపరు చూడండి......

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను కాదనడం లేదు. మా అన్న కొడుకే. ఈ పద్ధతి ఏది అయితే అవలంభిస్తున్నారో అది బాగాలేదు. శ్రీ రాజేశ్వరరావుగారు, శ్రీ పి. నాగేశ్వర రావుగారు, అక్కడ శ్రీ పి. అశోకగజపతిరాజుగారు మాట్లాడారు. మేము విన్నాం. వారు కూడా వినాలని కోరుతున్నాను. ఉన్న రూల్సును ఫాలో కావాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:- ఇంతకుముందు మా శాసనసభ్యుల పేర్లు చెప్పారు. ఇప్పుడు నోటీసు ఇచ్చారా సార్.

**Mr. Speaker:-** Please come to the subject.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీ కృష్ణయాదవ్‌గారు చెప్పినట్లు మా అన్న కొడుకులు ప్రొ గ్రౌండుకు వెళ్ళడం జరిగిందని చెప్పారు. నిన్న సాయంత్రం జరిగిన ఇన్సిడెంటు గురించి చెపుతున్నాను.

**Mr. Speaker:-** I don't allow any Member to substantiate the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిన్న సాయంత్రం ఏడున్నర గంటలకు మా అన్నగారి కొడుకు రఘుపతిరెడ్డి, వారి చెల్లెను తీసుకుని....

(ఇంటరప్షన్స్)

వినండి సార్. ఏ విచారణ అయినా చేయమనండి. వారి ప్రభుత్వం వుంది, దమ్ముంటే ఎంక్వయిరీ వేసుకోమనండి. మేము సిద్ధంగా వున్నాం. పిరికి పందలుగా చేయవద్దు. కృష్ణయాదవ్‌గారి తమ్ముళ్ళు కిడ్నాప్‌లు చేస్తున్నారు. ఎన్నో చేస్తున్నారు. అన్నీ బయట పడతాయి అని నన్ను చెప్పనీయడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— ఖండించండి గాని, ఎంటైర్ ఇష్యూ చెప్పవద్దు.... రిప్లయి ఇవ్వకూడదు. ప్రభుత్వం రిప్లయి ఇస్తుంది....

శ్రీ పి. నాగేశ్వరరావు:— చెప్పనీయండి సార్.

శ్రీ డి. నాగేందర్:— మేము ఎందుకు సార్? వారితో జవాబు చెప్పించుకోండి?

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:- What is meant by the personal explanation? You cannot narrate the entire issue.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మీద్వారా మనవిచేసేది ఏమిటంటే, నిన్న సాయంత్రం ఏడున్నర గంటలకు మా అన్నగారి కొడుకు రఘుపతిరెడ్డి అలాగే మా అన్న కూతురు రాజేశ్వరి అనే అమ్మాయిని (స్వంత చెల్లెను) తీసుకుని ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి గ్రౌండు లోకి కారు నేర్పుకోడానికి వెళ్లారు. దానికి కాంపౌండు వాల్ కూడా లేదు. పోలీస్ లీడర్ను వెళ్లి చూడమనండి? వారిని ఒకసారి పంపించండి? ఆ ఇన్సిడెంట్ గురించి కనుక్కోండి అని మీద్వారా మనవిచేస్తున్నాను. మా అన్నకొడుకు చెల్లెకు కారు నేర్పించాలనే ఉద్దేశ్యంతో అక్కడ గ్రౌండులోకి తీసుకెళ్లి నేర్పిస్తున్నాడు. అయితే, సార్, అక్కడ కృష్ణారావు, కబాడ్డి కోచ్ మరియు కొంతమంది బాండి, విస్కీ బాటిల్స్ పెట్టుకుని పెద్ద ఫంక్షన్ చేసు కుంటున్నారు....

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:- Janardhan Reddy garu, it is not correct. What is your personal explanation?**

శ్రీ పి. నాగేశ్వరరావు:— చెప్పనీయండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. కృష్ణయాదవ్:— పేపర్లో వచ్చింది సార్....

**Mr. Speaker:- Please take your seats.**

11.30 ఉ. (కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ సి. కృష్ణ యాదవ్:- అధ్యక్షా, వారు నోటీస్ ఇచ్చారా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కోదండరెడ్డిగారు చెప్పిన దానికి చెప్పుమనండి ధైర్యం ఉంటే, ధైర్యం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- చాలా ఆరోపణలు చేశారు. చెప్పనివ్వండి.

Mr. Speaker:- Whatever personal reference is there, he could give his reply to it. Don't prolong it.

శ్రీ డి. నాగేందర్:- వాస్తవాలను చెప్పనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా అన్న కుమారుడు తన స్వంత చెల్లెలిని తీసుకుని వెళ్ళాడు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజికి గోడ లేదు. ఓపెన్ ప్లే గ్రౌండ్. హైదరాబాదులో ఎక్కడ గ్రౌండ్ ఉంటే అక్కడ కారు డ్రైవింగ్ నేర్పిస్తారు. నేను కూడా అదే గ్రౌండ్‌లో నేర్చుకున్నాను. పుట్టి పెరిగిన బస్తీ. తన చెల్లెలిని తీసుకుని కారు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. ఫంక్షన్‌లో గల వారు 20 మంది ఆ అమ్మాయిని చూసి, వచ్చి, ఘెరావ్ చేసి, రఘుపతిరెడ్డి తల పగలకొట్టి, కారు అద్దాలు పగలకొట్టి .....

(అధికార పక్షం నుండి అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ....

Mr. Speaker:- He is narrating the story.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- పోలీస్ కోసం కూర్చున్నది కాదు. రూల్ 281 క్రింద "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned;

Provided that the Speaker may at any time "any time" means - నోటీసు ఇచ్చిన తరువాత, ఇవ్వక ముందో, మీ దృష్టికి వచ్చిన తరువాత ఇవ్వవచ్చు. చర్చ వచ్చిన తరువాత కాదు. prohibit any member from making such allegation if he is of the opinion" i.e. Speaker's opinion - that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation." Public interest is the crucial point. Derogatory is also the crucial point and the Speaker's decision is the last point. అవన్నీ అయిన తరువాతనే వారు కానీ వీరు కానీ చెప్పవచ్చు. అంతకు ముందు గౌరవ సభ్యులు ఇక్కడ నుంచి కరింనగర్ జిల్లా శాసనసభ్యుల గురించి పాయింట్అవుట్ చేశారు. ఆయన పేరు నోటీసు లేదు, స్పీకర్‌గారికి నోటీసు లేదు అంటే తమరు ఎంత ప్రయత్నం చేసినా వారు మాట్లాడారు. దానికి గౌరవ సభ్యులు నోటీస్‌ను ఇచ్చారు. మీరు చూశారు. దాని మీద చర్చ అంటున్నారు. నా అభిప్రాయం ప్రకారం ఇది ఎట్టి పరిస్థితిలోను పబ్లిక్ ఇంట్రెస్ట్‌కి సంబంధించినది కాదు. వ్యక్తులకు డెరోగేటరీ అయితే కావచ్చు.

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఏమీ లేదు. నేను ఇన్‌సిస్ట్ చేస్తున్నాను. ఇది వరకు జరిగింది కానీ ఇప్పుడు జరిగేది కానీ రూల్ 281 స్పిరిట్‌కి పూర్తిగా భిన్నం. దీనికి అవకాశం ఇస్తే, ప్రతిరోజు జీరో అవర్‌లో ఎలిగేషన్ పెట్టుకుని, తగాదాలు పెట్టుకుని, తీవ్రంగా చర్చించుకుని, సభ యొక్క విలువయిన సమయాన్ని ప్రక్కదారి పట్టించి, సభా గౌరవాన్ని దెబ్బ తీయడం జరుగుతుంది. తమరు శక్తిసామర్థ్యం గల వారు. కన్ను తెరవండి. మూడవ కన్ను తెరవండి. శాసన సభ గౌరవాన్ని కాపాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పవలసింది. గవర్నమెంట్ చెబుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గవర్నమెంట్ చెబుతుంది. వేరే వారు గంట సేపు ఉపన్యాసం ఇస్తే ఫరవాలేదు. నేను రిపీట్ చెయ్యడం లేదు. వినండి. నేను చెప్పేది. తన వెహికల్‌ని తీసుకుని కారు నేర్పిస్తుంటే 20 మంది వచ్చి కారు పోకుండ అడ్డం పెట్టి, తల పగలకొట్టి, అద్దాలు పగలకొట్టినప్పుడు, ఇంటికి వచ్చిన తరువాత కొందరు అడగడం జరిగింది. అడగడానికి పోతే, అంతలోనే పోలీసు వారు వచ్చి .... వినండి సర్.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- How can you say so? మీ గురించి ఏమీ లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్:- ఐయాం వెరీ క్లియర్. మీ గురించి ప్రత్యేకంగా మాట్లాడి ఉంటే దాని గురించి చెప్పాలి. మొత్తం స్టోరీ అంతా మీరు చెప్పడం ఏమిటి? How can you say the entire story?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం. అక్కడకు పోయిన తరువాత, పోలీసు వారు వెళ్ళారు. తరువాత మేము వెళ్ళడం జరిగింది. వారి తరఫున వారు ఎవరూ హాస్పటల్‌లో అడ్మిట్ కాలేదు. రఘుపతిరెడ్డిని హాస్పటల్‌లో అడ్మిట్ చేయడం జరిగింది. అధ్యక్షా, నా మైక్ కట్ అయింది. మైక్ ఇవ్వండి. ఈ రకంగా చేస్తే ఎట్లా? ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఐ యాం సారీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రెండు నిమిషాలు ఇవ్వండి సర్.

Mr. Speaker:- I can't help. It is not for discussion. How can you narrate a story? You are all senior Members. Explanation has to be given by the Government and not by you.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

What is your point?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎన్నిసార్లు ఎంతమందికి ఇవ్వలేదు అవకాశం? ఒక్క నిమిషం ఇవ్వండి. మైక్ ఇస్తున్నారు. ఆపేస్తున్నారు. సర్, సర్ ... అదయిన తరువాత పోలీస్ స్టేషన్‌కు వెంటనే వెళ్ళడం జరిగింది. గాంధీ హాస్పటల్‌లో అడ్మిట్ చేయాలని చెబితే చేశాము. తల పగిలింది, ఫ్రాక్చర్ అయింది, గాంధీ హాస్పటల్‌లో అడ్మిట్ కావాలని చెప్పడం జరిగింది. అడ్మిట్ అయినారు. వాళ్ళు వాళ్ళు ఇద్దరు అడ్మిట్ అయ్యారని చెప్పడం అవాస్తవం. ఈ రోజున స్వంత పెళ్ళాలని తీసుకుని పెడితే అది కూడా సి.ఎల్.పి. లీడర్ అన్న కొడుకుకు ఈ రకంగా జరిగితే, రక్షణ లేకపోతే ఏమనాలి? మీరే చెప్పాలి. వారు వచ్చి ఎటాక్ చెయ్యడానికి ప్రయత్నం చేసి, వారా హింస పెట్టడానికి ప్రయత్నం చేస్తే ఏం న్యాయం? గవర్నమెంట్ వారిదే. దీని మీద ఎంక్వయిర్ వెయ్యమనండి. ఏ ఎంక్వయిరీ కయినా మేము సిద్ధంగా ఉన్నాము. అవాస్తవాలు చెప్పారు. వాళ్ళు హాస్పటల్‌లో అడ్మిట్ అయినారనేది అవాస్తవం. ఎంక్వయిర్ వెయ్యాలనుకుంటే వెయ్యమనండి. చాలా ఉన్నాయి కిడ్నాపులు చేశారు. చేసిన వారు ఎవరు? హైదరాబాదులో ఎన్నో దందాలు ఉన్నాయి సమయం వస్తే బయట పెడతాము. చెయ్యమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో రాత్రి జరిగిన సంఘటనను కృష్ణ యాదవ్‌గారు రెయిజ్ చేశారు. సుమారు రాత్రి 8 గంటలకు రఘుపతి రెడ్డి సన్ ఆఫ్ పురుషోత్తమ రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలోకి ఎంటర్ అవుతుంటే వాచ్‌మ్యాన్ ఆపారు. లోపలకు పోరాదని అన్నారు. ఫంక్షన్ జరుగుతోంది. ఫేర్‌వెల్ పార్టీ ఉంది. కోచ్ కిషన్ రావు విదేశాలకు వెడుతున్న సందర్భంగా పార్టీ జరుగుతోంది. ఇద్దరు వ్యక్తులు అమ్మాయితో పాటు వచ్చారు. వెళ్ళరాదని అంటే, ఘర్షణ జరిగింది. రఘుపతి రెడ్డి వెనక్కి వెళ్ళి ఎనిమిది మందిని తీసుకురావడం జరిగింది. ఒక మారుతీ కారు ఒక మోటార్ స్కైకిల్ పై వచ్చి అక్కడ స్టూడెంట్స్ మీద ఎటాక్ చేశారు.

11.50 ఉ. అక్కడ గరల్స్ హాస్టల్, బాయిస్ హాస్టల్ ఉన్నాయి. కాలేజీ ఇవన్నీ కూడా ఉన్నాయి. ఆ అటాక్ చేసిన సందర్భంలో కొంత పర్నిచర్ కూడా డ్యామేజ్ అయింది. గరల్స్ హాస్టల్ కిటికీ అద్దాలను పగుల గొట్టడం జరిగింది. ఇవన్నీ జరిగిన సందర్భంలో వెంటనే పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. వెంటనే అరెస్టు చేయడం, మోటారు స్కైకిల్ సీజ్ చేయడం జరిగింది. మారుతీ కారు దొరకలేదు. దానిని కూడా సీజ్ చేయవలసిన అవసరం ఉంది. రఘుపతిరెడ్డి, ఇంకో స్టూడెంట్, వాచ్‌మన్ హాస్పిటల్‌లో ఉన్నారు. తప్పకుండా నిందితుల మీద తగు చర్య తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హోం మినిస్టర్‌గారిని వాస్తవాలు చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గరల్స్ హాస్టల్, బాయస్ హాస్టల్, కాలేజీ ఇవన్నీ ఉన్నాయి. కాలేజీకి కారులో వెళ్ళవలసిన అవసరం ఏముంది? పర్మిషన్ లేకుండా ఎలా వెళతారు. ఏ అధికారంతో కారులో కాలేజీకి వెళ్ళారు? అలా వారు వెళ్ళడం తప్పు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. మనం చాలా ఇంపార్టెంట్ విషయం డిస్కస్ చేయవలసి ఉంది. కూర్చోండి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కరువు తీవ్రతకు సంబంధించిన విషయం. జిల్లాలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఒక దశాబ్ద కాలంగా లేని పరిస్థితి ఈ రోజు చిత్తూరు జిల్లాలో ఉంది. ఇది మార్చి నెల. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తీవ్రమైన మంచి నీటి ఎద్దడి, కరువు పరిస్థితులుంటాయి. ఇప్పటికే జిల్లాలో 300 నుంచి 400 అడుగుల వరకు వేసిన బోర్స్ ఎండిపోయాయి. త్రాగు నీటికి ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 లక్షలు మంజూరు చేశారు. ఇంకా ఈ జిల్లాకు నిధులు పెద్ద మొత్తంలో కేటాయించి ఈ కరువు విషయంలో స్పందించవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఈ సంవత్సరం జిల్లాలో వేరుశనగ టమాటా పంట పోయింది. పశువులను బెంగుళూరు, మద్రాసు వంటి పట్టణాలకు వధ్యశాలలకు ఆ జిల్లా నుంచి తరలిస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వం కూడా నీటి తీరువా విషయంలో ఈ సంవత్సరం మాత్రం బకాయిలు స్టాప్ చేశారు. ఇంతకు ముందు ఉన్న బకాయిలు ఖచ్చితంగా కట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నాయి. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదివరకు రైతులు కట్టవలసిన నీటి తీరువా బకాయిలు వసూలు చేయడాన్ని వాయిదా వేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఈ రోజు బ్యాంకులలో పరిస్థితి ఎలా ఉందంటే బంగారం తాకట్టు పెట్టుకుని లోన్స్ ఇవ్వమంటే కూడా నిరాకరిస్తున్నారు. క్రాప్ లోన్స్ కొరకు రైతులు పదే పదే బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉంది. బ్యాంకు మేనేజర్లకు మీరు స్పష్టమైన ఆదేశాలిచ్చి క్రాప్ లోన్స్, గోల్డు లోన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అన్ని మండలాలలోను కరువు చాలా తీవ్రంగా ఉంది. మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరువు సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంటుందో మిగతా మండలాల్లో కూడా అదే విధంగా చర్య తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మేజర్, మీడియం ప్రాజెక్టులు ఎక్కువగా లేవు కాబట్టి గాలేరు నగరి, హంద్రీ నీవాలకు ఎక్కువ డబ్బు కేటాయించి వాటిని మొదలు పెట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఇక్కడ చెరువులకు మెయిన్‌టెనెన్స్ లేనందున సిల్టు ఎక్కువగా వుంది. కాబట్టి చెరువులకు తగిన డబ్బు కేటాయించి మరమత్తులు చేయించాలని కోరుతున్నాను.

**శ్రీ టి. దేవేందర్ గౌడ్:**– గౌరవ శాసనసభ్యులు చిత్తూరు జిల్లాలో కరువు పరిస్థితి గురించి వివరించారు. మీ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేయదలచుకున్నాను. మొన్ననే మంచినీటి కోసం రూ. 50 లక్షలు ఆ జిల్లాకు రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా ఏదయినా పరే ముఖ్యంగా త్రాగునీటి కోసం ఎలాంటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఇంకా అదనంగా ప్రభుత్వం నిధులను ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. వారు ఇంకా చాలా విషయాలు మెన్షన్ చేశారు. అవన్నీ నోట్ చేసుకున్నాను. వాటిపైన తగు విధంగా చర్య తీసుకుంటాము.

## 53వ నియమము క్రింద ప్రతిపాదన
## గవర్నరుగారి ప్రసంగ సమయంలో ఆచారాలను ఉల్లంఘించిన సభ్యులను మందలించుట గురించి (ప్రతిపాదించబడినది)

**Sri M. Yethiraja Rao:**- Sir, I beg to move:

"That this House resolves to reprimand the Members who grossly and wilfully violated the Parliamentary practices

by abusing the solemn and formal act under the Constitution of India resulting in marring the dignity and decorum of the address of His Excellency the Governor of Andhra Pradesh to the Andhra Pradesh Legislative Assembly on 16-3-1998."

Mr. Speaker:- Motion moved.

Now discussion on the farmer's issue with particular reference to suicides by Cotton Growers.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, డిస్కషన్ చేసే ముందు నేను ఒక సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నోట్ ఇస్తామన్నారు. ఇవ్వలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇచ్చాము.

Mr. Speaker:- We will distribute.

## సంతాప తీర్మానము

## రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యల గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, సంతాప తీర్మానం ఈ క్రింది విధంగా ప్రతిపాదిస్తున్నాను.

"రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యలకు ఈ సభ తమ తీవ్ర సంతాపాన్ని దుఖంలో ఉన్న రైతు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది." నేను అందుకే ముందుగా సంతాపంతో స్టార్ట్ చేస్తున్నాను. అదేవిధంగా ఈ సందర్భంగా ఎవరైతే చనిపోయిన రైతులున్నారో వారికి ఆత్మ శాంతి కోసం సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించవలసినదిగా మిమ్మలను కోరుతున్నాను."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యలకు ఈ సభ తమ తీవ్ర సంతాపాన్ని దు:ఖంలో ఉన్న రైతు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. నేను అందుకే ముందుగా సంతాపంతో స్టార్ట్ చేస్తున్నాను. అదేవిధంగా ఈ సందర్భంగా ఎవరైతే చనిపోయిన రైతులున్నారో వారికి ఆత్మ శాంతి కోసం సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించవలసినదిగా మిమ్మలను కోరుతున్నాను."

The motion was adopted Nem Con all Members Standing.

### ప్రభుత్వ తీర్మానము
### ప్రత్తి, మిరప మొదలైన పంటలను కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకంలో చేర్చుట గురించి

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

"That this House very strongly recommends the inclusion of commercial crops eg., cotton, chillies, tobacco, sugarcane turmeric and mests in the Crop Insurance Scheme of Government of India in view of the frequent severe losses suffered by the farmers due to natural calamities like drought, cyclones floods, pest attacks etc., leading to distress situation to the farmers of this State".

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆదే మాదిరిగా దీనిలో ఒక ఎమెండ్‌మెంట్ కూడా ఉంది: ఒక్క మహబూబ్‌నగర్ జిల్లా, ప్రకాశం జిల్లాలలో మాత్రం విలేజీని ఒక యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్స్యూరెన్స్ ఇస్తున్నారు. రాష్ట్రం మొత్తం కూడా విలేజీని యూనిట్‌గా తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం. అది కూడా డిస్కస్ చేయాలని కోరుతున్నాను.

### లఘు చర్చ
### రైతుల సమస్యలు, ప్రత్యేకించి ప్రత్తి రైతుల ఆత్మహత్యల గురించి

12.00 మ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నిన్న మా పార్టీ తరఫున రాష్ట్రంలో ప్రత్తి పండిస్తున్న రైతులు కానివ్వండి,కంది పండిస్తున్న రైతులు కానివ్వండి. మిర్చి పండిస్తున్న రైతులు కానివ్వండి, రాష్ట్రంలోని అనేకమంది రైతులు ఆత్మహత్యలకు గురిఅయిన విషయాన్ని శాసనసభలో ప్రస్తావనకు తీసుకురావలసిందిగా కోరడం జరిగింది. శాసనసభ బయట కూడా చాలా సందర్భాల్లో ఈ అంశాన్ని ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అనేక సందర్భాల్లో కోరడం జరిగింది. నిన్న మా పార్టీ పక్షాన వాయిదా తీర్మానాన్ని యిచ్చి వెంటనే దాన్ని చర్చకు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ రోజు తమరు దయతో ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు అన్నారు ప్రభుత్వం దగ్గర వున్న వివరాలను అందజేస్తాము అని. కానీ తమరు చర్చ కొనసాగించవలసిందిగా మమ్ములను ఆదేశించిన తరువాతనే కాగితాలు మా చేతికి వచ్చాయి. ఇప్పటికిప్పుడు చదివే అవకాశం మాకు లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, హౌస్ కమెన్స్ కాగానే సమాచారం యిచ్చాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- కూర్చోవయ్యా. ఇప్పటికిప్పుడు తమరి సమక్షంలోనే కదా కాగితాలు పంచింది.

Mr. Speaker:- Just now, I received. I will send it to you. It is only resolution to include commercial crops under the Crop Insurance Scheme.

శ్రీ ఎం. కోదండిరెడ్డి:- మా దగ్గర వుండే సమాచారం మాకు వుంది. ఆ ప్రకారం ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాము. గతంలో చెప్పాము. ఇప్పుడు కూడా చెబుతున్నాం. విద్యాధరరావుగారు చాలా తొందరపడుతున్నారు. నిజంగా కనుక వారికి కడుపునొప్పి వుండి వుంటే, బాధ్యత వుండి వుంటే వ్యవసాయ శాఖమంత్రిగా పర్యటించవలసి ఉంది. కానీ వారు ప్రక్క గ్రామానికి కూడా వెళ్ళలేదు. ఏమి జరుగుతోందనేది విచారణ చేసే ప్రయత్నం కూడా చేయలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. వ్యవసాయ శాఖామంత్రిగా అంత ఘోరం జరుగుతూ వుంటే, ఆయా జిల్లాలకు వెళ్ళి ఏమి జరుగుతోందో, ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచన చేయవలసిన అవసం వారికి లేదా? కొన్ని విషయాల్లో రైతు సంఘాలను అభినందించక తప్పదు. ప్రభుత్వానికంటే ఎక్కువగా చాలా సమర్థవంతంగా రైతుల విషయంలో వారు చాలా సమాచారం సేకరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘాల వారి లెక్కల ప్రకారం రైతు పేరు మండలం, గ్రామం, వేసిన పంట, మరణానికి కారణాలు మొదలైన వివరాలున్నాయి. ప్రభుత్వం దగ్గర సమాచారం లేకపోతే మేము యిస్తాము. వారు సేకరించిన సమాచారం ప్రకారం, మాకు అందిన సమాచారం ప్రకారం ఈ రిపోర్టును తయారుచేసే నాటికి 242 మంది రైతులు ఆత్మహత్యలకు గురి అయిన విషయం నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మాత్రం 149 మంది మరణించినట్లు చెబుతోంది. ఈ రాష్ట్రంలో చాలాసార్లు తీవ్రమైన కరువు వచ్చింది. రైతులను ఆదుకోవలసిన అవసరం వుందని యిదే శాసనసభలో పలుమార్లు ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా, ఎన్నిసార్లు మనవి చేసుకున్నా, పత్తి రైతుల విషయంలో కానివ్వండి, మరొక రకం పంట పండించుకునే రైతుల విషయంలో కానివ్వండి, వారిని ఆదుకోకపోగా వారికి సరియగు సలహాలు, గైడెన్స్ కూడా యివ్వడం లేదు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాలసీ ఏమిటనేది చెప్పకపోవడం వల్ల, తాము ఏమి చేయబోయేది చెప్పకపోవడం వల్ల "రైతుల అప్పుల విషయంలో ఫలానా నిర్ణయం తీసుకున్నాము. అప్పులను గురించి బాధపడకండి" అనే మాట ప్రభుత్వం ఎప్పుడూ చెప్పక పోవడం వల్ల కొన్ని అనర్థాలు జరుగుతున్నాయి. అప్పుల విషయంలో బాధపడకండి అనే మాట ప్రభుత్వం ఎప్పుడూ ధైర్యంగా రైతులకు చెప్పిన పాపాన పోలేదు.

(అంతరాయం)

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయం మేరకు, నేను జీవన్‌రెడ్డిగారు వరంగల్ జిల్లాకు వెళ్ళాము. వాస్తవాలు ఏమిటనేది తెలుసుకోవడానికి ప్రయత్నం చేశాము. కొన్ని గ్రామాలకు వెళ్ళి పత్తి పండించే రైతులతో మాట్లాడి విషయ సేకరణ చేసిన తరువాత, మాకు చాలా బాధగా, కష్టంగా అనిపించి వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాము. మీరు ఏమి నిర్ణయం తీసుకోబోతున్నారు? ప్రభుత్వం నుండి ఏమి ఆదేశాలు వచ్చాయి అని మేము అడిగితే ఆయన తమకు అప్పటివరకు ఏమీ ఆదేశాలు రానట్లుగా తెలిపారు. అంతే కాకుండా తాము జన్మభూమి కార్యక్రమంలో నిమగ్నమై వున్నట్లుగా కూడా తెలిపారు. ముఖ్యమంత్రిగారు కూడా హౌస్‌లోనే వున్నారు. వారు రైతుల విషయంలో, రైతులకు సలహా యిచ్చే విషయంలో అన్ని జిల్లాలకు హెలికాప్టర్స్‌లో తిరిగారు. కర్షక విజ్ఞాన పరిషత్తుల పేరుతో వారు అప్పట్లో పర్యటన చేసిన దాని ఫలితాలు ఏమిటనేది మన కళ్ళ ముందు కనబడుతూ వుంది. ముఖ్యమంత్రి స్వయంగా కర్షక విజ్ఞాన పరిషత్తుల పేరుతో వందల కోట్ల రూపాయలను దుబారాగా ఖర్చు చేసి ప్రతి జిల్లాలోను సమావేశాలు పెట్టి, బ్రోచర్స్ పంచి, కరపత్రాలు పంచి డబ్బును దుర్వినియోగం చేయడం జరిగింది. అయినప్పటికీ ఆ ఫలితాలు ఎక్కడా రైతులకు అందలేదనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. నిజంగా దూరదృష్టి వుంటే, రైతులను మనస్ఫూర్తిగా ఆదుకోవాలనే ఆలోచన వారికి వుంటే యింత ఘోరకలి జరిగి వుండేది కాదనేది నా బాధ. ఒక మాట మనవిచేస్తున్నాను. ఏ నివేదిక చూసినా, ఏ నోట విన్నా – రైతు సంఘాలు కానివ్వండి రాజకీయ పార్టీలు కానివ్వండి, స్వచ్ఛంద సంస్థలు కానివ్వండి, రిజర్వ్ బ్యాంకు కానివ్వండి, లేదా విదేశాలలో వున్న వారు కానీయండి – రైతులు అప్పుల బాధతో కృంగి పోతున్నట్లుగా తెలుస్తూ వుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక చీడపీడలతో నానా విధాలుగా పంట నష్టపడి రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం నిర్ధారణ అయింది.

12-10 మ.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇందులో అభిప్రాయబేధం లేదు. కొన్ని సందర్భాలలో మంత్రిగారు అది కారణం కాదని అనడం జరిగింది. వారికి నిజంగా ధైర్యం, సాహసం వుంటే ఆ జిల్లాలకు వెళ్ళి, ఆనాడు ఏ విధంగా కర్షక విజ్ఞాన పరిషత్తుల పేరుతో ప్రచారాలు చేసుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకొని ప్రచారం చేసుకున్నారో అదేవిధంగా ఈ సందర్భంలో కూడా వారి వద్దకు వెళ్ళి వారికి ధైర్యం కలిగించి వుంటే యింతమంది చనిపోయి వుండేవారు కాదనే మాట స్పష్టం అవుతుంది. అధ్యక్షా, ఈ ప్రభుత్వం, ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులపైన అధిక భారం వేయడం జరిగింది. కరెంట్ ఛార్జీప్ పెంచడం కానివ్వండి, నీటి తీరువా పెంచడం కానివ్వండి, ట్రాన్స్‌ఫార్మర్స్‌ను మీరే మీరే కొనండని చెప్పడం కానివ్వండి ప్రత్యేక్షంగా, పరోక్షంగా విపరీతంగా భారం వేయడం వల్ల రైతు కృంగిపోవడం జరిగింది. రైతులకు విత్తనాలు కానివ్వండి, పెస్టిసైడ్స్ కానివ్వండి, ఎరువుల ధరలు కానివ్వండి విపరీతంగా పెంచడం జరిగింది. యస్.వి. సుబ్బా రెడ్డిగారు వ్యవసాయ శాఖమంత్రిగా వుండగా ఒక పంటకాలంలోనే రెండుసార్లు ఎరువుల ధరలు పెంచి, రైతులపై విపరీతమైన భారం వేసి, రైతులు కృంగిపోయే విధంగా చేసిన

సందర్భాలు వున్నాయి. గతంలో [illegible]గారికి మనవి చేశాము. కేంద్రంతో మాట్లాడండి. రైతులు నానా యిబ్బందులు పడుతున్నారు. కోస్తా ప్రాంతంలో పంటలు వరదలవల్ల కొట్టుకుపోయాయి. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో విపరీతమైన కరువు వచ్చింది. వీటి ప్రభావం రైతుపైన పడుతోంది. మీరు కేంద్రంతో మాట్లాడండి. అని మనవి చేశాము. వారు శాసనసభలో ఒక తీర్మానం చేస్తాము అని చెప్పి ఆ తీర్మానం కూడా చేయలేదు. ప్రభుత్వం ఈ విషయాలన్నింటినీ ఆలోచన చేసి రైతు సోదరులకు అభయం యిచ్చి వుంటే బాగుండేది. 'మేము అధికారానికి వచ్చిన తరువాత ఏదయితే పన్నుల భారం రైతుల పైన వేశామో వాటిని ఉపసంహరించుకుంటాము. రైతులు బ్యాంకుల ద్వారా చేసిన అప్పులను మాఫీ చేస్తాము. కొత్తగా రుణాలు యిస్తాము. ఇతర అప్పుల విషయంలో ఆలోచన చేస్తాము' అనే హామీ, నమ్మకం రైతులకు యిచ్చివుంటే ఈ యొక్క 245 మంది రైతులు చనిపోయి వుండేవారు కాదు. ఇదంతా ప్రభుత్వ నిర్లక్ష్యమని ప్రభుత్వానికి దూరాలోచన లేకపోవడమనీ నేను భావిస్తున్నాను. సియల్‌పి పక్షాన మేము చతురానన్ మిశ్రగారిని యిక్కడకు రమ్మని కోరాము. 'అయ్యా గ్రామాలలో పర్యటన చేయండి. కరువు పరిస్థితులను చూడండి. రైతులను ఆదుకోండి' అని కోరాము. రూ.500 కోట్లు యివ్వవలసిందిగా మేము రిప్రజెంటేషన్ ద్వారా కోరాము. దీన్ని ప్రకృతి వైపరీత్యంగా గుర్తించవలసిందిగా కూడా కోరడం జరిగింది. చతురానన్ మిశ్రాగారు వున్న గెస్ట్ హౌస్‌కు మేము డెలిగేషన్ వెడితే వారు ఒక మాట అన్నారు. 'మీరు భయపడకండి. ఆంధ్రరాష్ట్రంలో ఈ రకమైన చావులు సంభవిస్తే ప్రభుత్వ బాధ్యత క్రింద మేము చూసుకుంటాము. దాని విషయంలో గట్టి చర్యలు తీసుకుంటాము' అని వారు చెప్పిన సంగతి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రజలలో వున్న అనుమానాలను దూరం చేయడానికి చనిపోయిన వారి విషయంలో ప్రభుత్వం ధన సహాయం, కేంద్ర ప్రభుత్వ సహాయం సక్రమంగా అందించడానికి చూసుకుంటే బాగుంటుంది. మండల స్థాయిలో అఖిల పక్ష కమిటీలను వేసి రైతాంగానికి ఊరట కలిగించవలసిందిగా వారిని కోరాము. కానీ ఏమి జరిగింది? రూ. 42 కోట్లు కేంద్ర ప్రభుత్వం యిస్తే ఏమి చేశారు? మేము డిమాండ్ చేశాము. ఇప్పుడు కూడా అడుగుతున్నాము. ఎవరెవరికి, ఏ విధంగా ఆ డబ్బు యిచ్చారు? కొలమానం ఏమిటి? ఎవరికి డబ్బు అందింది? నేను ఎంతో బాధతో చెబుతున్నాను. ఎన్నికల సందర్భంగా విచ్చలవిడిగా, యిష్టం వచ్చినట్లు, డబ్బు పంచి పెట్టిన విషయం చెబుతున్నాను అందుకు దాఖలాలు వున్నాయి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు:- దీన్ని కూడా రాజకీయం చేయవద్దు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. వారికి అవకాశం వచ్చినప్పుడు వారు మాట్లాడవచ్చు కదా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి (బిన్నవాడ):- వారు వాస్తవాలు చెప్పకుండ యిష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- బాధ్యతగల ప్రతిపక్షంగా కన్‌స్ట్రక్టివ్‌గా సూచనలు చేయాలి. కేంద్రం రూ. 42 కోట్లు యిచ్చింది. ఏమి చేశారు అని అంటున్నారు. కేంద్రం రూ. 42 కోట్లు ఇస్తే ఎంతో కమిట్‌మెంట్‌తో రూ. 62 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కానీ వారు మాట్లాడుతూ రూ. 42 కోట్లు ఏమి చేశారో తెలియదు. దుర్వినియోగం చేశారు' అనడం జరిగింది. వారు బాధ్యతారహితంగా మాట్లాడారు.

(ఇంటర్‌ప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారూ మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను ఎంతో బాధ్యతగా, కాంగ్రెస్ పార్టీ సభ్యునిగా తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. శాసనసభలో నాయకుడి పైన గౌరవం వుండాలి. సామరస్యంతో మెలగాలి.

(అంతరాయం)

ఇది మంచి పద్ధతి కాదు. సభానాయకుడైన ముఖ్యమంత్రి హౌస్‌లో వున్నారు. మంత్రులు వున్నారు. ముఖ్యమంత్రిగారు నిన్న ఒప్పుకున్నారు. కావలసిన సమాచారం యిస్తాము చర్చ జరపండి అని వారన్నారు. మా దగ్గర వున్న సమాచారం మేము చెబుతూ వుంటే వారిని ఓపిగ్గా వినమనండి. వారి వంతు వచ్చినప్పుడు మాట్లాడమనండి. మేము అబద్ధాలు చెప్పడం లేదు. ఈ రకంగా మధ్యలో లేచి మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఇ. దయాకరరావు:- రైతాంగం విషయంలో వాస్తవాలు మాట్లాడమని చెప్పండి. నమస్కారం చేస్తున్నాను.

12-20 మ. శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, ... ప్లీజ్ ... మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేసేది....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, ఇది ఎంతవరకు సమంజసమో నాకు అర్థం కావడం లేదు. ఇంత ప్రాధాన్యత కల ఒక అంశంపైన చర్చించుకుంటున్నప్పుడు కొంచెం

ఓపికగా వినాలి. సార్ నేను ఏమి మనవిచేస్తున్నాను అంటే నేను 42 కోట్ల రూ.లు కంటే కాదు 62 కోట్ల రూ.లు అన్నారు. ఏదయినా కానివ్వండి – కేంద్రప్రభుత్వం ఇచ్చే పైసకు మీరు ఎంత కలుపుతారు? ఆ డబ్బును మీరు ఏ విధంగా నష్టపోయిన రైతులకు అందచేస్తారు. దానికి కొలమానం ఏమిటి? సన్నకారు రైతుకా? లేక పంట పోయిన రైతుకా? ఏ విధంగా మీరు ఇస్తారో అనే మాట మీరు స్పష్టంగా చెప్పాలి. మిస్ యూజ్ అవుతున్నది. అందుకని అఖిల పక్ష కమిటీలు వేయండి. రైతులు చనిపోయిన విషయంలో తప్పుడు సమాచారం ఏమైనా ఇస్తున్నారా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది. అదే విధంగా డబ్బు పంపకంలో కూడా న్యాయం జరుగుతుందని చెపుతున్నాను. మీరు ఇచ్చిన చెక్కుపై సంతకాలు లేవు. 25 రూ.ల కొరకు 500 రూ.లు డిపాజిట్ పెట్టి బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేస్తే కాని ఆ 25 రూ.లు రైతు తీసుకొనే పరిస్థితి లేదు. ఇటువంటి ఆంక్షలు పెట్టి 25 రూ.లు నష్టపరిహారం ఇస్తే ఏ విధంగా నష్టపోయిన రైతు బాగుపడతాడు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇందులో రెండు యాస్పెక్ట్స్ ఉన్నాయి. జీరో చెక్కు ఇచ్చినా మీరు ఆ విధంగా మాట్లాడుతున్నారు. నేను చెప్తున్నాను స్పెసిఫిక్‌గా పలాన దగ్గర జరిగింది అని చెప్పండి యాక్షన్ తీసుకొంటాను. రాష్ట్ర మొత్తం జరిగిందని వేగ్ అలిగేషన్స్ వేయడం కరెక్టు కాదు. మీ దగ్గర ఎవిడెన్స్ ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పండి నేను ఎంక్వయిరీ చేయిస్తాను. అంతేకాని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సమస్యలు, రైతుల సమస్యలపైన అభిమానం ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్ నా దగ్గర 100 రూ.లకు చెక్ ఇచ్చిన పేపర్ కటింగ్స్ 7 రూ.లు ఇచ్చిన పేపర్ కటింగ్స్ ఉన్నాయి. కావాలంటే సి.ఎం.గారికి పంపిస్తాను ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– దానిపైన మేము ఎస్.టి.పాచ్. వారికి క్లారిఫికేషన్ కొరకు వ్రాశాం. క్లారిఫికేషన్ ఇచ్చారు. ఈ ఒక్క సంఘటన కాకుండా ఇంకా ఏమైనా ఉంటే ఇన్‌ఫర్మేషన్ ఇవ్వండి I will take action.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎవరెవరికి చెక్కు ఇచ్చారో చెప్తితే అన్నీ బయట పడతాయి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– పత్రికలలో వచ్చిన వార్తల్లో కొంత సత్యం ఉంది. మీరు అట్లా కొట్టి పారెయడానికి వీల్లేదు. మీరు యాక్షన్ తీసుకోండి.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వాన్ని మీరు ఎంత అడిగారు, వాళ్ళు ఎంత ఇచ్చారు? ఎంత ఖర్చు చేశారు? రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంత డబ్బు ఇచ్చారు. మేము మొదటి నుండి కూడ ఒకే మాట అడుగుతున్నాం. ఒకసారి ముఖ్యమంత్రిగారే ఎక్కడో అన్నారు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కోదండరెడ్డిగారూ, మీకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాం. మీరు దానిని చదవకుండా మాట్లాడితే ఎట్లా?...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మాట్లాడే ముందు ఇస్తే ఎట్లా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:– తమరు మైక్ ఇచ్చిన తరువాత మాకు ఇంకా ఇన్‌ఫర్మేషన్ కాపీలు అందలేదంటే మీరు ఆదేశించిన తరువాత అప్పుడు ఇచ్చారు. ఆ క్షణంలోనే మొత్తం చదవడానికి అవకాశం రాదు.

సార్, మేము చాల బాధ్యతతో రైతుల సమస్యల విషయంలో ఈ రోజు కాదు మృగశిర కార్తె ప్రవేశించే సందర్భంలోనే జూలై లోనే రాష్ట్రంలో వర్షాలు పడినప్పటి నుండి మాట్లాడుతున్నాం. అప్పటి నుండే ఈ ప్రభుత్వాన్ని అలర్ట్ చేస్తున్నాం. మీరు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోండని చెప్పాం. ఎప్పుడు కూడా మేము బాధ్యతలు మరచి, రాజకీయం చేయడానికి ప్రయత్నించలేదు. ఒకవేళ రాజకీయమే చేయాలనుకొంటే, ముఖ్యమంత్రిగారు వరంగల్‌కు వెళ్ళి ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినప్పుడే చేసి ఉండేవాళ్ళం. ఎక్స్‌గ్రేషియా ఇచ్చినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. దీనికి శాశ్వత పరిష్కార మార్గం కనుగొనాలి. భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రైతులు ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భం లేదు. అందరూ అన్నారు. నిన్న వామపక్షాల నాయకులు అన్నారు – చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కానీ ఇంత విపరీతంగా ఆర్థికంగా కృంగిపోవడం కాని, అదేవిధంగా ఈ ప్రభుత్వం రైతులపైన పెనుభారం వేయడం కాని ఎప్పుడూ జరగలేదని అన్నారు.

నేను చివరగా రెండు మూడు విషయాలు అడగదలచుకున్నాను. రైతులకు సరఫరా చేసే పెస్టిసైడ్స్ విషయంలో మీ నిఘా ఎక్కడ కూడ లేదు. తనిఖీ లేదు. ఏవి మంచివి ఏవి నకిలీవి అని తేల్చడానికి స్పష్టమైన నిఘా యంత్రాంగం లేదు. ఎరువుల విషయంలో కూడా అంతే. ఎక్కడ పడితే అక్కడ కల్తీ ఎరువులు తక్కువ తూకం – ఈ విధంగా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రత్తి పంట కమర్షియల్ క్రాప్. ఏదో మంచి దిగుబడి వస్తుందని, ఆదాయం వస్తుందనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధర వస్తుందనే ఉద్దేశ్యంతో ప్రత్తి పంట వేసుకోవడం జరిగింది. అయితే ఈ సంవత్సరం గిట్టుబాటు ధర దొరకలేదు. ఒక్క ప్రత్తి పంటకే కాదు పొగాకు, మిర్చి, వరి ఈ విధంగా అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించలేదు. వీటి విషయంలో మీరు ఇంతవరకు ఏమీ చెప్పలేదు. కాబట్టి మీరు రైతులకు ఏదైనా భరోసా ఇవ్వండి. మీరు పెద్ద, పెద్ద ప్రకటనలు చేశారు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ద్వారా. రెండవ పంట వేసుకోకండి, వేసుకుంటే మీరే బాధ్యులు అని ప్రకటనలిచ్చారు. ఇంకొక వైపు ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో కర్షక విజ్ఞాన వేదికలకు వెళ్ళడం. ఈ విధంగా ఒక దానికి ఒకటి విరుద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను.

రైతాంగ విషయంలో మీరు ఇప్పటికే ఆలోచన చేసి ఉండవలసింది. మీరు వేసిన పన్నుల విషయంలో పునరాలోచన జరగాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోతున్నారు

తప్పు, పంటల నాశనం వల్ల కాదని చెప్పి బాధ్యత నుండి తప్పించుకోవాలని చూస్తే అది సబబు కాదండి. అది న్యాయం కాదు అని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయరంగంలోని ఎక్స్‌పర్ట్స్, రైతు కూలీల సంఘం నాయకులు ఒక్కొక్క గ్రామానికి వెళ్లి క్షుణ్ణంగా సర్వే చెయడం జరిగింది. ప్రత్తి రైతుల ఆత్మహత్యలు ప్రకృతి : వైపరీత్యాలవల్ల కాదు అని, రుణాల వల్లే అని అదేవిధంగా వివిధ డిపార్టుమెంట్స్‌లో. నిర్లక్ష్య ధోరణి వల్లనే అని ఒక నిర్ధారణకు రావడం జరిగింది. అధ్యక్షా, విద్యాధరరావుగారి డిపార్టుమెంట్‌లో సీడ్స్ విషయంలో ఎంత గోల్‌మాల్ జరిగిందో తెలుసు. దానిపైన ఎంక్వయిరీ చేయమంటే ఇంతవరకు చేయలెదు. కర్నూలు, ఇతర ప్రాంతాల్లో జరిగింది. పెస్టిసైడ్స్ విషయంలో గాని, కరెంట్ సప్లయ్ విషయంలో గాని, సీడ్స్ విషయంలో గాని ప్రభుత్వం పునరాలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పటికే ఎండాకాలం పైన పడింది. హైదరాబాద్ సిటీ దగ్గర నుండి మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు నీళ్లు అందే పరిస్థితి లేదు. గ్రౌండ్ వాటర్ అంతా పడిపోయింది. పంపు వేసుకోవ డానికి ప్రయత్నం చేస్తే కరెంట్ ఉండదు. ఇప్పటి వరకు రోజుకు ఎన్ని గంటలు కరెంట్ ఇస్తారో రైతులకు ప్రభుత్వం తెల్చి చెప్పలేదు. అదేవిధంగా రైతుల విషయంలో మీరు ఏమి ఆలోచన చేస్తున్నారు? మీ మాట ఇప్పటివరకు రైతులకు అందలేదు. రైతులకు భరోసా కలుగలేదు మీ మీద. అయితే మీరు అనవచ్చు పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొన్న వరంగల్ జిల్లాలోనే ఉన్న రెండు పార్లమెంట్ సీట్లు గెలుచుకొన్నామని మొండి వాదన చేయవచ్చు. అయితే ఆ వాదనలో పస లేదు. తెలంగాణా జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎట్లా గెలిచారో చెప్పాలంటే, దానికి వేరే కారణాలున్నాయి. సందర్భం వచ్చినప్పుడు చెపుతాను. వరంగల్, కరీంనగర్ జిల్లాలో మీరు (కాంగ్రెస్) గెలవలేదు మేమే గెలిచాం అనే మొండి వాదన చేయదలచుకొంటే అది తప్పు అని స్పష్టం చేస్తున్నాను. అయితే ముఖ్యమంత్రిగారు దీనిని రాజకీయం చేయడానికి వేల్లేదంటున్నారు. మీ మనుష్యులే అంటున్నారు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను.

చివరగా డిమాండ్స్ విషయానికి వస్తే – మా డిమాండ్స్ కాని, రైతు కూలీ సంఘం వారి డిమాండ్స్ కాని – పెస్టిసైడ్స్ ఎరువులు, విత్తనాలు, రుణాలు, ప్రయివేటు రుణాలు వీటి విషయంలో స్పష్టంగా మీరు ఈ రోజు శాసనసభలో చెప్పవలసిన అవసరం ఉంది. రెండవది కేంద్రానికి సంబంధించినంత వరకు ఇప్పటి వరకు కమర్షియల్ క్రాప్ విషయంలో ఇన్స్యూరెన్స్ ఆలోచన లేదు. మీరు ప్రయత్నం చేయండి. కేంద్రాన్ని ఒప్పించండి. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కమర్షియల్ క్రాప్స్ ఎక్కువగా వేస్తూ ఉంటారు. లేకపోతే ఇతర పంటలకు ఏమైనా ఇన్స్యూరెన్స్ విషయంలో ఆలోచన చేసి రైతులను ఆదుకోవాలి.

12.30 మ. తెలంగాణాలో కరువు వచ్చింది. వడగళ్ల వాన వచ్చింది. కోస్తాలో వరదలు వచ్చాయి. రాయలసీమలో అధికవర్షాలు వచ్చాయి. అన్ని ప్రాంతాలలో యిబ్బందులు వచ్చాయి. మీరు కేంద్రం నుంచి రాబట్టవలసిన సహాయం రాబట్టాలి. అదే విధంగా మీరు కనక ఏకపక్ష నిర్ణయం తీసుకుని ఎవరి మాటా కూడా వినం, మా దారిన

మేము ప్రయోజిస్తాం అంటే అది తప్పు. ఇప్పటికే మీ పైన చాలా మంది నిఘా వేశారు. ఈ చావుల విషయంలో అఖిల పక్ష కమిటీలు నిర్ణయం తీసుకోవాలి. లబ్ధిదారులకు యివ్వనున్న లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఎవరికిచ్చారు? ఇంకా ఎంతమంది వున్నారో ఆ వివరాలు చెప్పాలి. ఇప్పుడు కూడా యింకా ఎంతమంది చనిపోతున్నారో. అందువల్ల దీనికి తోడు ఒక మాట మనవిచేస్తాను. ఇందులో పది డిమాండ్సు ఉన్నాయి. ఈ పది డిమాండ్సు విషయంలో మీరు సమాధానం చెప్పాలి. మీరు అధికారంలోకి వచ్చేక, ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టేక, గతంలో రెవిన్యూ మంత్రిగా మీరున్నపుడు, ఫైనాన్సు మినిస్టరుగా వున్నపుడు మీరు చెప్పిన మాటలు నిలబెట్టుకోండి. అధికారంలోకి వచ్చేక అనేక సందర్భాలలో ప్రభుత్వ ఖజానాకు గండి పడ్డది. ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అయిపోయింది. బాగా యిబ్బందులలో వున్నామని మాకు చెప్పి, మేము ఒప్పుకోకపోయినా కూడా మీరు ఏకపక్ష నిర్ణయం తీసుకుని అనేక రకాలైన పన్నుల భారం రూ. 5 వేల కోట్ల వరకూ పేదలపై వేశారు. రైతుల పైన ఎక్కువ వేశారు.

మా పది డిమాండ్సు ఏమిటంటే –

1. రైతుల ఋణాలు రద్దు చేసి కొత్త ఋణాలు యివ్వాలి.

2. సాగుదారునికి (పట్టాదారు కాకపోయినా) పంట నష్టపరిహారంగా ఎకరానికి రూ. 4,000/– యివ్వాలి.

3. వచ్చే సీజనుకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు ఉచితంగా యివ్వాలి.

4. అధిక వడ్డీ, అక్రమ పద్ధతి అనుసరించే ప్రైవేటు వడ్డీ వ్యాపారులపైన చర్య తీసుకోవాలి. ప్రైవేటు అప్పుల వాళ్ళను ఆపాలి.

5. గ్రామాన్ని యూనిట్‌గా ప్రకటించి వ్యవసాయ పంటలన్నిటికీ సమగ్ర పంటల భీమా పథకం అమలు చేయాలి.

6. కల్తీ విత్తనాలు, క్రిమిసంహారకాలు ఉత్పత్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కల్తీ నిరోధక చట్టాన్ని కట్టుదిట్టంగా చేసి అమలు చేయాలి.

7. సీజనుకు ముందే పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలి. ప్రత్తికి క్వింటాలుకు రూ. 3 వేలు నిర్ణయించి, ప్రభుత్వ సంస్థలచే కొనే గ్యారంటీ ప్రకటించాలి.

8. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబానికి రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వెంటనే ఇవ్వాలి.

9. సస్య పరిజ్ఞానం రైతులకు అందించే ఏర్పాట్లు విస్తారంగా సకాలంలో చేపట్టాలి.

10. వ్యవసాయ పంటలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి.

ఇవి కాకుండా, మీరు అదనంగా పునరాలోచన చేసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగా మీరు పదవీ బాధ్యతలు చేపట్టాక కరెంటు ఛార్జీలు పెంచారు. రైతుల వరకూ వస్తే అదనంగా చాలా అంటే రూ. 5 వేల కోట్ల వరకూ పన్నులు వేశారు. అధికారం చేపట్టాక, ఎలక్ట్రిసిటీగాని, నీటి తీరువా గాని, తర్వాత ట్రాన్స్‌ఫార్మర్ను రైతులే కొనే స్కీము వంటివి పెట్టారు. శ్లాబ్ సిస్టం ఎత్తివేసిన తరువాత, యిప్పుడు రైతు కొత్తగా కరెంటు కనెక్షను తీసుకోవాలంటే రూ. 15 వేలు కట్టాలి. ఎన్నికల ముందు ముఖ్య మంత్రిగారన్నారు 50 వేల కొత్త కనెక్షన్లు యిస్తామని. ఎలక్ట్రిసిటీ బోర్డుకు గాని, డిపార్టుమెంటుకు గాని ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుంచి ఏ విధమైన ఆదేశాలు గాని, గైడులైన్సు గాని యివ్వలేదు. కొత్త కనెక్షన్సు యివ్వలేదు. మీరు కొత్తగా వేసిన పన్నులు రైతులకు భారంగా వున్నాయి, కనుక వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలి. మీరు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ ఎత్తేశారు. కిలో రెండురూపాయల బియ్యం పథకం, మద్యపాన నిషేధం వంటివి ఎత్తేశారు. చాలా సవరణలు చేశారు. బాగా దండిగా డబ్బులు వస్తాయని అన్నారు. మేము చెప్పిన డిమాండ్సు అమలు చెయాలని, అఖిల పక్ష కమిటీల ద్వారా అన్ని మండలాల్లో వీటిని అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, దాదాపు 242 మంది రైతులు ప్రత్తి, పెసర, కంది తదితర పంటలు పండించుకునే వారు చనిపోవడానికి గల కారణాల పైన మన శాసన సభలో చర్చించే అవకాశం కలిగించినందుకు ఒక విధంగా రైతుకు మనోధైర్యం కలిగించి, మరో విధంగా శాసనసభ పొందాగా రైతు శ్రేయోభిలాషిగా ముందుకు పోతున్నట్లుగా వుంది. రైతు దేశానికి వెన్నముక అని, అన్న దాత అని, రైతే రాజని నానుడులున్నాయి. ఈ శాసనసభలో ఉన్న చాలా మంది రైతులుగా వ్యవసాయం వృత్తిగా చేసుకుని పెరిగి ఈ దశలోకి వచ్చిన వాళ్ళమె. అయినప్పటికీ రైతు గురించి ఈనాడు జరుగుతున్న చర్చలో సమస్యలపై అవగాహన చేసుకుంటే, మన ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేస్తే, ఒక విధంగా ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల ఋతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల, పెను వరదలు, తుఫానులు, భారీ వర్షాలు రావడం వల్ల అనేకమంది చనిపోయారు. చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం వల్ల మాస్ హిస్టీరియాకు గురవుతున్నారని, మన మేధావులు, కలెక్టర్లు ఈ విధంగా రైతులకు ఆలోచన యిచ్చి చెబుతున్నారు. ఇది నూరు శాతం తప్పు అని నేనడం లేదు. ఇదే కారణమని చెప్పడంలో అతిశయోక్తి వుంది. ఈ కారణాన్నే ప్రభుత్వం దృష్టిలో వుంచుకుంటే వారు తప్పటడుగు వేసినట్లే. ఈ కారణమే కాదు. ఈ కారణాలతోబాటు అనేక సమస్యలు రైతుల మృతికి కారణం అవుతున్నాయి. అందువల్ల ధైర్యం కోల్పోతున్నారు. ఉదాహరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టడం వల్ల అనేక వైఫల్యాలు

ఏర్పడటం, దానితోబాటు మన రాష్ట్రంలో విత్తనాలు, పురుగుమందులు పెద్ద ఎత్తున కల్తీ కావడం వంటివి రైతులను దెబ్బ తీస్తున్నాయి. విత్తనాలు సరఫరా చేశాక అవి మొలకెత్తడం లేదు. అందువల్ల పంటలు సరిగా చేతికి రావడం లేదు. చీడపీడలకు వాడే మందులు దాదాపు 63 ఫ్యాక్టరీలలోను, యితరత్రా విత్తనాలు, మందులు కల్తీ చేస్తున్నారు. వీరి పైన చర్య తీసుకోవాలంటే రైతు ఉన్నవాటిని అమ్ముకునే పరిస్థితికి రావాలి. ఈ పరిస్థితిలో ఆ కల్తీ మందులు వాడుతూ వుంటే రైతాంగం పరిస్థితి అధోగతిగా వున్నది. ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. విత్తనాలు, పురుగుమందులు పెద్ద ఎత్తున కల్తీ చేయడం దానికి ఒక కారణం. రైతుకు కావలసిన ఋణ సదుపాయం లేదు. ఎకరా పంటకు రైతు 10 నుంచి 5 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సివుంటుంది. కాని రైతుకు గవర్నమెంటు కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రూ. 4 వేలు లేక 5 వేలు యిస్తున్నారు. అందువల్ల రైతులు అనేక యిబ్బందుల పాలవుతున్నారు. మిగతా పెట్టుబడి అప్పు చేసి, ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ.3 వడ్డీతో తీసుకుంటే నెలకు రూ. 300 లేక 400 వరకూ వడ్డీ పెరిగిపోతూ వుంటే వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం లోను సదుపాయం కల్పించలేదు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వల్ల ఎంతో నష్టం వాటిల్లుతోంది. ఇది ఆలోచించాల్సిన అవసరం వుంది. మార్కెటులో గిట్టుబాటు ధర లేదు. దానికి కారణం కేంద్ర ప్రభుత్వం కావచ్చు. ఏ ప్రభుత్వమైనప్పటికీ రైతుకు గిట్టుబాటు ధర లేదు.

12.40 మ. పరపతి సౌకర్యం కల్పించడంలో, బ్యాంకుల ద్వారా రైతులకు ఋణాలు ఇప్పించి వారిని ఆదుకొని వారికి మనో ధైర్యం కలిగించడంలో ప్రభుత్వం విఫలం చెందిందా లేదా అనే విషయం గమనించాలి. మార్కెట్లో వ్యాపారస్థులు కూడబలుక్కొని చేసిన దుర్మార్గాన్ని అరికట్టలేకపోయింది. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల దగ్గర హెచ్చు వడ్డీకి తీసుకొనే పరిస్థితిలో ప్రభుత్వం వారి దోపిడీని అరికట్టలేకపోయిన పరిస్థితిలో లేకపోయింది సాగునీరు లేక, త్రాగునీరు లేక కరెంటు ద్వారా నీరు వాడుకొందామంటే అది సక్రమంగా అందక, కరెంటు బిల్లు కట్టడం ఒక్కరోజు లేటయినా పెనాల్టీ కట్టవలసిన పరిస్థితి ఎరువుల కల్తీ, మందుల కల్తీ, విత్తనాల కల్తీ, అవినీతి, దుర్మార్గం, దోపిడీ, మార్కెట్లో విపరీతమయిన వడ్డీ రైతు జీవన విధానాన్ని, జీవితాన్ని కృంగదీస్తుందా లేదా అనేవిధంగా ఆలోచించాలి గానీ ఏదో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇస్తున్నారు కాబట్టి వారంతా మాస్ హిస్టీరియాకు గురయి, లక్ష వస్తే బాకీ తీరుతుంది కాబట్టి కుటుంబం సుఖంగా వుంటుందనే వుద్దేశ్యంతో ఈ విధంగా చేస్తున్నారు అని వారికి ఏదో తోచిన వైఫల్యం అంటకట్టి చేతులు దులుపుకోవడం అనే పద్ధతి ప్రభుత్వానికి గానీ, ప్రజా ప్రతినిధులకు గానీ సమంజసం కాదనే విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా ఆలోచిస్తే పరిష్కారమార్గం దొరకదని మనవిచేస్తున్నాను. ఈ విధంగా రైతులపై దోక్షం చెప్పే విధానం మన ఆలోచనలో రావద్దని కోరుతున్నాను. రైతులకు కావలసిన ప్రాక్టికల్ నాలెడ్జిని ఇవ్వడంలో మనం విఫలం అవుతున్నాము. వ్యవసాయానికి కావలసిన ప్రాక్టికల్ స్టడీ అందజేస్తున్నామా? కావలసిన వనరులు అందజేస్తున్నామా అనే విషయానికి వస్తే ఆధునిక వ్యవసాయ విధానాలు అవలంభించడంలో రైతులను తీర్చిదిద్ది వారికి మనో ధైర్యం కలిగించే విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పడానికి ఎటువంటి

సందేహం లేదు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం కనుక్కోవాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు వారికి అందుబాటులోకి తేవాలి. వారికి కావలసిన సరైన సదుపాయాలు అందించాలి. రైతులకు ధైర్యం కలగాలంటే ఈనాడు వారికి ఉన్న అప్పు భారం నుండి కాపాడాలి. అప్పుల వసూలు ఆపివేసి కొత్తగా ఆయనకు కావలసిన అప్పులు కోపరేటివ్ సొసైటీల ద్వారా ఇప్పించే ప్రయత్నం చేయాలి. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులు చేస్తున్న దోపిడీని అరికట్టడానికి వారిపై కఠినమయిన చర్యలు తీసుకోవాలి. పంటకు నష్టపరిహారం ఇచ్చే పద్ధతిలో సాగుదారు కౌలుకు తీసుకొని పట్టాదారు పెంచిన కౌలు చెల్లించలేక చనిపోయే పరిస్థితి కలుగుతోంది కాబట్టి వీటన్నింటికీ కారణమయిన పురుగుల మందులు, విత్తనాలు కల్తీ చేసే ఫ్యాక్టరీలపై కఠినమయిన శిక్ష వేయాలి. కల్తీ మందులు తయారు చేసే ఫ్యాక్టరీల లైసెన్సులు వెంటనే రద్దుచేసి రైతులకిచ్చే నష్టపరిహారం ఆ ఫ్యాక్టరీల నుండి వసూలు చేసి రైతులకు ఇచ్చే ఏర్పాటు చేయాలి. గ్రామాన్ని, సర్వే నెంబర్‌ను ఒక యూనిట్‌గా చేసి ఈ పంటకు ఈ ధర ఇస్తామని ముందే గ్యారంటీ ఇచ్చి నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం ఏర్పాటు చేసి రైతులకు మనోధైర్యం కలిగించే పద్ధతిలో ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది. రైతు ఎదుర్కొంటున్న బాధలు చూస్తుంటే పంటలు పూర్తిగా నష్టపోయి సరైన బ్రతుకు తెరువు లేక చనిపోయే పరిస్థితి రావడానికి గల కారణాలను ప్రభుత్వం బాధ్యతాయుతంగా సహేతుకంగా ఆలోచించినట్లయితే పరిష్కారం కావడానికి అవకాశం ఉంది కాబట్టి రైతులకు కావలసిన సదుపాయాలు కలిగించి, ప్రస్తుతం ఉన్న అప్పులను రద్దుచేసి వారిని అభివృద్ధి చేసేవిధంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల ఆందోళన మన రాష్ట్ర శాసనసభలో చర్చించడం వలన వారికి కొంతవరకు ఊరట కలుగుతుందని భావిస్తున్నాను. ఈ అంశాన్ని విస్తృతంగా చర్చిస్తే రైతులు సంతోషపడతారు కాబట్టి కొన్ని సూచనలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో 250 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇటువంటి పరిస్థితిలో అందుకు కారణమయిన అంశాలు గమనించకుండా కొంతమంది అధికారులు కానివ్వండి, పెద్దలు కానివ్వండి మేధావులు, మంత్రులు కొన్ని ప్రకటనలు చేస్తున్నారు చావులకు గల కారణం ఏమిటంటే, ప్రకృతి వైపరీత్యాల వలన కాదు డబ్బుల కోసం చేస్తున్నారు. అని లేకపోతే మాస్ ఫోబియాకు గురయి చనిపోతున్నారు అని. డబ్బుల కోసం చేస్తున్నారు అనే వాదనతో రాష్ట్రంలోని రైతులు మరింతగా ఆందోళన చెందుతున్న పరిస్థితిలో ఈ చర్చ కొనసాగుతుంది. ఇది చాలా బాధాకరమయిన విషయం. ప్రభుత్వం ఈ విషయంలో వాస్తవాలను పరిశీలించాలి. రోగం గమనించకుండా మందు ఇవ్వడం మంచిది కాదు. అలాగే రోగం గమనించకుండా పై పై చర్యలు తీసుకోవడం కాకుండా దీనిని లోతుగా గమనించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధమయిన చావుకు గురయిన 60, 70 గ్రామాలలోని పరిస్థితిని మీ ముందు పెడుతున్నాను. ఆత్మహత్యలకు ప్రకృతి వైపరీత్యాలు కారణం అంటున్నారు. కొంతవరకు కావచ్చు. ప్రభుత్వపరంగా, శాఖాపరంగా దీనికి మీరు తీసుకొన్న చర్యలు ఏమిటి? రైతు చావుకు గల కారణాలు చూస్తే ప్రధానంగా బ్యాంకులు లోన్లు ఇవ్వని

కారణంగా వడ్డీ వ్యాపారస్థులపై ఆధారపడి పెరిగిన ధరలతోపాటు మార్కెట్లో సరైన మందులు దొరకక, నకిలీమందులు విత్తనాల వలన రుణభారం పెరిగి ఆత్మహత్యలకు గురవుతున్నారు అనే విషయం అందరికీ తెలుసు. డబ్బుల కోసం చస్తున్నారు అంటే నేను ఏ విధంగానయినా ప్రయత్నం చేసి ఒక పది లక్షలు ఇప్పిస్తాను చావమనండి. డబ్బుల కోసం చస్తున్నారు అనే విషయవాదనను ప్రతి ఒక్కరూ ఖండించాలి. అజ్ఞానం వలన చస్తున్నారు అంటే అజ్ఞానం ఎవరికి? స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న ఈ సందర్భంలో రాష్ట్రంలో గానీ దేశంలో గానీ మన వ్యవసాయ విధానాలను సమీక్షించితే ఇంకా పాత పద్ధతులపైనే ఆధారపడి, వ్యవసాయ పెట్టుబడులను ప్రభుత్వాలు పూర్తిగా తగ్గించి, రైతులను వారి మానాన వారిని వదిలిపెట్టి వ్యవసాయ శాఖ రైతులకు రావలసిన ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడం ప్రధానకారణం అని మనవిచేస్తున్నాను. వాస్తవంగా అందరికీ తిండి పెడుతున్న రైతును ఈ విధంగా మనం విమర్శ చేయడం కరక్టు కాదని మనవిచేస్తున్నాను. బాధాకరమయిన విషయం ఏమిటంటే వ్యవసాయ అప్పుల వలన చనిపోలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఈ మధ్య వచ్చిన కేంద్ర పరిశీలక కమిటీకి చెప్పడం జరిగింది. వారి ఆత్మహత్యలకు కారణాలు ఏమిటని పరిశీలించేందుకు వచ్చిన కమిటీకి వారు ఆ విధంగా చెప్పారు. గత మూడు నాలుగు సంవత్సరాల పోలీసువారి లెక్కలు చూపించి ఇటువంటి చావులు చాలా కామన్ అని చెప్పి పంపారు. ముఖ్యమంత్రిగారు వెళితే కూడా ఆ విధంగానే చెప్పడం జరిగింది. ధరల నిర్ణాయక కమిటీ అధ్యక్షునికి కూడా ఇదే విధంగా చెప్పడం జరిగింది. ఈ విధంగా ప్రక్కదారి పట్టించడం చాలా బాధాకరమయిన విషయం. ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చేస్తారో చెప్పాలి. పై పై కారణాలు చూడకుండా వాస్తవంలోకి రావాలని గత సంవత్సరమే ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతు రక్షణ యాత్ర అసెంబ్లీకి నిర్వహించిన సందర్భంగా ఒక విన్నపత్రం గౌరవ ముఖ్యమంత్రిగారికి సమర్పించారు. రాబోయే రోజులలో రైతులు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఉంది. బ్యాంకులు అప్పులు ఇవ్వనందున ప్రైవేటు వ్యక్తుల వద్దకు వెళ్ళే పరిస్థితి వస్తున్నది. బ్యాంకులు చిన్నకారు, సన్నకారు రైతులకు అప్పులు ఇవ్వడంలేదు. 70 శాతం వరకు అప్పులు ఇవ్వాలని పెద్ద చిన్నకారు, సన్నకారు రైతులు ఆందోళన చేసిన పరిస్థితి ఉంది. దీనిని ప్రభుత్వం పట్టించుకోలేదు.

12.50 మ. దాని ఫలితమే ఇది. గత 2, 3 సంవత్సరాలుగా మేము చెబుతూనే వస్తున్నాము. ప్రభుత్వం గుర్తించని కారణం ఇందులో కనపడుతోంది. ఈ సమస్య పెరిగి పోతున్నది. కాబట్టి ఇందులో ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇక్కడ చాలామంది పెద్దలు చెబుతున్నారు. వాణిజ్య పంటలు ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద వేస్తున్నారు. అయితే వాణిజ్య పంటలు వేస్తున్న అన్ని రాష్ట్రాలలో ఆత్మహత్యలు ఎందుకు జరగడంలేదు? ఇక్కడే ఎందుకు జరుగుతున్నాయి అనేది గమనించాలి. గత 15 సంవత్సరాలుగా భారతదేశంలో ప్రభుత్వాలు తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, విధానాలే ఇందుకు గల కారణం.

ప్రపంచ బ్యాంకుకు లొంగి, నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి, వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గించేసి కొత్త కొత్త పద్ధతులను పెట్టారు. దాని ఫలితమే ఇది. ఎరువుల ధరలు పెంచారు, విత్తనాల ధరలు పెంచారు, మందుల ధరలు, డీజిల్ ధరలు, పెట్రోలు ధరలు, ఇలా అన్నీ పెంచడంవల్ల సన్న, చిన్నకారు రైతులు తట్టుకోలేని పరిస్థితి వచ్చింది. ఇది మీ నూతన ఆర్థిక విధాన ఫలితం కాదా అని అడుగుతున్నాను. కరెంటు ఛార్జీలు కూడా విపరీతంగా పెంచారు. అన్నిటినీ మించి ఏదో తిప్పలు పడి అందరినీ బ్రతికించడం కోసం పంట వేసి, తన ప్రయత్నం చేసి మార్కెట్‌కు తీసుకువస్తే మార్కెట్ ఎవరి కంట్రోలులో వుంది? రాష్ట్ర ప్రభుత్వం కంట్రోలులో వుందా, కేంద్ర ప్రభుత్వం కంట్రోలులో వుందా? ధరల నిర్ణయాలు ఎవరి చేతుల్లో వున్నాయి? ఈ రోజు కోయంబత్తూరులో వుండే, ముంబాయిలో వుండే బడా పారిశ్రామికవేత్తల ఆధీనంలో వున్నాయి తప్ప మరొకటి కాదు.

వారు చెప్పిన పద్ధతులలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కంట్రోలులో వుండే పరిస్థితి వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఎప్పుడు ధరలు పెరుగుతా యనేది ప్రభుత్వం చేతిలో లేదు. నిర్ణయించే నిర్ణేతలు వారే. కనీసం మార్కెట్‌ను కంట్రోలులో వుంచకుండా, ధరలు నిర్ణయించకుండా, గ్యారంటీ ఇవ్వలేని పరిస్థితులలో వుంది. రైతులు దిక్కు తోచని పరిస్థితులలో వుండి, అప్పులు పెరిగిపోయి ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితులను గమనించాలి.

ఇది ఒక్క దేశంలో వచ్చిన ఉదాహరణ కాదు. నేటి ఫలితాలను ప్రపంచ దేశాలు సమీక్షిస్తున్నాయి. మీరు రెవ్యూ చేసి చూడండి. ఎక్కడైతే నూతన ఆర్థిక విధానాలను అవలంభిస్తున్నారో – ఆఫ్రికా కాని, ఫిలిప్పీన్స్ కాని, దక్షిణ కొరియా కాని చూడండి చిప్ప చేతిలో పెట్టుకుని తిండి గింజలకోసం వెళ్లే పరిస్థితి వచ్చింది. మన దేశంలో కూడా చూడండి, అన్నపూర్ణ అని చెప్పబడుతున్న పంజాబు, హర్యానా రాష్ట్రాలలో ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. కారణం – ఈ నూతన ఆర్థిక విధానాల ఫలితమే. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన ఆర్థిక విధానం అమలు జరుపుతోంది.

నేను గత శాసనసభలోనే చెప్పాను, ఆ వివరాలలోకి వెళ్లడం లేదు. గ్రాడ్యువల్‌గా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గించుకుంటూ వస్తోంది. ధరలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారాలు ఏ విధంగా తగ్గించారో ప్రజలకు ఎలా దూరం చేశారో నేను స్పష్టంగా చెప్పాము. దానిని పట్టించుకోనందువల్ల, ఆత్మహత్యలు పెరిగిపోయే పరిస్థితి వచ్చింది తప్ప మరొకటి కాదు. మేము ప్రత్యామ్నాయ మార్గాలను చెప్పాము. వ్యవసాయం అభివృద్ధి అయితే తప్ప ఈ రాష్ట్రం అభివృద్ధి అయ్యే మార్గం లేదు, పేద రైతులు, కౌలు రైతులు బాగుపడితే తప్ప రాష్ట్రం బాగు పడదు, వారిని దూషించకూడదు, బాధపెట్టకూడదు, వారికి స్వేచ్ఛ ఇవ్వాలని చెప్పాము.

ఈ సందర్భంగా నేను మరొకటి మనవిచేస్తున్నాను. ఇది ఒక్క రాష్ట్రంలోనే కాదు, నూతన ఆర్థిక విధానాలు అవలంభించిన రాజకీయ పార్టీలు అన్నిటికీ కూడా గుణపాఠం చెప్పబడింది. ఈ పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి. అధికారంలో వున్న మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ఎడ్రసు లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న ఒరిస్సా రాష్ట్రంలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. దాని ఫలితం పరోక్షంగా ఈ రైతు వ్యతిరేకత ఆంధ్రప్రదేశ్‌లో కూడా వచ్చింది. దానిని సమీక్షించుకోవలసిన అవసరం వుంది. ఇవన్నీ వున్న పరిస్థితులలో రైతాంగానికి వ్యవసాయ మార్కెట్‌లో పూర్తి స్వేచ్ఛ, ధరకు తామనే గ్యారంటీ కల్పించడం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి.

ఈ దేశంలో వామపక్షాల ప్రభుత్వాలున్న త్రిపుర, వెస్ట్ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో చూడండి. మనకంటే అక్కడ ఎక్కువ వాణిజ్య పంటలు వేస్తారు. అక్కడ ఆత్మహత్యలు లేవే? వెస్ట్ బెంగాల్‌లో మార్కెట్‌కు బంగాళాదుంపలు విపరీతంగా వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ అధికారులకు అధికారాలనిచ్చారు. రైతులను కాపాడడం కోసం కోల్డ్ స్టోరేజీలను అద్దెకు తీసుకున్నారు, తీసుకోవలసిన అన్ని చర్యలనూ తీసుకున్నారు. అక్కడ రైతులను పట్టించుకోని పరిస్థితి లేదు. వారిని చూసి మీరు తెలుసుకోండి. వారి అనుభవాలను గురించి తెలుసుకోండి. బెంగాల్, త్రిపుర, కేరళ రాష్ట్రాలనుంచి వివరాలను తెప్పించుకోండి, మీకు ఉపయోగపడతాయి.

రైతుల ఆత్మహత్యలకు గల కీలకమైన కారణాలను తెలుసుకోకుండా పైపైన ఖర్చు పెట్టారు. కాని అది ఈ సమస్యకు పరిష్కార మార్గం కాదు. ఈ సమస్య మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా ఎలువంటి చర్యలు తీసుకోవాలనే విషయం మీదకు దృష్టి సారించాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, కొత్త ఆర్థిక విధానాలవల్ల రైతు మీద భారం పెరిగిపోవడంవల్ల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వారు చెబుతున్నారు. అవి ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టినా దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు. వారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. కేరళ అసెంబ్లీలో ప్రస్తుత ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన "గత 20 నెలలలో 15,200 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి ఇ.కె. నయనార్ సోమవారం నాడు శాసనసభలో చెప్పారు. ఆత్మహత్యలకు పాల్పడ్డ వారిలో 10,325 మంది పురుషులు, 4,880 మంది స్త్రీలు 12 ఏళ్ళ వయసులోపు వున్న వారు 750 మంది." ఇందులో రైతులు వున్నారు, అందరూ వున్నారని స్వయంగా ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన.

(తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, వీరిలో 1273 మంది ఆర్థిక ఇబ్బందుల మూలంగానే ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. నేను ఎందుకు చెబుతున్నానంటే కొత్త ఆర్థిక విధానం ప్రవేశ పెట్టిన రాష్ట్రాలలో ఇది సంభవించిందని చెప్పారు కాబట్టి. కేరళలో స్వయంగా వారి ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చేసిన ప్రకటన ఇదని నేను చెబుతున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- మన రాష్ట్రంలో ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో లెక్కలు వేసి మంత్రిగారు చెబుతారా?

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను. మీ విధానాంలో నిర్ణయాలలో మార్పు రాకపోతే ఈ రాష్ట్రం అభివృద్ధి కాదు, ఈ ఆత్మహత్యలను ఆపలేరని చెబుతున్నాను తప్ప మరొకటి కాదు.

మేము మా పార్టీ వైపు నుంచి 3 సంవత్సరాలుగా మా వైఖరిని చెబుతున్నాము. దాని ఫలితాలను కూడా చూపెట్టాము. దాని గురించి అర్థం చేసుకోకుండా మీరు ఒక పాలసీని తీసుకుని ముందుకు పోతే నేనేమీ చెప్పలేను. వ్యవసాయాభివృద్ధి గురించి చర్చ జరగకపోతే ఉపయోగం వుండదు. వ్యవసాయం గురించి చర్చించాలి. మీరు మాకు ఇచ్చిన నివేదికలో రైతు చావుకు గల కారణాలు ఏమిటి, వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటనేది చెప్పారు. దాని గురించి ఎంత ఖర్చు పెట్టారో కూడా చెప్పారు. బేసికల్‌గా రైతు చనిపోవడానికి గల కారణాలు ఏమిటనేది మీరు మీ నోట్‌లో ఎక్కడా చెప్పలేదు. ఏ రైతులు చనిపోయారో నోట్‌లో చెప్పారు.

రైతులు లక్ష రూపాయల కోసం చస్తున్నారని చెబుతున్నారు. వారు వ్యవసాయం మీద పెట్టుబడి పెట్టలేదా? ఎవరైనా బంగ్లా కట్టుకున్నారా లేక ఇతరత్రా అప్పులు చేశారా? గత 10 సంవత్సరాల నుండి లెక్కలు తియ్యండి. అందులో ఏమైనా ఒకటి, రెండు కేసులు వేరే కారణాలచేత చనిపోయినవి వుంటే తీసివెయ్యండి. 250 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఎందుకు జరుగుతోందనేది ఆలోచించాలి.

బ్యాంకులు రుణాలు ఇవ్వడం గురించి రాష్ట్ర అసెంబ్లీలో క్వశ్చన్ వేశాము. వరంగల్లు జిల్లాలో 600 కోట్ల రూపాయల పంట వేసుకుంటే బ్యాంకులు రూ. 64.00 కోట్లు మాత్రమే ఇచ్చాయి. అందులో 80 శాతం పెద్ద రైతులకు ఇచ్చారు తప్ప చిన్న రైతులకు ఇవ్వలేదు. మిగిలిన వారు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల దగ్గర నుండి తీసుకు వచ్చారు. అందులో పేదవారు వున్నారు, కౌలు రైతులున్నారు. వాటికి సంబంధించిన ఆధారాలు కూడా మా దగ్గర వున్నాయి. మీరు ఆ విషయం మీద సర్వే చేయించారా, చెప్పండి. ప్రభుత్వం వ్యవసాయానికి ఆర్థిక సహాయం చేయకూడదని నూతన ఆర్థిక విధానంలో చెప్పడం జరిగింది. అందులో ఇది ఇమిడి వుంది. ఆ పాయింట్‌ను మార్పు చేయవలసిన అవసరం వుంది. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు 3 నుంచి 5 శాతం వడ్డీకి రుణాలనిస్తున్నారు.

విపరీతమైన నకిలీ మందులను అమ్ముతున్నారు. ప్రభుత్వం లెక్కలు ఇచ్చింది. శాంపుల్స్ సేకరించి నకిలీ మందులను అమ్మినవారికి శిక్షవేశామని చెబుతున్నారు. నేను అడుగుతున్నాను, మీరు ఎంతమందికి శిక్ష వేశారు? చట్టాలలో సవరణ చేయాలని 10 ఏళ్ళ ముందే ప్రభుత్వానికి చెబుతున్నాము. విత్తనాల చట్టంలో మార్పులేదు, మందుల చట్టాలలో

మార్పులేదు. నకిలీ మందులను ఫ్రీ మార్కెట్‌లో అమ్ముతూ పోతూ వుంటే, గుడ్డప్పగించి చూస్తున్నారు కాని, ప్రభుత్వం కాని, అధికారులు కాని పట్టుకోవడంలేదు. మార్కెట్ ఎంత ఇంఫ్లూయెన్స్ చేశారో చెప్పండి, ఏమి కాంపెన్సేషన్ ఇచ్చారో చెప్పండి. నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను, మీరు అర్థం చేసుకోండి, ఇది ఒక్కటే కారణం కాదు.

1.00 మ. వ్యవసాయ అభివృద్ధికిగాను డబ్బులు ఎక్కువ పెట్టమనండి. ఈ విధానం మార్చుకోవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే వ్యవసాయం బాగుపడదు. రైతులు అప్పులవల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ధనసహాయం చేసింది. అది పెద్ద రైతులకు ఉపయోగపడదు. వారికి ఇచ్చిందే లేదు. ప్రభుత్వం ధైర్యం చేసి రైతులు డబ్బు కోసం వడ్డీ వ్యాపారస్థుల వద్దకు పోకుండా బ్యాంకర్స్ ద్వారా చిన్న, సన్నకారు రైతులకు డబ్బు ఇప్పించినట్లయితే బాగుంటుంది. వచ్చే ఖరీఫ్ కాలంలో రైతులు వడ్డీ వ్యాపారస్థులవద్దకు వెళ్ళకుండా బ్యాంకుల ద్వారా ఇచ్చే విధంగా చేయమనండి.

నకిలీ విత్తనాలు ఎరువులు మొదలైన వాటి విషయానికి వస్తే, అటువంటివి అమ్మకుండా అసెంబ్లీలో చట్టం తీసుకురమ్మనండి. ఎక్కడా నకిలీ మందులు లేకుండా చేయమనండి. ఏ దుకాణాల్లో కూడా ఇవి దొరకకుండా చేయమనండి. ఆ విధంగా రైతులను ఆదుకోమనండి. ఈ మందులు, ఎరువులు విత్తనాలు మొదలైనవి వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. అప్పుడు న్యాయం జరుగుతుంది.

పంటల భీమ పథకం ప్రవేశపెట్టారు. దీనిని అన్ని వాణిజ్య పంటలకు వర్తింప చేయాలని అన్నారు. ఆ విధంగా జరిగేటట్లు చర్యలు గైకొనాలని కోరుతున్నాను. ఎక్స్ గ్రేషియా విషయానికి వస్తే, రూ. 400/-, రూ. 300/- రూ. 200/- అని అంటున్నారు. ఇందులో కొన్ని అవకతవకలు జరిగాయి. ఇది వాస్తవం. కొన్ని జిల్లాల్లో అధికారులు ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారు. మా జిల్లాలో నోటీసు కూడా ఇచ్చాము. ప్రభుత్వం దృష్టికి కూడా తెస్తున్నాను. రూ. 400/-, రూ. 500/- ఇచ్చారు దాని గురించి పట్టించుకోవడం లేదు. అసలు వాస్తవంగా పరిశీలన చేసి ఎకరానికి రూ. 1,000/- ఇచ్చి ఆదుకున్నట్లయితే బాగుంటుంది. ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా 80 మందికి ఇచ్చామని చెప్పారు. వరంగల్‌లో 82 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 25 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. చనిపోయినవారందరికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

నేను ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులు ఎక్కువగా వడ్డీ తీసుకోకుండా ఉండడానికి చట్టాన్ని సవరించాలని కోరుతున్నాను. ఈనాడు వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా వడ్డీ వ్యాపారుల వద్ద వడ్డీ

రెండు శాతంకు మించకుండా ఉండాలి. అలా అయితే వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉంటారు. ఇంతవరకూ వడ్డీ వ్యాపారస్థులకు చట్టము లేదు. అందువల్లనే నష్టపోతున్నారు రైతులు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాస్త్రవేత్తలను పిలిపించి, చర్చలు జరిపించండి. వారికి నిధులు కేటాయించండి. ఈ సమస్యలు చెప్పేది ప్రతిపక్షం అని కాదు. వాస్తవాలు చెబుతున్నాము. ఆధారాలు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. నూతన ఆర్థిక విధానాన్ని మానుకొని, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులతో పెట్టుకోకుండా బ్యాంకర్ల ద్వారా డబ్బులు ఇప్పించాలని కోరుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి గాను ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రైతుల ఆత్మహత్యల విషయం చర్చకుగాను, ఈనాడు నాకు ఇచ్చిన ఈ అవకాశానికిగాను ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రైతు దేశానికి వెన్నెముక. దేశానికి రాజు. ప్రతీ రాజకీయపార్టీ వారు రైతులను ఓట్లు అడుగుతారు. ఈనాడు రైతు నడ్డి విరిగితే అడిగేవారు లేరు. 'మూలిగే నక్క మీద తాటికాయ పడితే నక్క చస్తుందా, బ్రతుకుతుందా?' ఈనాడు రైతు కరువుకాటకాలతో గిట్టుబాటు ధర లేకుండా కరెంటు లేకుండా వడ్డీలు కట్టలేక రైతు చావడానికి సిద్ధంగా ఉన్నాడు. రైతు చావడానికి ఎవరు కారకులు? ఆ విషయానికి వస్తే ప్రభుత్వాలే కారకులని చెప్పకతప్పదు. ఇందుకుగాను ప్రభుత్వం బాధ్యత వహించాలి. రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు కాబట్టి ఏదో ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకోవడం అంటే అది ఎంతవరకూ సమంజసం?

రైతుకు గిట్టుబాటుధర లేకుండా చేయడం నిజంగా మనం చేస్తున్న తప్పు. దేశంలో ఏ పంటకు ఎంత గిట్టుబాటు ధర అనేది నిర్ణయించే పరిస్థితి లేదు. దేశంలో గిట్టుబాటు ధర నిర్ణయించడానికి ఎవరికి అధికారం ఉండాలి? రాష్ట్ర ప్రభుత్వానికా, కేంద్ర ప్రభుత్వానికా? రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి ఆ హక్కును ఎందుకు పొందలేదో? రైతు ఈనాడు బాధపడుతున్నాడు. రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుంది అంటే, ఏడ్చేవారికి కళ్ళు తుడవడానికి ప్రయత్నం చేయడం.

1994–95లో ప్రతి క్వింటాల్ ధర రూ.3,000/– ఉంటే గత దశాబ్దం నుండి ప్రత్తి ధర రూ. 1,800/–, రూ. 1,900/–, రూ. 2,000/– మాత్రమే ఉంది. ఈనాడు ఎకరానికి పండించే పంటకు రైతు ఏ విధంగా నష్టపోతున్నారంటే ఒక్కొక్క రైతు క్వింటాల్‌కి రూ. 1,000/– నష్టపోవడం జరుగుతోంది. 10, 15 క్వింటాల్స్ ప్రత్తి పండించే రైతు 2, 3 క్వింటాల్స్ పండించడం లేదు. రైతులు అప్పుల పాలవుతున్నారు. జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేనట్లయితే అక్కడున్న షావుకార్ల ద్వారా వారికి వచ్చే అప్పు చాలడం లేదు. ఇక వచ్చే ఆస్కారం లేదు కాబట్టి వడ్డీ వ్యాపారుల వద్దకు వెళుతున్నారు. వారి వడ్డీలు భరించలేక ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి కుటుంబాన్ని పోషించుకోలేక బజారుపాలుకాలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఇంతకుముందు గుంటూరు జిల్లాలో పొగాకుకు సంబంధించి నష్టం వస్తే ఆత్మహత్యలు చేసుకున్న చరిత్ర ఉంది. కాని ఈనాడు ప్రతి పంటకు అంటే ప్రత్తి, కంది మొదలగు పంటలకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది కంటిన్యూగా కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎన్నడూలేనిది ఇప్పుడు ఉంది. 4 నెలల నుండి వరుసగా ఇప్పటివరకూ ఈ ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మనకు స్వాతంత్ర్యం ఏర్పడినప్పటి నుండి, రాష్ట్ర అవతరణ నుండి చూసినట్లయితే ఇదే మొదటిసారి. ప్రభుత్వం అందించిన మెటీరియల్ చూసినట్లయితే సత్యదూరంగా ఉంది. మొత్తం 149 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఇందులో ఇచ్చారు.

1.10 మ. నిన్న మేము వివరణలతో ముఖ్యమంత్రిగార్ని కోరాము. వారు ఇచ్చిన సంఖ్య 149. కానీ పత్రికల ద్వారా ఆత్మహత్యలు చేసుకొన్న వారి సంఖ్య 250 నుండి 300 మంది వరకు ఉంటుందని తెలుస్తోంది. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం చాలా దురదృష్టకరం. లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం నుండి తప్పించుకోడానికే ఈ సంఖ్య తగ్గించింది. వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, మహబూబ్ నగర్, విజయనగరం రంగారెడ్డి జిల్లాలలో ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వరంగల్ మరియు రంగారెడ్డి జిల్లాలకు నేను స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. రంగారెడ్డి జిల్లాలో పంటలకు పచ్చ పురుగు పట్టింది. 90 శాతం కంది పంట ఈ పురుగుతో నాశనమౌతోంది. ఇక్కడ ప్రభుత్వం ఎకరానికి 3 వందల నుండి 4 వందల రూపాయలు ప్రకటించడం సమంజసమేనా? అని అడుగుతున్నాను. రైతులకు 10, 15 రూపాయల చెక్కు ఇస్తున్నారు. ఇవి ఎం.ఆర్.ఓ. ఆఫీస్ చుట్టూ తిరగడానికి బస్ ఛార్జీలకు కూడా సరిపోదు. ప్రభుత్వ సహాయక చర్యలు ఈ విధంగా ఉన్నాయని తెలుపుతున్నాను. కంది పంట దెబ్బతిన్న ప్రాంతాలలో హెక్టారుకి 750 రూపాయలు 50 శాతం పంట దెబ్బతింటే ఇచ్చారని చెప్పారు. 90 శాతం కంది పంట దెబ్బతింటే వెయ్యి రూపాయలు ఇచ్చామని చెప్పారు. అలా వివరిస్తూ రంగారెడ్డిజిల్లాకి రెండు లక్షల 11 వేల రూపాయలు ఇచ్చామని అన్నారు. అలా గౌరవ ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు 3 కోట్ల రూపాయలు పంచామని చెప్పారు. కానీ ఇంతవరకు రైతులకు అందలేదు. మేము వెళ్లి విచారిస్తే 10, 15 రూపాయల చెక్కు మాత్రమే ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ విధంగా మీరు రైతులను మోసం చేస్తున్నారు. రైతులను ఆదుకొంటామని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రభుత్వం ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా ప్రత్తి కొనుగోలు చేస్తామని చెప్పింది. రెండు వేల రూపాయల ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడున్న రైతుల నుండి రెండు నుండి మూడు వేల రూపాయలకు కొనుగోలు చేసింది. ఇక్కడ రెండు వేల రూపాయల లోపు మాత్రమే చెల్లించింది. రైతులను ఆదుకోకపోతే వారికి ప్రభుత్వం పైన విశ్వాసం ఎట్లా ఉంటుంది? మీరు రైతు సదస్సులు పెట్టారు. అక్కడ వ్యతిరేకతను చవి చూశారు. మీరు లాఠీ ఛార్జ్ చేయించారు. రైతు సభలు జరుగుతున్నప్పుడు పోలీసులను పెట్టి ఆపవలసిన పరిస్థితికి మీరు దిగజారిపోయారు. ఈనాడు ఈ ప్రభుత్వం వల్ల వారికి మంచి జరుగుతుందన్న విశ్వాసం తగ్గిపోతుంది. వరంగల్ జిల్లాలో రెండు సీట్లు మా

పార్టీకే వచ్చాయి. ఎన్నికలలో గెలవడం, ఓడడం పెరుమాళ్ళ కెరుక. ఎన్నికలలో టీసీకా లాటీ ఉస్కా బియస్సే. ఈ విధంగా గెలుస్తున్నారు. నేను ఎలక్షన్స్‌ని ఇక్కడ బేరీజు వేయడం లేదు. దేశం మొత్తం మీద ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికీ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పడం లేదు. వేరు అనుభవాలు ఉన్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వేరు అనుభవం ఉంది. ఈ ప్రభుత్వం వెంటనే ఎన్నికలు జరపాలని మేము కోరడం లేదు. మంచి పనులు చేస్తేనే విజయం లభిస్తుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందానని, 24 గంటలకు గాను 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. బాగుంది. కాని క్రింది స్థాయి అధికారులు పనిచేస్తున్నారా? వీరి చేత పనిచేయిస్తున్నారా? ఆత్మ పరిశీలన చేసుకోవాలి. వ్యవసాయశాఖ అధికారులను జన్మభూమి కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్స్‌గా వేస్తున్నారు. వారు చేయాల్సిన పని చేయడం లేదు. వారు రైతులను పట్టించుకోవడం లేదు. ఏ రకమైన పంటలు వేయాలి? ఏ రకమైన విత్తనాలు వాడాలి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడాలి? ఎరువులు ఏమేమి వేయాలి? ఈ విషయాలు వారు రైతులకు వివరించడం లేదు. దీని వల్ల రైతులు నాసిరకమైన విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసి ఉపయోగించడం వల్ల దెబ్బతింటున్నారు. రాష్ట్రంలో క్రిమిసంహారక మందులు, నాసి రకమైన విత్తనాలను ప్రభుత్వం ఏ విధంగా అనుమతిస్తోందో అర్థం కావడం లేదు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్మూలించలేకపోతోంది. నాసిరకమైన విత్తనాలు అమ్మిన డీలర్స్ 208 ఉంటే ఇక ముందు కూడా వారికి డీలర్‌షిప్స్ ఇస్తున్నారా? లేక వారిపైన చర్యలు తీసుకొన్నారా? ఈ విషయమై ప్రభుత్వం స్పష్టముగా తెలియ జేయాలి. మీరు 2355 లైసెన్సులు రద్దు చేశామని అంటున్నారు. బాగానే ఉంది. మరి వారిపైన తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నిస్తున్నాను. మన రాష్ట్రంలో రైతులు ముఖ్యంగా ప్రత్తి పంటను వేస్తున్నారు. ప్రత్తి పంటలో భారతదేశం నాల్గవ స్థానంలో ఉంది. భారత దేశంలో ప్రత్తి పంటను తెల్ల బంగారముగా గుర్తిస్తున్నారు. ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకోడానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఈ ప్రత్తి పంట వల్ల ఆరు కోట్ల మందికి జీవనోపాధి లభిస్తోంది. రైతులు పంట పండించి 10 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని తెస్తున్నారు. ఇటువంటి రైతులను ఆదుకోకపోతే ఎట్లా? అని ప్రశ్నిస్తున్నాను. 1972లో ప్రత్తిని మనం దిగుమతి చేసుకొనేవారము. ఈనాడు ఎగుమతి చేస్తున్నాము మన రాష్ట్రంలో నేడు ఈ రైతాంగం ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధకరంగా ఉంది విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో అంత మంది చనిపోయారు, ఈ రాష్ట్రంలో ఇంత మంది చనిపోయారని ఏదో చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఆ రాష్ట్రంలో అంత, ఈ రాష్ట్రంలో ఇంత అని నేను చెప్పడం లేదు. నూతన ఆర్థిక విధానం ఏ రాష్ట్రంలో అమలౌతోందో అక్కడ ధరలు పెరగడం వల్ల ఆత్మహత్యలు జరిగాయని మిత్రులు శ్రీ రాజిరెడ్డిగారు చెపితే దానిపైనే చెప్పాను. కేరళలో అమలు చేస్తే స్వయంగా వారి ముఖ్యమంత్రి ఇంత మంది చనిపోయారని చెప్పారని చెప్పాను. ఇతర రాష్ట్రాల గురించి నేను చెప్పలేదు. In the solemn belief we express our sympathies and our condolences.

We are very much concerned about it. Our Hon'ble Chief Minister has taken so many steps to regulate the things.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఆర్థిక విధానంలో సరళీకృత ఆర్థిక విధానం తీసుకురావడం కోసం ప్రభుత్వం వచ్చింది. అటువంటి ప్రభుత్వం వచ్చినప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా ఆర్థిక విధానం సవరించుకొంటుందో, ఏ విధంగా సరళీకృతం చేసుకొంటుందో ఆ రకంగా చేసుకొంటే మాకు అభ్యంతరం లేదు. మేము శత్రువులుగా విమర్శించడం లేదు.

1.20 మ. ఒక సూచన మాత్రమే యిస్తున్నాను. మీరు రైతు సమస్యలను అర్థం చేసుకోవాలి రైతుల ఏ రకంగా పంటలు పండిస్తున్నారో అర్థం చేసుకోవాలి. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు రైతు సమస్యల పట్ల ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదు. అందువల్ల రైతులు చాలా నష్టాలకు గురి కావలసి వస్తుంది. చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవడానికి లక్ష రూపాయల నష్టపరిహారాన్ని యివ్వడమే కాకుండా, ఐ.ఎ.వై. గృహాలను మంజూరు చేయాలి. ప్రత్తి రైతులతోబాటు, కంది, పొగాకు మిర్చి రైతులకు, సన్న, చిన్నకారు రైతులందరికి ప్రభుత్వం తమ సహాయ సహకారాలను అందజేయాలి. ఇక్కడ మీరు చెప్పినట్లుగా రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయా కుటుంబాల వారి పిల్లలకు అవకాశం కల్పించి చదువు చెపుతామన్నారు. దానిని మీరు చిత్తశుద్ధితో అమలుపరచవలసిందిగా కోరుతున్నాను. అలాగే కుటుంబాలలోని వృద్ధాప్య పింఛను కూడా సక్రమంగా యివ్వాలి. ఈ ప్రభుత్వ ఆలోచన చాలా మంచి ఆలోచన. డి.ఆర్.డి.ఎ. ద్వారా రుణ సహాయం తప్పకుండా చేయండి.

రైతులకు రుణ విమోచన చట్టాలు చేసి ఆర్థిక సంస్కరణలు చేయాలి. అందు కోసం సమగ్ర చర్చలు జరిపి రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం చేసిన పంటల భీమా పథకం గూర్చి సమగ్రంగా చర్చించి రైతులకు పంటల భీమా పథకం పక్రమంగా అమలు జరపాలి. ఆ పథకం పటిష్టంగా అమలు చేయాలి. ఏదో ముష్టి, బిచ్చమో వేసినట్లుగా 200, 500 లేక 5, 10 రూపాయలు యివ్వడం సరికాదు. నిజానికి రైతు దేశానికి వెన్నెముక. రైతులేనిదే మనకు తిండి లేదు. కనుక పంటల భీమా, పశువుల భీమా పథకం అమలు చేయాలి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం దానిని ఉపయోగించుకుని, రైతులకు సహాయపడేలా చేయాలి. రాష్ట్ర బడ్జెటులో రైతులను ఆదుకునే విధానాలను ప్రవేశపెట్టడం మీ ధర్మం. అందుకు గాను 60 శాతం బడ్జెటును కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

మీరు ఏదేదో చెపుతున్నారు. నిజానికి ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగం వృద్ధులనీ అసలవి ఆత్మహత్యలు కావనీ, సహజ మరణాలనీ చెప్పడం సమంజసం కాదు. నిజానికి మనకున్న 80 శాతం రైతాంగం వ్యవసాయం జీవనోపాధిగా జీవిస్తున్నారు. వారు తాము కాయకష్టం చేసి, తమ కండ బలంతో రాత్రింబవళ్ళు కష్టించి పని చేస్తున్నారు. అల్లాంటి

వారే నేడు ఆత్మహత్యలు చేసుకున్నారు. అందుకు కొంత కారణం వడ్డీవ్యాపారులు, రైతుల కున్న రుణాలు. కనుక ప్రభుత్వం బ్యాంకుల ద్వారా, నాబార్డ్ ద్వారా, సొసైటీల ద్వారా అప్పులను యిప్పించి వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా కాపాడాలి. రుణాలు కూడా 10 వేలు, లక్ష రూపాయలు కాకుండా రైతులు అడిగినంత రుణం యివ్వాలి. పాస్ బుక్స్ ఎలాగూ మీ వద్దే వుంటాయి. సన్నకారు చిన్నకారు రైతులకు 5 ఎకరాల భూమిని పరిమితం చేస్తున్నారు. అలా కాకుండా మిగతా అందరికీ ఎలా యిస్తున్నారో అలా వారికి కూడా యివ్వాలి. మీరు తెలంగాణా రైతాంగాన్ని ఆదుకోవడంలో వివక్ష చూపుతున్నారు. ప్రత్తి, కంది, మిర్చి రైతులను ఆదుకోవడంలో ఈ వ్యత్యాసం చూపెట్టడం మంచిది కాదు. రాష్ట్రంలో వున్న రైతులంతా ఒకటే. ఒక కొబ్బరి చెట్టుపోతే 1000 రూపాయలు యిస్తున్నారు. ఇక్కడ ఎకరానికి 200, 300 రూపాయల చొప్పున యిస్తున్నారు. ఈ వ్యత్యాసం ఎందుకు? అక్కడివాడైనా రైతే, ఇక్కడివాడైనా రైతే. అక్కడి రైతు జమీందారు ఇక్కడి రైతు వ్యవసాయ కూలీ అని మీ ఉద్దేశ్యమా? ఎందుకు ఈ వివక్షత చూపుతున్నారు?

కరెంటు విషయానికి వచ్చినట్లయితే ఇదివరలో కనెక్షను నిమిత్తం 1000 రూపాయలు ఖర్చు చేస్తే సరిపోయేది. నేడు దాదాపు 15 వేల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. 5 హెచ్.పి.కి అదనంగా 2,500 రూపాయలు యివ్వాలి. ఆ విధంగా రైతుల రక్తం పీలుస్తున్నారు. ముఖ్యమంత్రిగారు 50 వేల కనెక్షన్స్ ఇస్తున్నామన్నారు. ఈ రోజు 12 లక్షల కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి. రైతులకు కరెంటు, నీరు, ఎరువులు అవసరం. రైతులకు నాసిరకం ఎరువులు కాకుండా, మంచి ఎరువులు, మంచి విత్తనాలు సరఫరా చేయాలి. రుణాలను రెండు సంవత్సరాలు వసూలు చేయకపోవడం కాకుండా, రైటాఫ్ చేయాల్సిందిగా కోరుతున్నాను. నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

### ప్రకటన
### శాసనసభ్యులు శ్రీ అసదుద్దీన్ ఓవైసీ మరియు శ్రీ జి. రాజమల్లుల అరెస్టు గురించి

**Mr. Deputy Speaker:-** I am to announce to the House that Sri Asaduddin Owaisi, M.L.A. was arrested by the S.D.P.O., Rajendranagar at 1430 Hrs. On 14-3-1998 under sections 447 and 427 IPC on the complaint given by the Assistant Curator-II Nehru Zoological Park for trespassing into Government Forest Land in Survey No. 524/1 in Attapur village Rangareddy district. Later he was released on bail at 1730 Hrs. On the same day.

I am also to announce to the House that Sri B. Rajamallu M.L.A. was arrested by the SDPO, Peddapalli at 300 Hrs. On 15-3-1998 under sections 324, 506 and 290 IPC and Section 3 (I)(X) of Prevention of Attrocities on SCs and STs Act, 1989 and he was remanded to judicial custody.

లఘు చర్చ (కొనసాగింపు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, పోయిన అక్టోబరు నుంచి యిప్పటివరకూ రాష్ట్రంలో నిరంతరాయంగా, అడ్డు కట్ట లేకుండా ప్రతిరోజూ జరుగుతున్న రైతుల ఆత్మహత్యల గూర్చి మాట్లాడేందుకు ఈ రోజు నాకు అవకాశం యిచ్చినందుకు ముందుగా తమకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎక్కడైనా ప్రకృతి వైపరీత్యాలు జరగడం సహజం. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు వుండటమూ సహజమే. అయితే అందుకు సకాలంలో స్పందించి రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం విమర్శలకు గురి అయింది. ఈ విషయమై పోయిన అసెంబ్లీలో మేము గుర్తు చేశాము. వర్షాభావం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రతిపక్షాలు స్పందించి రాష్ట్ర ప్రభుత్వాన్ని తొందర పడమని చెప్పడం జరిగింది. ప్రభుత్వం స్పందించక పోవడం మూలంగా చాలా దారుణాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజు నిరంతరం సాగుతున్న రైతుల ఆత్మహత్యల ప్రహసనం, మనకు స్వాతంత్ర్యం వచ్చిన ఈ 50 సంవత్సరాలలో ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. దాని ప్రభావమే యిప్పుడు ఈ ప్రజెంట్ గవర్నమెంట్‌పై ఎన్నికల విషయంలో పడింది. దీనిని అందరూ ఒప్పుకుంటారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకోవాలి. పన్నులు మాత్రం 1200 కోట్ల రూపాయలు ప్రజలపై వేశారు. రైతుల ఆత్మహత్యల ప్రభావం మొన్నటి ఎలక్షన్స్‌పై పడింది. కానీ ఈ ప్రభుత్వం అవి సహజ మరణాలని చెప్పి, ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నది.

149 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా ఇక్కడ అధికారుల నివేదిక వుంది. ప్రతి జిల్లాలోనూ, మండలంలోనూ, గ్రామంలోనూ ఎవరు, ఎంతమంది, వారి కుటుంబ వివరాలు, పేర్లతో సహా మా వద్ద లిస్టు వుంది దానిని తమరు ఒకసారి పరిశీలిస్తే బాగుంటుంది.

ఫిబ్రవరి 14 నాటికి 177 మంది రైతులు అన్ని జిల్లాలలో కలిపి ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా వుంది. వరంగల్ జిల్లాలో 83 మంది కరీంనగర్ జిల్లాలో 30 మంది మహబూబ్‌నగర్ జిల్లాలో 15 మంది, గుంటూరు జిల్లాలో 15 మంది చొప్పున మొత్తం 13 జిల్లాలలో 258 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. స్పష్టంగా లెక్కలు వున్నాయి. దానిని ప్రభుత్వం సహజ మరణాలుగా చిత్రీకరించడం శోచనీయం. ప్రభుత్వం యిప్పటికైనా ఈ

ఈ విషయాన్ని గమనించి రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఆర్థికపరంగా తీర్చాలని కోరుతున్నాను.

1.30 ము. నిజంగా కష్టాల్లో ఉండే రైతులను ఆదుకొని సకాలంలో వాళ్ళకి ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని హడావిడిగా ఎన్నికల ముందు ప్రభుత్వం చెప్పింది. చేతులు కాలిన 6 నెలలకు మందు పూసినట్లు ఈ ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేవలం ఓట్ల కోసమే ఆ రోజు హడావుడిగా నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ప్రకటించడం జరిగింది. నష్టపరిహారం చెల్లింపుల్లో కూడా అనేకమైన అవకతవకలు జరిగినాయి. బ్యాంకు అధికారులు సంతకం పెట్టనటువంటి చెక్కులు రైతులకు ఇవ్వడం, కొన్ని చోట్ల ఎం.ఆర్.ఓ. సంతకం పెట్టని చెక్కుల రైతులకు ఇవ్వడం, కొన్ని చోట్ల 25/- రూపాయలకే చెక్కులు అందించడం, భూమి లేనటువంటి వాళ్ళకి భూమి ఉంది అనే పేరుతో నష్టపరిహారం చెల్లించడం చిన్న పిల్లలు ఉంటే 10, 12 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు నష్టపరిహారం చెల్లించడం లాంటి అవకతవకలు జరిగినాయి. ప్రభుత్వం కావాలంటే వివరాలు నా దగ్గర ఉన్నాయి. హడావుడిగా చేసినటువంటి చర్య నిజంగా నష్టపోయినటువంటి రైతులకు ఏమీ సహాయం అందలేదు. నష్టపోనటువంటి రైతులకు ఏమీ సహాయం అందలేదు. నష్టపోనటువంటి పార్టీ పరంగా ఉండేటటువంటి కార్యకర్తలకు న్యాయం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కేవలం పార్టీపరంగా వ్యవహరించి ప్రభుత్వం అందించిన డబ్బులో ఎక్కువ శాతం రైతులకు అందవలసిన డబ్బు అందకుండా పూర్తిగా దుర్వినియోగం అయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చినటువంటి నివేదికలో కరీంనగర్ జిల్లాలో కొన్ని కోట్ల రూపాయలు అందించినట్లు చెప్పారు. కాని వాస్తవంగా కరీంనగర్ జిల్లాలో 4 1/2 కోట్ల రూపాయలు ప్రకటించి ఇప్పుడు 4 లక్షల రూపాయలు కూడా సాయం అందించలేదని నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. రైతుల సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే రైతులకు ప్రభుత్వం అందించిన సహాయం అందిందా లేదా అనేది చూడాలి పూర్తి లెక్కలు తీసుకొంటే వాస్తవంగా ప్రభుత్వం అందించిన సహాయం ఎంతెంత దుర్వినియోగం అయిందో అనేది వివరంగా వస్తుంది. నీటి తీరువా పెంచిన ప్రభుత్వం రైతులకు సకాలంలో నీరు అందించ లేకపోయింది. కరెంటు చార్జీలను పెంచి కరెంటును అందించలేకపోయింది. ఈ రోజు రైతులపై పన్నుల భారం వేసి రైతులు నడ్డి విరిగి కూలిపోయి బ్రతుకుతున్నటువంటి దుస్థితికి దిగజార్చింది. అధికారులు వీటి అన్నిటిని సహజ మరణాలుగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నటువంటి విషయం. ప్రభుత్వ దృష్టికి వచ్చిందా లేక ప్రభుత్వమే వాళ్ళని ప్రేరేపిస్తుందా అనేది ఈ రోజు ప్రజలు గమనిస్తున్నారు. ఈ రోజు రైతుల ఆత్మహత్యల మీద సమగ్రమైన పరిశీలన చేయవలసిన అవసరం కూడా ఉన్నది. అధిక శాతం ఉత్పత్తులు సాధించగల్గిన వ్యవసాయ రంగాన్ని అధిక శాతం పెట్టుబడులు పెట్టి దాని మీద తక్కువ శాతం పన్నులు వేసి అధిక డబ్బును రాబట్టుకోవడానికి అవకాశం ఉంది. ఇది ప్రభుత్వం ప్రధానంగా గమనించాలి. ఈనాడు వ్యవసాయన్నే జీవనాధారం చేసుకొని బ్రతుకుతున్నటువంటి ఈ రంగాన్ని చిన్నచూపు చూడడం ద్వారా దీనిని నిర్లక్ష్యం చేయడం ద్వారా కోట్లాది రూపాయలు పన్నులువేసి దేశానికి అవసరమైనటువంటి అధికశాతం పంటలు

పండించినటువంటి వ్యవసాయ పరిశ్రమను నడ్డి విరిస్తే ప్రభుత్వం ఎంతో నష్టపోవలసి వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వాన్ని గమనించాల్సిన అవసరం ఉన్నది. ఒకప్పుడు నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం ఉన్నప్పుడు శ్రీ ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రి కాకపోయిన శ్రీ వి.పి. సింగ్‌గారిని కలసి చిన్నకారు, సన్నకారు రైతుల ఋణాలను మాఫీ చేయించడం జరిగింది. ఈనాడు యునైటెడ్ ఫ్రంటుకు కన్వీనరుగా ఉన్న ముఖ్యమంత్రి గుంటూరు జిల్లాలో పొగాకు రైతుల ఆత్మహత్యలు చేసుకొంటే రైతుల మొర వినకుండా, వారు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. ఒకప్పుడు 2,200/- రూపాయలు అమ్మినటువంటి ప్రత్తి ఇప్పుడు 2 వేల రూపాయలకు పడిపోతే దాని మద్దతు ధర కూడా ప్రకటించకుండా రైతులను పూర్తిగా నష్టపరచినటువంటి దురదృష్టకరమైనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నది. ఒకప్పుడు ప్రక్కన ఉన్న హార్యానా, పంజాబు, మహారాష్ట్రలాంటి రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ అధిక శాతం ప్రత్తిని దిగుమతి చేసుకొను గణనీయమైనటువంటి వ్యవసాయ రంగాన్ని మనం డెవలప్‌చేసుకొ గల్గినాము. దానికి శాస్త్రీయంగా పరిశోధన చేయించగల్గితే . ప్రభుత్వం దీనిని . నివారించడానికి అవకాశం ఉంది. ఉదాహరణకు 1950-60 సంవత్సరాలలో మెట్ట పంటలు, జొన్న, సజ్జ, వరి, కంది, నువ్వు, శనగ ఇలాంటి పంటలు దిగుబడి శాతం తగ్గిపోవడం జరిగింది. నల్లరేగడిలో ప్రత్తి అనేది పూర్తిగా ఎక్కువ శాతం దిగుబడిని ఇచ్చేటటువంటి పంట కావడంవల్ల, అదే విధంగా అమెరికన్ వంగడాలు అధిక శాతం దిగుబడివల్ల రైతులు అందరూ పూర్తిగా ఆకర్షణ పెంచుకోవడం కూడా జరిగింది. దాదాపు నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం. అదేవిధంగా తెలంగాణా జిల్లాలో దాదాపుగా 4 1/2 లక్షల హెక్టార్లో ప్రత్తి పంట వేయడం కూడా జరిగింది. ఆనాడు ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వం తెచ్చినటువంటి ప్రోత్సాహంతో అప్పుడు అందరి రైతులను ఆదుకొన్నందువల్ల దాదాపు 4 1/2 లక్షల హెక్టార్లో అధికమైన దిగుబడులు ఎక్కువ శాతం రైతులు లాభార్జన చేసుకోగల్గారు. కాని ఈనాడు రైతుల పరిస్థితులను పట్టించుకోనందువల్లే రైతులు నష్ట పోతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉన్నది. ఈ పంటలకు ఒకప్పుడు హెక్టారుకు 800/- రూపాయలు నుంచి 1100/- రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టిన రైతులు ఈనాడు హెక్టారుకు 12 వెల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. అంటే దాదాపు 55 శాతం పురుగు మందులకు పెట్టుబడిగా రైతులు పెట్టవలసి వస్తుంది. దాని గురించి ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉన్నది. మన రాష్ట్రం పురుగు మందులు వాడకంలో అగ్రగామిగా ఉన్నది. సగటున హెక్టారు ఒక్కొంటికి 13.7 కిలోలు చొప్పున రైతులు పురుగు మందులను వాడుతున్నారు. ఇది మన దేశంలోనే దాదాపు 37 రెట్లు ఎక్కువ వాడకం ఇక్కడ గమనించవలసిన విషయం. మొక్కకి మట్టికి మధ్య ఉండవలసిన సంధాన చర్యమ పెంపొందించే సూక్ష్మజీవులు అనేకం నశించిపోవడంవల్ల పంటలు ఈ రోజు నష్ట పోతున్నాయి. ఈ విషయాన్ని శాస్త్రీయ దృక్పదంతో ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. పురుగులను సమతుల్యంగా వుంచబడేటటువంటి పెక్కు జీవులు చనిపోవడం వల్ల కూడా ఇటువంటి నష్టాన్ని రైతులు ఎదుర్కొంటున్నారు. సహజమైన సూక్ష్మజీవులు వుండి పంటలను కాపాడుతున్నాయో అవి ఎక్కువగా నష్టపోతున్నందువల్ల రైతులు కూడా నష్ట పోతున్నారు. అందువల్ల శాస్త్రీయ దృక్పదంతో రైతులను ఎడ్యుకేటు చేయగల్గితే

కొంతవరకు ఈ పంటల నష్టాన్ని అదుకోవడానికి అవకాశం ఉంది. సమగ్ర సస్య రక్షణ, సమగ్ర సస్య పోషణ పరిసరాల పరిరక్షణ విషయాల మీద శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం కొంతవరకు వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. ఈ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని దక్షిణ కొరియాగానో లేకపోతే జపానుగానో చేస్తుందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ మధ్యనే దక్షిణ కోరియాలో వేలాదిమంది రైతులు చనిపోయారని విన్నాము. బహుశ ఇందుకే తీసుకొని వస్తున్నారేమో. వ్యవసాయ రంగాన్ని డెవలప్‌చేసి అధికశాతం పెట్టుబడులు పెట్టి తక్కువ కాలంలో ఎక్కువ పంటలు పండిస్తున్న అమెరికా లాంటి దేశాల వ్యవసాయ పరిస్థితిని మనం ఒక్కసారి అవగాహన చేసుకోగల్గితే మన రాష్ట్రాన్ని డెవలప్ చేసుకోడానికి అవకాశం ఉంది. ఈ ప్రభుత్వం ఇజ్రాయిల్ టెక్నాలజీని సంపాదిస్తుందో లేకపోతే ఈజిప్టు, పురాతన ప్రత్తి శాస్త్రజ్ఞులను సంప్రదిస్తుందో తెలియదు. ఈ రోజు రాష్ట్రంలో ప్రత్తి, కాయ, కంది, మిర్చి, రాయలసీమలో అయితే వేరుశెనగ పంటలు నష్టపోయి రైతులు అల్లాడిపోతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో పొగాకు బ్రౌన్ స్పాటు తెగులు వచ్చి రైతులు అల్లాడిపోతున్నారు.

1.40 మ. ప్రధానంగా ప్రభుత్వం గుర్తించాల్సిన విషయం ఒకటి ఉంది. రైతులు నకిలీ మందులు వాడడం వల్ల నష్టపోతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రెండు సార్లు ఎరువుల మరియు విత్తనాల ధరలు పెంచిన ప్రభుత్వం నకిలీ మందులు అమ్ముతున్న కంపెనీలపైన ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. పూర్తిగా రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎందుకు పనిచేస్తోందో గమనించాలని కోరుతున్నాను. మీరు రైతులను ఎడ్యుకేట్ చేయండి. శాస్త్రీయ పద్ధతులలో అవగాహన కల్పించండి. ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకు నిధులు తీసుకువచ్చి రైతులను వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి అధికోత్పత్తి సాధించేవిధంగా చర్యలు గైకొనాలి. అప్పుడు రాష్ట్ర ఆర్థిక సమస్యలను పూర్తిగా నిర్మూలన చేసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి ముగించండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రభుత్వం మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రభుత్వ విధానాలపై ప్రజల తీర్పు ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం ఎన్నికలను ప్రిస్టేజ్‌గా తీసుకొని కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది. కానీ రైతుల ఆత్మహత్యలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. కాబట్టి అటువంటి ఓటమిని చవిచూడాల్సివచ్చింది. ఇప్పటికైనా రైతు సమస్యలపై స్పందించి వ్యవసాయ రంగంపై దృష్టి కేంద్రీకరించితే సమస్యలను పరిష్కరించవచ్చు. ఆత్మహత్యలను వెంటనే ఆపాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఉంది. కేంద్రప్రభుత్వంతో సంప్రదించి రైతులకిచ్చిన ఋణాలను మాఫీ చేయించాలి. అప్పుడే ఈ ఆత్మహత్యలు ఆగడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అందు 75 వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, 25 వేల రూపాయలు మాత్రమే చేతికి ఇస్తున్నారు. ఇది దురదృష్టకరమైన విషయం.

ఒక్కో జిల్లాలో 80 మంది వరకు ఆత్మహత్యలు చేసుకొంటే కేవలం నలుగురికో, ఐదుగురికో ఇస్తున్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు ఈ డబ్బుని నగదు రూపములో ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వం సరాసరి డబ్బుని వారి చేతికి ఇస్తే వారు ఋణాలనుండి బయట పడతారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఆయా కుటుంబంలో చదువుకొన్న పిల్లలు ఉంటే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, వారి ఋణాలను మాఫీ చేయాలని కోరుతున్నాను. ఇంతమంది రైతుల ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం పై సెక్షన్ 302 క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, ఎంతో బాధాతప్త హృదయముతో సభానాయకుడు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతులపట్ల సంతాపాన్ని తెలియచేస్తూ, రానున్న రోజులలో రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకొనేందుకు భీమా పథకాన్ని పూర్తిస్థాయిలో గ్రామాన్ని ఒక యూనిట్‌గా చేసి న్యాయం చేకూర్చే పద్ధతిలో శాసనసభ తీర్మానించాలనే ఉద్దేశ్యంతో సభానాయకుడు ప్రతిపాదించిన తరువాత, ఇక్కడ జరిగిన సంఘటనలు దానికి ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ఇవ్వవలసిన సూచనల మేరకు చర్చ ప్రారంభించబడిన విషయాన్ని ఒకసారి పునఃపరిశీలన చేస్తే ఇంత వరకు మాట్లాడినటువంటి గౌరవ సభ్యులందరూ వీలైనంతవరకు దానిని రాజకీయం చేసుకొనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వమే ప్రత్యక్షంగా బాధ్యతవహించాలనే పద్ధతిలో ప్రజలకు తెలియ జేయడానికి వారు కృషిచేసినట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వానికి జరుగుతున్న సంఘటనలు, జరుగుతున్న సమస్య పరిష్కరించడానికి కావలసిన నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇచ్చిన సందర్భం చాలా తక్కువగా ఉన్నాయని చెప్పక తప్పడం లేదు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల కాలంలో ఎక్కువ సంవత్సరాలు ఎక్కువ సమయం కేంద్రంలో గానీ, రాష్ట్రంలో కానీ, ఒకే పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయి. తరువాత వేరు వేరు రాష్ట్రాలలో వారి వారి రాజకీయపక్షాలు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. దేశవ్యాప్తముగా పరిస్థితులను చూస్తే యావత్ భారతదేశంలో ఈ రోజు 70 శాతం ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి వున్నారు. వ్యవసాయం ఒక ప్రధాన పరిశ్రమంగా ఉంది. అలాగే ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రంగా, వ్యవసాయం పైనే ఆధారపడిన ప్రజానీకం ఉన్న విషయం మీకందరకు తెలుసు. దేశంలో ఎన్నో సమస్యలపైన రాజ్యాంగంలో మార్పులు తీసుకు వచ్చాము. కానీ వ్యవసాయరంగం పైన ఆధారపడిన, దేశ జనాభాలో 70 శాతం ఉన్న ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని భీమా పథకాలు, మార్కెటింగ్ విధానాలు, రైతులను ఆదుకొనే విషయంలో, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రత్యేక స్థాయిలో రైతులను ఆదుకోడానికి పటిష్టమైన చట్టాలు చేసుకొనే విషయం గురించి ఈ సభలో చర్చించలేదు. చర్చిస్తే బాగుండేది. రెండు సంవత్సరాల కాలంనుండి ఉన్న వనరులతో ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చెందించడానికి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోడానికి పరిశ్రమలను స్థాపించడానికి వాటర్‌షెడ్ ప్రోగ్రాంల నిర్మాణం గురించి భూగర్భజలాలు పైకి తీసుకురావ డానికి వీలైనంతవరకు సాగు నీటి సంఘాలద్వారా రైతులు వారి వారి క్షేత్రాలను సస్యశ్యామలం చేసుకోడానికి ఒక ప్రోగ్రాంగా అయిడియాలజీతో ముందుకు పోతున్న ఈ

ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాల్సినది పోయి దానికి భిన్నంగా కేవలం విమర్శనాత్మకంగా మాట్లాడే విధానం మంచిది కాదు. ఈ సభలో మాట్లాడిన అందరికీ ఈ రైతులపట్ల, రైతాంగంపట్ల ఎంత శ్రేయస్సు ఉందో మనం పునఃపరిశీలన చేసుకొని గమనించాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. పోయిన సంవత్సరం వరదలు వచ్చినప్పుడు కారు మేఘాలు ఉండి, సుడి గాలులు వీస్తున్నప్పుడు ముఖ్యమంత్రిగారిని ఆయా ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పినప్పటికీ, హెలీకాప్టర్ దిగదని చెప్పినప్పటికీ, ధైర్యంతో రైతుల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని ముఖ్యమంత్రిగారు అక్కడికి వెళ్ళారు. వారి కష్టాలల్లో పాలుపంచుకొన్నారు. వారి సేవలను ఈ సభలో అందరం హర్షించాము. ఆ విషయాన్ని అందరూ మర్చిపోరాదని తెలియచేస్తున్నాను. ఈ మధ్య కాలంలో వాతావరణంలో ఏర్పడిన మార్పులవల్ల, పంట మార్పిడి విధానం లేకపోవడంవల్ల, ఒకే పంటకు అలవాటుపడడంవల్ల ప్రత్తి పంటపైనే మొగ్గు చూపడంవల్ల దురదృష్టకరంగా కరువు సీజన్లో ప్రత్తి, మినుములు, కంది, మిర్చి తదితర వాణిజ్య పంటలు చాలావరకు నష్టపోడానికి ఆస్కారం ఏర్పడింది. నష్టం కవాలని, కావాలని నష్టం చేయాలనే ఆలోచన ఏ ప్రభుత్వానికైనా ఉంటుందా? పరిశీలన చేసుకొని ప్రసంగించాల్సి ఉంటుంది.

1.50 మ. 70 శాతం మన జనాభాలో రైతులున్నారు. వారు చేస్తున్న వ్యవసాయానికి కావలసిన అనుకూలమైన వాతావరణ పరిస్థితులు కూడా ఉంటేనే వారు తమ వ్యవసాయాన్ని నిరాటంకంగా కొనసాగించగలుగుతారు. వరంగల్లో పత్తి రైతు ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకున్న వెంటనే హుటాహుటిన మన ముఖ్యమంత్రిగారు స్వయంగా అక్కడికి వెళ్ళి ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యం కల్పించి, వారికి ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించిన సంగతిని గుర్తు చేస్తున్నాను. రైతులంటే ఎవరు? ఈ దేశ జనాభాలో 70 శాతం మంది రైతులేనని గమనించాలి. మరణాలు మూడు రకాలు. న్యాచురల్ డెత్స్, యాక్సిడెంటల్ డెత్స్, సూయిసైడ్స్. ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటారంటే మానసిక రుగ్మతలవల్ల ఆత్మహత్యలు చేసుకోవచ్చు. వృద్ధాప్యం భరించలేని స్థితిలో ఆత్మహత్య చేసుకోవచ్చు. కాని ఇక్కడ ప్రభుత్వ అంచనాల వల్ల, ప్రజల వాఞ్ఛాలాలవల్ల ఆ రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే, పంటలు పండక ఆత్మహత్యలు చేసుకుంటే వారిని ఆదుకోడానికి వెంటనే లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సందర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? 1978 నుండి వరంగల్ జిల్లాలో వందలాది మంది రైతులు చనిపోతే అప్పటి ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదే? కనీసం సంతాపం కూడా ప్రకటించలేదే? మొట్టమొదటిసారిగా నేషనల్ కలామిటీ క్రింద కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతులను ఆదుకోడానికి, వారికి సహాయం అందించడానికి ముఖ్యమంత్రిగారు చేసిన మంచి చర్యను రాజకీయ విమర్శలకు గురిచేసే విధానాలకు స్వస్తి చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రం రైతుల పైన ఆధారపడివున్నదన్న విషయం అందరికి తెలుసు. మన రాష్ట్రాన్ని అభివృద్ధిచేసి దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెయడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకువెళ్ళడానికి ఎన్నో

కార్యక్రమాలు చేపడుతున్న విషయాన్ని మనం గమనించాలి. దానికోరకు చేయూతనిచ్చే పద్ధతిలో అందరూ కృషిచేయవలసిన అవసరముంది. రైతు శవాల మీద పేలాలు ఏరుకునే పరిస్థితిని ప్రజలు క్షమించరు. దేశంలోని మిగతా రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఉన్నాయి. అక్కడ కూడా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వారికి ఎలాంటి సహాయం అందించబడుతుందో, ఇక్కడికంటె అక్కడ మంచి సౌకర్యాలు కల్పిస్తుంటె ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సూచనలు ఇవ్వండి. రైతులకు ఆ విధంగా మనోస్థైర్యం ఇవ్వండి. అంతేకాని ప్రభుత్వం, ప్రభుత్వాధికారులే బాధ్యులు అనే పద్ధతి సరియైనది కాదు. రైతులకు ఋణాలు మాఫీ చేయడం కాని, వడ్డీలు మాఫీ చేయడం కాని మొదలైన విషయాలలో రాజకీయాలకు తావులేకుండా సూచనలిచ్చి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు నిర్మాణాత్మకంగా కృషిచేయాలని కోరుతున్నాను.

పెద్దలు శ్రీ కోదండరెడ్డిగారు రెండు రూపాయల కిలో బియ్యాన్ని మూడున్నర రూపాయలు చేశారని చెప్పారు. ఏదో విమర్శించాలని విమర్శించడం సమంజసం కాదు. ఈ మాట చెప్పేముందు వారి ప్రభుత్వంలో ఏమి చేశారో ఆలోచించుకోవాలి. రెండు రూపాయల కిలో బియ్యాన్ని వారి ప్రభుత్వంలోనే పెంచారని ఈ సందర్భంలో నేను గుర్తుచేస్తున్నాను. ప్రజాభ్యుదయం కోసం రాష్ట్రాభివృద్ధికోసం నిర్మాణాత్మక సలహాలనిచ్చి, ఈ రైతుల సమస్యలపట్ల రాజకీయాలకు తావు లేకుండా భవిష్యత్తులో రైతులు చనిపోకుండా వారి ఆత్మహత్యలను ఏ విధంగా నిరోధించాలనే విషయాలకై నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇచ్చి ప్రభుత్వాన్ని ముందుకు నడపడంలో తమ అండదండలను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. హరికృష్ణ (హిందూపూర్):- అధ్యక్షా, "రోజులు మారె, రాజ్యాలు మారె పాలన చేసే పద్ధతులు మారె, కాని మారనిది ఒకటి, అది ఏమిటంటే రైతన్నల బ్రతుకు". అని శ్రీ శ్రీ గారు చెప్పడం జరిగింది. ఈరోజు మనమందరం ఆలోచించుకోవలసిన అవసరముంది. అన్నపూర్ణగా పేరు పొందిన ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ చావులు ఎందుకు వస్తున్నాయి? అందుకు కారణాలు ఏమిటి? ఏ అవగాహన లోపల వల్ల జరుగుతున్నాయో మనమందరం ఆలోచించవలసిన అవసరముంది. రైతన్నల ఆత్మహత్యలను మనం రాజకీయం చేసి ఇక్కడ మాట్లాడడం సమంజసం కాదు. ఒక సదుద్దేశ్యంతో ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతో నాకు తెలిసిన నాలుగు సూచనలు ఇద్దామనే ఉద్దేశ్యంతో ఈనాడు మాట్లాడడం జరుగుతోంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతన్నలకు, వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియచేస్తున్నాను. ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్‌గారితో మాట్లాడి రైతన్నల ఋణాలను మాఫీ చేయించడం జరిగింది. పదివేల లోపు ఋణాలుగల రైతులనాదుకోవడం జరిగింది. అలాగే మనం కూడా రైతులను ఆదుకొని వారిని ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా రైతులను ఎడ్యుకేట్ చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఎక్కడో అవగాహన లోపల వల్లనో, వారు సరిగా ఎడ్యుకేట్ కాకపోవడంవల్లనో ఒక రైతు ఏ పంట